

ఆంధ్ర సచిత్ర వార పత్రిక



7-2-69

40 పైసలు


cali-tut
special
కేలి-కట్ స్పెషల్
కేలి-కట్ చీరలు
అన్ని కేలి-క్లాత్ చిల్లర
దుకాణములలోను
లభిస్తున్నాయి



యొక్క ఆర్డర్స్ లేనంతమాత్రాన నిరాశ చెందవల సిన పని లేదు. ప్రభుత్వం తగువిధంగా ప్లేంటు 'కెపాసిటీ'ని ఉపయోగించుకోవచ్చు. కృష్ణగారు వ్రాస్తూ రూర్కేలా, దుర్గాపూర్ మిల్లుల డిజైన్స్ రాంచీ ఫ్యాక్టరీ చేయలేనిదంటూ బహుదురదృష్టకర మైన, నిరాధారమైన విమర్శ చేసినారు. భిలాయి గోకాగోలకేకాక రూర్కెలా, దుర్గాపూర్ మిల్లులకు కావలసిన చాల భారీయంత్ర సామగ్రి రాంచీ సప్లై చేయుటం జరిగింది. ఎటువంటి కష్టతరమైన డిజైన్స్ ఇచ్చినా చేయుటకు సిద్ధంగా వుంది రాంచీ ఫ్యాక్టరీ. ప్రభుత్వపు రక్షణపరిశ్రమకు, వివిధమైన ప్రైవేట్ పరిశ్రమల ఆర్డర్లు చాల చేయబడినవి. చేయబడుతూ యున్నవి. మన దేశంలో ఎవరూ చేయ లేని (ముందుగా దిగుమతి చేసుకోబడుతూయున్న) సిర్స్ ఇక్కడ తయారు చేయబడినవి. దీనివలన ఎంతో విదేశమారకం సాదుపు చేయబడింది. ఈ విష యాలను కృష్ణగారు ఎందుకు వ్రాయలేదో?

పి. జానకిరామయ్య, (రాంచీ)

*　*　*

ఉత్తరాలు

వ్యాసాలు

ఇన్నాళ్ళకు, నే నెదురు చూసిన వ్యాసం—'విద్యార్థులలో సంచలనం' బాగుంది. అంతా విద్యార్థుల సమ్మెల మయం. కానీ శ్రీ పాలక్కుడుగారు సరిగా విమర్శించలేదు.

వసుపులేటి రామారావు (ఉండ్రాజవరం)

*　*　*

'ముగ్గురు మూర్ఖులు' చదువుతుంటే వాళ్ళు ఎంత తెలివిగలవాళ్ళో అర్థమవుతోంది. పదవుల కోసం ప్రాకులాడుతూ ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న మన నాయకులను (అందరూ కాదు) గురించి వ్రాసిన విమర్శను చూచైనా సరియైన మార్గంలో నడిస్తే చాలు. లేకపోతే మనం మూర్ఖులు అవుతాం.

ప్రభుసాంబకృష్ణ (చిక్కావోలు)

*　*　*

'రొంప ఎలా వస్తుంది' అన్న శ్రీ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రిగారి వ్యాసం విజ్ఞానదాయకంగానే ఉంది గాని, ఒక్కచోట మాత్రం అచ్చు పొరపాటు దొర్లినట్లు అనుమానంగా ఉంది. రొంపవైరస్— —760 డిగ్రీలు సెంటిగ్రేడ్ వద్ద కూడా చెక్కు చెదరవని వ్రాశారు. కాని, సెంటిగ్రేడ్ మానంలో కనిష్ఠ ఉష్ణోగ్రత—273డిగ్రీలు మాత్రమే కదా! అలాంటప్పుడు —760 డిగ్రీలు ఎలా సాధించగలి గేరో పరమాశ్చర్యదాయకం!

ఎస్. ఆర్. పాణి (బరోడా)

అది అచ్చు పొరపాటు. మైనస్ 76 డిగ్రీలు సెంటిగ్రేడ అని వుండాలి. పాఠకుని సూచనకి కృతజ్ఞులము. —సం॥

*　*　*

3—1—69 వ తేదీ సంచికలో శ్రీమతి పరిమళా సోమేశ్వర్‌గారి "రచయిత్రుల దృక్పథాలు" అన్న వ్యాసంలో

"స్త్రీని నిరాకార నిర్గుణ పరబ్రహ్మ స్వరూపం వలె ఒక 'యాబ్‌స్ట్రాక్ట్' విషయంలా వర్ణించిన రచయిత చాలా గొప్పవాడు.. ఉన్నతమైన అభిరుచులు గలవాడూను.." అని రాశారు. నాకు తెలుసున్నంత మట్టుకు స్త్రీని ఆ విధంగా ఏ రచయితా వర్ణించలేదు. అలా వర్ణించిన రచయిత ఎవరో తెలియపరుస్తే సంతోషం.

'సాహిత్యానికి మూలం, సాహిత్యానికి జీవం, సాహిత్యానికి గమ్యం స్త్రీయే!' అని చాలా ఆవేశంగా అన్నారు గానీ, అది సరైన మాటకాదు. సాహిత్యం సమకాలీన సమాజానికి దర్పణంలా ఉండాలి అంటూనే ఈ మాట అన్నారూ అంటే నవ్వువస్తోంది. సమకాలీన సమాజం అంటే స్త్రీ, పురుషుల సమాన సాంఘిక జీవిత విధానం. సమాజంలో స్త్రీ పురుషు లిద్దరూ ముఖ్యులే— సాహిత్యానికి మూలం, సాహిత్యానికి జీవం, సాహిత్యానికి గమ్యం సమాజం గానీ, స్త్రీ కాదని వారు తెలుసుకుంటే చాలా సంతోషం.

వి. వి. సత్యప్రసాద్ (హైదరాబాద్)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 7—2—'69
కీలకనామ సం॥ మాఘమాసం బహుళ పంచమి

సంపుటము : 61　　సంచిక : 24

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


బయటికి పో
బ్రిటిష్ పాస్‌పోర్టు
బ్రిటన్
కామరాజ్ కి
మరణించిన వారి ఆత్మలు
అతని బరువు బాధ్యతలు

మంత్రులకొక నియమం, ఉద్యోగులకి మరొక నియమం

ఉద్యోగులూ, రాజకీయవాదులూ రెండు వేరే తెగలకి చెందినవారు. నమ్మకానికి పరీక్ష అంటూవస్తే రాజకీయవాది ఎప్పుడూ ఉద్యోగికి ఎదుటి పక్షంలో ఉండే తోటి రాజకీయవాది వయిపే మాట్లాడుతాడు. బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంలో పర్మనెంటు అండర్ సెక్రెటరీగా ఉన్న సర్ అర్మ్ గార్టన్‌సార్జంట్ అన్నారు. 'మంత్రుల నెప్పుడూ నమ్మరాదు,' అని.

రాజకీయవాదులూ, ఉద్యోగులూ వేరే తెగలవారు కాబట్టి ప్రవర్తనకి సంబంధించిన నియమాలు వేరేగా వుంటాయి. ఉదాహరణకి ఇటీవలే వచ్చిన కొత్త నిబంధనలు కొన్నిటిని తీసుకోవచ్చు (ఈ నిబంధనలు ప్రభుత్వోద్యోగులకి సంబంధించినవి.) 'సర్వీసు'లో ఉన్న ఏ ఉద్యోగి కొడుకు, కూతురు, ఆ ఉద్యోగిమీద ఆధారపడే ఏవ్యక్తి ఏ కంపెనీగాని వ్యాపార సంస్థలోగాని పనిచేసేటట్లయితే ప్రభుత్వం అనుమతి తీసుకోవాలి. అంతేకాదు ఇటువంటివారు ఏ రాజకీయోద్యమంలోనూ చేరకుండా చూసే బాధ్యత ఉద్యోగిదేనట. ఇక ఉద్యోగులు పుస్తకాలు ప్రచురించరాదు. పత్రికలకి వ్యాసాలు, ఉత్తరాలు రాయరాదు. రేడియోలో ప్రసంగించరాదు.

భార్యలు, కొడుకులు, కూతుర్లు...

ఉద్యోగులని ఇన్నివిధాల నిర్బంధిస్తున్నారు, మంత్రులమాట ఏమిటి? వారి భార్యలు, కొడుకులు, కూతుర్లు, బంధువులు పయిన నిషేధించబడిన పనులన్నిటినీ చెయ్యవచ్చు. చేస్తున్నారు కూడా. ఒక మాజీ ప్రధాన మంత్రి కొడుకుని తండ్రి ప్రధాని కాగానే ఢిల్లీకి మార్చేశారు! మంత్రుల ఆస్తి వివరాలు ప్రధాన మంత్రిగారికి మాత్రం చెప్తారు. ఈ సమాచారం కేవలం ప్రధానికి తెలియటానికి మాత్రమేనట.

నెహ్రూ విచిత్ర సృష్టి

శ్రీ నెహ్రూ కులవర్గ రహిత సమాజం కోసం 'వి. ఐ. పి.' (లేక అతి ప్రముఖ వ్యక్తి) అనే కులాన్ని సృష్టించారు. ఈ కులానికి చెందినవారు ఎవరూ అంటే — మంత్రులు, వారి సతీమణులు, పుత్ర, పుత్రికామణులు ఇంకా అన్ని రకాల చుట్టాలూ...

తెల్లదొరల పద్ధతి

రాష్ట్రపతి ఉద్యానవనంలో విందులుని తీసుకోండి. పాత — చెడ్డ — రోజుల్లో వయిస్రాయి, ఆయన భార్య స్వయంగా అతిథులని ఆహ్వానించేవారు. కొత్త — మంచి రోజుల్లో పద్ధతే వేరు. బకింగ్‌హామ్ రాజభవనం పద్ధతిని అనుసరించి రాష్ట్రపతి బయటికి వచ్చే సమయంలో—ఆయన 'ఆశ్రనాన్ని' వదిలి వచ్చే సమయంలో—బాకాలు ఊదుతారు. 'జనగణమన' వాయిస్తారు; అందరూ లేచి నుంచోవాలి. ఆ తర్వాత రాష్ట్రపతిగారు దర్జాగా అతిథుల వద్దకి వేంచేస్తారు. మంత్రులు, ఉపమంత్రులు తమతమ కంచె వెనుక ఆసనాలలో కూర్చుంటారు. మిగిలిన అతిథి జనం తిండిమీదకి ఉరుకుతారు. రాష్ట్రపతి భవనంలోనే పాలక పాలిత జనం మధ్య భేదం స్పష్టంగా చూడవచ్చు.

గొప్పవంశ చరిత్రలా?

పాలకులమధ్య తెగలు వేరే ఉన్నాయి. అనే ఈ 'లేఖ' మొదట చెప్పిన ఉద్యోగులవి మంత్రుల తెగలు. మొదటి తెగ వారికి ఉద్యోగ నిబంధనలు; రెండవ తెగ వారికి తమకి తామే నిర్ణయించుకున్న 'నియమాలు.' ఈ మంత్రుల వంశ చరిత్రలు మన స్వాతంత్ర్య దినానికి ముందరి నుంచీ ప్రారంభం అయినవే. వారి తాలూకు వారంతా వ్యాపారం చేసుకోవచ్చు. వారి పిల్లలకి ప్రతి విద్యాసంస్థలోనూ ప్రత్యేక మర్యాదలు లభించవచ్చు, పెద్దవారయిన తర్వాత పెద్దజీతాల పనులు దొరకవచ్చు— అది వేరేసంగతి.

ఉద్యోగుల నిబంధనలు, నిషేధాలు చాలా ఉన్నాయి. వాటిని కోర్టులవారు పరిశీలించటం అవసరం. రిటయిరయిన ప్రభుత్వోద్యోగి ప్రయివేటు కంపెనీలో రెండేళ్లదాకా పనికి చేరరాదనే నిబంధన ఉంది; కాని, దీనిని కోర్టుకి ఈడ్చటం సాధ్యంకాదు. ఎందుకంటే, ప్రభుత్వంలో లిటిగేషనులో ఇరుక్కున్న ఏ కంపెనీలోనూ రిటయిరయిన ప్రభుత్వోద్యోగి చేరరాదనే నిబంధన వేరేఉంది.

ఖన్నా నివేదిక

ఇటీవలే ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రిని గురించి జస్టిస్ ఖన్నా రాసిన నివేదికలో ఒకభాగం ఇలా ఉంది—

'ఒక మంత్రి కుటుంబంవారు ఆ మంత్రిగారి ప్రభుత్వంతో వ్యాపారం పెట్టుకుంటే ఆ మంత్రి తన ప్రభుత్వ క్షేమాన్ని తన కుటుంబ సభ్యులు ఇటువంటి వ్యాపారం లేనప్పుడు రక్షించినంతగా రక్షించలేరని స్పష్టంగా తెలుస్తూనే ఉంటుంది.

పదవిలో ఉన్నవ్యక్తి ఇటో అటో తేల్చుకోవాలి. తన కుటుంబ సభ్యులని ప్రభుత్వంతో వ్యాపారం చెయ్యనియ్యటమయినా చెయ్యనివాలి లేదా తను మంత్రిగా ఉండనయినా ఉండాలి. రెండూ పనికిరావు.

'ప్రభుత్వంతో వ్యాపారం లేని సంస్థలు మూసివెయ్యటం జరగదు. ఎందుకంటే ప్రభుత్వానికి చెందని సంస్థలెన్నిటితోనో వ్యాపారం చేసే అవకాశాలు ఉన్నాయి.'

ఈ నివేదిక విషయమయి కేంద్ర ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

రష్యా ఇరాన్‌లకి ప్రచారం

ఈ వారం రష్యా, ఇరాన్‌లకి మంచి ప్రచారం జరిగింది.

న్యూఢిల్లీలో ఇరాన్ షా పత్రికా విలేఖరులతో ముచ్చటలాడారు. ఆయన టెహరాన్‌కి వెళ్లిపోయిన తర్వాత 'ఇతరులకి' (పాకిస్తాన్‌కి) తమ ద్వారా ఆయుధాల సరఫరా జరగదని అన్నట్లు వార్త వెలువడింది. ఈ

వార్తకి ఆధారంలేదు. ఈ సమాధానాన్ని కోరే ప్రశ్న ఏదీ ఏ విలేఖరీ వెయ్యలేదు— టెహరాన్‌లో.

అంతా మన మేలుకొరకే

ఇక రష్యాకి సంబంధించిన ప్రచారం— ఒక ప్రకటన ఇలా ఉంది: 'భారత నాయకులతో శ్రీ కోసిజిన్ మొదలయిన వారు జరిపిన అనధికార సంభాషణలలో వారు నొక్కి చెప్పినది ఏమిటంటే, సోవియట్ ఆయుధాలు పాకిస్తాన్‌కి ఇవ్వటంలో వారి ఉద్దేశం ఈ ఉపఖండంలో 'ఆయుధాల పోటీ' తగ్గించటమేనని. తాష్కెంట్ ఒప్పందం తర్వాత ఈ రెండు దేశాలూ తిరిగి యుద్ధం ద్వారా తమ సమస్యలని పరిష్కారం చేసుకోనకుండా ఉండటం వారి (సోవియట్) పరమ కర్తవ్యం అయిపోయిందని సోవియట్ నాయకులు వాదిస్తున్నారు.

'భారత పాకిస్తాన్‌ల మధ్య ఇక యుద్ధం రాదని రష్యా అంటున్నది. అయితే చైనా— ఇండియాల మధ్య రాదని మాత్రం అనటం లేదు. ఈ యుద్ధం భారతదేశం యొక్క రక్షణ శక్తి అభివృద్ధి కాక మునుపే రావచ్చునని వారి భయం.

'రష్యా భారతదేశానికి చాలా ఆయుధ సామగ్రి ఇచ్చింది. ఇదంతా చైనాని ప్రతిఘటించటానికే. కాని, పాకిస్తాన్ తనకికూడా భారత్ సయిన్యాలని ఎదుర్కొనటానికి కావలసిన సామగ్రి ఇవ్వమంటే రష్యా ఇవ్వటంలేదు.

పాత బస్సు టికెట్టు

దీనిసంగతి ఇంతకిముందు ఎన్నోసార్లు చెప్పాను. ఒక పాత బస్సుటిక్కెట్టు ఇస్తే చాలు భారతదేశం బ్రహ్మాండమయిన ప్రచారం చేస్తుంది. రష్యా ప్రచారం అన్ని ప్రాంతీయభాషలలోనూ జరుగుతుంది. దీనికి తోడు రష్యాలోని భారత విలేఖరులు రష్యా ఆమోదం — కోపాన్ని తెలిపే సంపాదకీయాలని ఉదహరిస్తూ స్వదేశానికి రిపోర్టులు పంపుతారు. పాకిస్తాన్‌కి రష్యా ఇస్తున్న ఆయుధసామగ్రి విషయంలో మాత్రం ఊహాగానం అంతా భారతీయులదే. రష్యా ఏమీ మాట్లాడటం లేదు.

— శ్రీకృష్ణ

ఆటలు

చూసేవారు చెయ్యిచేసుకుంటే ఎలా?



ఆటలు చూసే వారిలో అందరూ ఏదో ఒక పక్షం వహించటంలో ఆశ్చర్యం లేదు కాని, వారు రంగంలోకి దిగితే ఎలా? ఫుట్‌బాల్ ఆటలో ఈ బాధ సామాన్యం అయిపోయింది. కుర్చీలనీ, బెంచిలనీ విరగకొట్టటం తరచూ జరిగేవని. అంతేకాదు. మధ్యవర్తి అయిన 'రిఫరీ' మీద కూడా చెయ్యి చేసుకుంటూ ఉంటారు! కాలి బంతి ఆటలో, హాకీలో రిఫరీ పని కష్టమయిన పని. అతనూ ఆడేవారితో పాటు పరిగెత్తుతూ ఉండాలి. అవసరం వచ్చినప్పుడు క్షణంలో నిర్ణయం తీసుకోవాలి. అయినా తప్పు నిర్ణయం తీసుకొనడం సాధారణంగా జరగదు.

ఇది అనుభవం ఉన్నవారందరికీ తెలుసు. కాని, పెద్ద పోటీలు జరిగినప్పుడు జూదం కూడ జరుగుతుంది. ఎవరు గెలుస్తారనే దానిని గురించి పందేలు వేస్తారు చాలా మంది. తాము కాసిన పందెం పోయేట్లు ఉండటంతోనే వారికి ఆందోళనగా ఉంటుంది. ఇక ఓడిపోతే అసలే రెచ్చిపోతారు. ఫలితం? క్రీడా రంగంలోకి దూకుతారు...ఇలా చేసేది అక్షరజ్ఞానం లేని జనసామాన్యం అంటారు ఎందరో. బాగానే ఉంది; కాని, రెండు కాలేజీల మధ్య జరిగే పోటీలో కూడా ఈ రకం దాడి జరిగితే ఎలా? ఎంత పక్షపాతం ఉన్నా, ప్రేక్షకులు విద్యార్థులు కదా?

జనవరి 21వ తేదీన వివేకానంద కళాశాలలో విల్సన్ కప్ ఫుట్‌బాల్ పోటీలు ఫయినల్సు జరుగుతున్నాయి. పచ్చయప్ప కాలేజి ఫార్వర్డ్ ఒక గోల్ వేశాడు. రిఫరీ దానిని ఒప్పుకోలేదు. ఇక ఆ కాలేజి పక్షంవారు రంగంలోకి దూకారు. ఆట ఆగిపోయింది. (ఇంకొక అయిదు నిముషాలు ఆగితే గడువు కాలమే అయిపోయేది) రిఫరీ మీద పడ్డారు కాని ఇద్దరు పచ్చయప్ప విద్యార్థులే అతనిని రక్షించారు.

ఈ సంఘటన విద్యార్థుల కీర్తిని పెంపు చెయ్యదు. వారు జనసామాన్యం కన్నా నిలకడతో ప్రవర్తిస్తారని మనం అనుకుంటాము. (ఈ మధ్య విద్యార్థి వర్గాలలో సంచలనం ఎక్కువగానే ఉందనుకోండి; కాని, క్రీడా రంగానికి రాజకీయాలకీ సంబంధం ఉండరాదు కదా! అక్కడ కూడా అలజడి వస్తే ఎలా?)

విద్యార్థులు, క్రీడారంగం నిర్వాహకులు తరచు కలిసి మంచి చెడ్డలు మాట్లాడుకొనటం మంచిది. విద్యార్థులు జనసామాన్యానికి ఆదర్శప్రాయులు కావాలి.

— కె. ఎస్. నరసింహన్



యౌగంధ రాయణుడు యోగేశ్వరునికి నిగూఢ నీతినిగురించి మరొక కథను ఇలా చెప్పాడు :—

పూర్వం ప్రసేనజిత్తు అనేరాజా శ్రావస్తీనగరం రాజధానిగా పరిసర భూమిని పాలించేవాడు. అతడు కొలువైయుండగా ఒకమారు ఒక శాస్త్రవేత్త అయిన బ్రాహ్మణుడు వచ్చాడు.

'దేవా నేనెంతో కష్టపడి ధనం సంపాదించి, నాగబల అనే ఒక మూలిక పొదులో దాచాను. దానిని ఎవరో అపహరించారు. నీవు శాస్తగా వుండగా ఇలాటి అన్యాయం జరుగడం వింతగావుంది.' అని మనవి చేశాడు.

రాజు అతని మాటలు విని ఆలోచించాడు; నాగబలా మూలికను సేకరించేవారు వైద్యులు, వారికి ఈ సంగతి తెలిసివుంటుందేమో నని. తన ఆలోచన ప్రకారం తన రాజ్యంలోని వైద్యుల నందరినీ పిలిపించి, 'వైద్య శేఖరులారా, ఇటీవల మీరు రోగులకు ఎలాటి మందులు ఇస్తున్నారు?' అని ప్రశ్నించాడు.

ఆ వైద్యులలో ఒకడు 'మహారాజా, ఇటీవల నేనొక వర్తకునికి చికిత్స చేస్తు

న్నాను. అతనికి నాగబలా క్వాథం (కషాయం) ఇచ్చాను. దేవరచిత్తం' అని మనవిచేశాడు.

రాజు ఆ వర్తకుణ్ని కనుగొన్నాడు: అతడే నాగబలా మూలికను త్రవ్వి తెచ్చినట్టు తెలుసుకొన్నాడు. అతనిని తన కొలువుకు పిలిపించాడు. వేత్రధరుడయిన రాజదూత పిలువగానే ఆ వర్తకుడు వణికిపోయాడు, వణుకుతూనే రాజాస్థానానికి వెళ్లాడు. రాజభయంతో అతడు నిజం ఒప్పుకుని, బ్రాహ్మణునికి తను త్రవ్వి తెచ్చుకున్న అతని ధనం అప్పగించాడు.

'ప్రసేనజిత్తు తన బుద్ధితో విప్రుని నష్టం పరిహరింప జేశాడు. బుద్ధిమంతులకు సిద్ధించని సంకల్పం ఉండేనా?' అని అన్నాడు.

బ్రహ్మరాక్షసుడు యోగేశ్వరుడు మంత్రి యౌగంధ రాయణుని మాటలు విన్నాడు. అతని ఆజ్ఞమేరకు కళింగసేన భవనంలో వేగుకోసం వెళ్లాడు, వేయికన్నులతో చూస్తున్నాడు.

ఇలా ఉండగా ఒక వింత జరిగింది. కళింగసేనను ఒకప్పుడు చూచి, ఆమె సౌందర్యానికి ముగ్ధుడైపోయిన మదనవేగుడనే విద్యాధరపతి తెలివితేటలతో ఒక యుక్తి చేశాడు. ఆమెనుచూచి మరులుగొని చాలకాలం కోరికను అపుకొని ఇక తాళలేక వత్సరాజు వేషంతో నిరాటంకంగా కళింగసేన భవనం ప్రవేశించాడు.

" కళింగసేన ఆ కుహనా వత్సేశ్వరుణ్ని చూచి నిజమైన వత్సేశ్వరుడేనని భ్రాంతి పొందింది. సంభ్రమంతో లేచి సిగ్గుతో ముఖంవాల్చి నిలబడింది. ఆమె హఠాత్తుగా లేచేవేళకు ఆమె కాలిఅందెలు, నడుము వడ్డాణమూ గణ గణ మన్నాయి. శరీరం కంపించింది. పాలిండ్లు పొంగాయి— మదనవేగుడు ఆ స్థితిలో ఆమెను చూచి, వెంటనే సమీపించి, గాంధర్వ విధితో పెండ్లాడాడు. గాఢంగా కౌగిలించుకొన్నాడు.

యోగేశ్వరుడు ఇది చూచాడు. వెంటనే పరుగుతోవచ్చి యౌగంధ రాయణునితో 'వత్సరాజు రాజపుత్రి కళింగసేనను గాంధర్వ పద్ధతితో వరించాడు' అని తను చూచిన సంగతి తెలియజేశాడు.

యౌగంధ రాయణుడు ఆలోచించాడు: 'ఇది అసంభావ్యం. వత్సరాజు విశృంఖలుడు కాదు. అతనివేషంతో ఎవరో ఈ పని చేసివుంటారు. మిత్రమా, నీవు కావలిస్తే పరీక్షచేయి. వెంటనే అదృశ్యుడవై వాసవదత్తా భవనంలో ప్రవేశించి చూడు. వత్సరాజు అచ్చట కనిపిస్తాడు' అన్నాడు.

యోగేశ్వరుడు యౌగంధరాయణుడు చెప్పినట్టు చేశాడు వాసవదత్త శయన మందిరానికి వెళ్లాడు. అక్కడ వత్సరాజు హంసతూలికా తల్పంపై వాసవదత్తపక్కన శయనించి వుండడం చూచాడు. మంత్రి వద్దకువచ్చి ఈ సంగతి చెప్పి కళింగసేన మందిరంలో వున్న కపట కాముకుడిని చూడడానికి వెళ్లాడు. అక్కడ శయనాగారంలో అలసి పడుకొని నిద్రమత్తులో వున్న వత్సరాజు వేషిఅయిన విద్యాధర రాజును చూచాడు.

లిట్ క్విజ్ నెం 45 – 18 క్లూలు.

1. సంపాదన/విధ్వంసక ప్రేరణకు మనం బలవత్తరమైన ప్రతిబంధకమును కల్గించకపోతే ఘోరమైన మహా మానవ దుఃఖమూలం సర్వదా మనవెంట నంటియుండును.

2. ఏ గొప్ప సౌందర్య శీలత/కళాభిజ్ఞ వృద్ధికైనా సర్వదా సమృద్ధిగా నైతిక ధరాతలం ఉండవలెను.

3 ప్రతి ఆపద/ఆకర్షణం నైతికతాపటిమకు పరీక్ష.

4. మానవుడు మనకు తెలిసినంతవరకు జీవజంతు లోకంలో అన్నిటిని మించిన కామాతురుడైన/ప్రమాదకరమైన జంతువు.

5. మనవలె ఆచరణ/ విశ్వాసంలేని జనుల పట్ల సులువుగా ఓర్పులేకుండా వుంటాం.

6. సభ్యత/వివేకం కలిగియుండుట మన మానవత్వానికి గ్యారంటీకాదు.

7. తన లోపముల / భావముల దయపై నాధారపడి యుండు మానవుడు అపరిపక్వ మనుష్యుడు.

8. మానవుడు ఎంత చిన్నవాడైనా మరియు తరచుగా ఎంత క్షీణుడు / నిరర్థకుడు అయినా మరపు సంభవనీయం.

9. ఇతర సుందర వస్తువు లన్నిటివలెనే నీలాకాశం పచ్చగడ్డి, మేఘములు, మంచువలె కళా పరిణామం అంత శోభాయమానం / గంభీరం.

10. విజ్ఞానం, సార్వజనికం, నిష్పక్షపాతం/ అవ్యక్తికతం తేటతెల్లమై, సాంకేతికమైనదిగా నుండవలెను అని నిష్కర్షగా పట్టుదలకలిగియున్నది గనుక అనేది అద్భుత సఫలతను సాధించింది

11. మద్యపాన ప్రియులైన మానవులకు మితము/తృప్తి వంటి విషయమేదీలేదు.

12 ఈనాడు, మనం మొత్తంమీద సామాజిక మరియు ఆర్థిక సమస్యలు నైతిక/రాజనీతిక విషయములనుండి ప్రత్యేకించబడజాలవు అనే మాన్యతను అంగీకరించాము.

13. కాముకత/దమనం హానికరం, అసంతుష్టికరం, మరియు శక్తులను దుర్మార్గ దిశలకు నడిపించవచ్చును.

14. తత్వజ్ఞానిక/వైజ్ఞానిక అభివృద్ధి, విశ్లేషణ, సంశ్లేషణల లయాబద్ధతవల్ల సిద్ధించును.

15. మానవుడు ధర్మం/విశ్రామంలేకుండా పని చేయజాలడు అనే విషయం వివాదఅగత్యత లేనంతటి ప్రత్యక్షసత్యం.

16. మన విశ్వాసములందు, మన జీవన విధానమందు, బహుశా మన ప్రథమ అగత్యత సరళత/ నిష్కపటత.

17. సభ్యతయొక్క స్థిరత/శ్రేష్టత ప్రధాన రూపముగా ఆయా జనుల ఆధ్యాత్మిక గుణములను బట్టి నిర్భరమై యుండును.

18. ప్రేరక శక్తులు మనలను గతంనుండి దూరంగా త్రోయుగోరును. మూల్యం/మనోదృష్టి మనలను భవిష్యత్తుకులాగుటకు యత్నిస్తుంది.

No. 45: 18 CLUES

1. Unless we put strong brakes on the **Acquisitive / Destructive** urge a tremendous-y big source of human misery will always remain with us.
2. There must always be a rich moral soil for any great **Aesthetic / Artistic** growth.
3. Every **Affliction / Temptation is** a test of moral strength.
4. Man, we know, is the most **Amorous / Dangerous** animal in the zoological kingdom.
5. It is easy to be impatient with people who do not **Behave / Believe** as we do.
6. The possession of **Civilisation / Reason** is not a guarantee of our humanity.
7. A man at the mercy of his **Failings / Feelings** is immature.
8. Man is liable to forget how small and often how **Feeble / Futile** he is.
9. The end of Art is as **Glorious / Serious** as that of all other beautiful things — of the blue sky and the green grass, and the clouds and the dew.
10. Science has achieved its remarkable success only because it has insisted inflexibly that it must be public, **Impartial / Impersonal**, explicit, symbolic.
11. With men who are alcoholically inclined there is no such thing as **Moderation / Satisfaction**.
12. Today we have, on the whole, accepted the notion that social and economic problems cannot be separated from **Moral / Political** issues
13. **Passion / Repression** is harmful, unsatisfactory, and may misdirect the energies to perverted ends.
14. **Philosophic / Scientific** progress is a rhythm of analysis and synthesis.
15. That man cannot do without **Religion / Rest** is a fact too apparent to need discussion.
16. Perhaps our first need is **Simplicity / Sincerity** in our beliefs and in our way of life.
17. **The Stability / Superiority** of a civilisation depends primarily upon the spiritual quality of its people.
18. Motives like to push us from the past, **Values / Visions** try to draw us into the future.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంథకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు వేరు వేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంథకర్తలు, వారి పుస్తకముల పేర్లు అఫిషియల్ సొల్యూషన్‌తో పాటు లిట్ క్విజ్ వీక్లీలో ప్రచురింపబడును.

...బృహత్కథామంజరి

నీతి నిపుణుడయిన యౌగంధరాయణుడు రాజకన్య కళింగసేన సంగతులను ఇలా యుక్తితో తెలుసుకొని, వత్సరాజుకు తెలియపరిచాడు — 'దేవా, కళింగసేనను ఎవరో విద్యాధరుడు రహస్యంగా వరించాడు' అని. వాసవదత్తకు కూడా ఈ సంగతిని యౌగంధరాయణుడు తెలిపి ఆమెను చాల సంతోషపెట్టాడు.


కళింగసేన చెయిదం వినగానే వత్సరాజును క్రోధం, శోకం, కామం ఒక్కుమ్మడిగా ముంచివేశాయి. ఇక నిలవలేక పోయాడు. వెంటనే కళింగసేన భవనానికి వెళ్లాడు. కళింగసేన ఈ మాయలు తెలియనిది. ఎలాటి సందేహమూలేక, వత్సరాజు సంగతులే ఆలోచిస్తూ ఉంది. అకస్మాత్తుగా వత్సరాజును చూడగానే సంభ్రమంతో లేచింది. ఆ తొందరలో ఆమె పైట జారిపోయి, పాలిండ్లు కనిపించాయి; ఆమె లేచి కాలిగోటితో నేలను గీచుతూ నిలుచుంది.

కళింగసేన — అప్పుడే కొత్తగా పురుష సంబంధంవల్ల ఇంతకాలమూ ఆరాటంతో వున్న మన్మథుడు ఆశతీరి, సంతోషించి సన్నిహితుడు అయినట్టు, పురుష సంబంధ సౌభాగ్యంతో, నూతన విలాస విభ్రమాలతో కొత్తగా పుష్పించిన లతలాగ కనిపించింది. వత్సరాజు కోపాన్ని, మన్మథ వికారాన్ని మనస్సులోనే అణచుకొన్నాడు. ఉద్రేకంతో నిట్టూర్పులు వెలువడుతున్నాయి. 'రాజకుమారీ, ఎవడో పాపాత్ముడు నిన్ను మోసం చేశాడు' అన్నాడు.

కళింగసేన వత్సరాజు మాటలు విన్నది. మనోరథం భగ్నమయింది. 'నీ విప్పుడు నాకు సవతివికావు సుమా,' అన్నట్టు నేలను చూస్తూ వుండిపోయింది. వత్సరాజు కోపంతో తాపంతో వెళ్లిపోయాడు.

వత్సరాజు వెళ్లిపోయిన తర్వాత విద్యాధరపతి మదనవేగుడు ఆమెయెదుట నిలబడ్డాడు. అతడు మన్మథునిలాగ ఉన్నాడు. అతడు తన కులగోత్రాలు, పేరు ఆమెకు తెలిపి, తనే వత్సరాజు వేషంతో ఆమెను వరించినవాడినని తెలిపాడు. కళింగసేన పెదవి కదపలేను. మనస్సులోమాత్రం తాను పతితురాలు కాలేదనే ఊరట కలిగింది. అతడు అపారంగా ఆమెకు ధనమూ, రత్నాలు, ఆభరణాలు యిచ్చాడు.

15 భాషలు 175 ఏజెంట్లు 250 పత్రికలలో ప్రకటనలు



★ సంవత్సర చందా రు. 12 పంపి, 50 లిట్‌క్విజ్ వీక్లీ కాపీలు పొందండి.

★ ఆన్యుయల్ సబ్‌స్క్రయిబర్స్ క్విజ్‌లో పాల్గొనుటకు సంవత్సర చందాదారులు మాత్రమే అర్హులు.

★ ఎంట్రీ రుసుముతో చందా రు. 12 పంపి ఆన్యుయల్ సబ్‌స్క్రయిబర్స్ క్విజ్ నందు వెంటనే పాల్గొనండి.

లిట్ క్విజ్ నెం. 45 అధికార ఎంట్రీ ఫారము

ఆఖరు ముగింపు తేది 12-2-69 బుధవారం

ADDRESS: LITQUIZ No. 45, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

గమనిక: (1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్ మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీ రుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండి పొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు విరాకరింపబడును. (4) I. P. O. క్రాస్ చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 45, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	1	Re. 1		2	Re. 1		3	Re. 1		4	Re. 1
1	ACQUISITIVE	DESTRUCTIVE	1	ACQUISITIVE	DESTRUCTIVE	1	ACQUISITIVE	DESTRUCTIVE	1	ACQUISITIVE	DESTRUCTIVE
2	AESTHETIC	ARTISTIC	2	AESTHETIC	ARTISTIC	2	AESTHETIC	ARTISTIC	2	AESTHETIC	ARTISTIC
3	AFFLICTION	TEMPTATION	3	AFFLICTION	TEMPTATION	3	AFFLICTION	TEMPTATION	3	AFFLICTION	TEMPTATION
4	AMOROUS	DANGEROUS	4	AMOROUS	DANGEROUS	4	AMOROUS	DANGEROUS	4	AMOROUS	DANGEROUS
5	BEHAVE	BELIEVE	5	BEHAVE	BELIEVE	5	BEHAVE	BELIEVE	5	BEHAVE	BELIEVE
6	CIVILISATION	REASON	6	CIVILISATION	REASON	6	CIVILISATION	REASON	6	CIVILISATION	REASON
7	FAILINGS	FEELINGS	7	FAILINGS	FEELINGS	7	FAILINGS	FEELINGS	7	FAILINGS	FEELINGS
8	FEEBLE	FUTILE	8	FEEBLE	FUTILE	8	FEEBLE	FUTILE	8	FEEBLE	FUTILE
9	GLORIOUS	SERIOUS	9	GLORIOUS	SERIOUS	9	GLORIOUS	SERIOUS	9	GLORIOUS	SERIOUS
10	IMPARTIAL	IMPERSONAL	10	IMPARTIAL	IMPERSONAL	10	IMPARTIAL	IMPERSONAL	10	IMPARTIAL	IMPERSONAL
11	MODERATION	SATISFACTION	11	MODERATION	SATISFACTION	11	MODERATION	SATISFACTION	11	MODERATION	SATISFACTION
12	MORAL	POLITICAL	12	MORAL	POLITICAL	12	MORAL	POLITICAL	12	MORAL	POLITICAL
13	PASSION	REPRESSION	13	PASSION	REPRESSION	13	PASSION	REPRESSION	13	PASSION	REPRESSION
14	PHILOSOPHIC	SCIENTIFIC	14	PHILOSOPHIC	SCIENTIFIC	14	PHILOSOPHIC	SCIENTIFIC	14	PHILOSOPHIC	SCIENTIFIC
15	RELIGION	REST	15	RELIGION	REST	15	RELIGION	REST	15	RELIGION	REST
16	SIMPLICITY	SINCERITY	16	SIMPLICITY	SINCERITY	16	SIMPLICITY	SINCERITY	16	SIMPLICITY	SINCERITY
17	STABILITY	SUPERIORITY	17	STABILITY	SUPERIORITY	17	STABILITY	SUPERIORITY	17	STABILITY	SUPERIORITY
18	VALUES	VISIONS	18	VALUES	VISIONS	18	VALUES	VISIONS	18	VALUES	VISIONS

FREE TO SUBSCRIBERS WHO SEND 2 COUPONS — No. 45 — FREE TO ALL WHO SEND 4 COUPONS

Annual Subscribers' Quiz

ACQUISITIVE	DESTRUCTIVE	BEHAVE	BELIEVE
AESTHETIC	ARTISTIC	CIVILISATION	REASON
AFFLICTION	TEMPTATION	FAILINGS	FEELINGS
AMOROUS	DANGEROUS	FEEBLE	FUTILE

Annual SUB. NO. ______________ /NEW

FREE COUPON

MiniQuiz

FAILINGS	FEELINGS	PASSION	REPRESSION
FEEBLE	FUTILE	PHILOSOPHIC	SCIENTIFIC
GLORIOUS	SERIOUS	RELIGION	REST
IMPARTIAL	IMPERSONAL	SIMPLICITY	SINCERITY
MODERATION	SATISFACTION	STABILITY	SUPERIORITY
MORAL	POLITICAL	VALUES	VISIONS

2 కూపనులు పంపు సంవత్సర చందాదారులకు ఉచితం

4 కూపనులు పంపువారందరికీ ఉచితం

45

(ASVP)

ఈ క్విజ్ ప్రవేశమునకు చెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/—. ఈ పూర్తి ఎంట్రీ ఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/— M. O. రసీదు/I.P.O./లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. వాటి నెం...........

CAPITAL LETTERS

NAME ....

ADDRESS ....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించి పంపవలెను

ఆఖరు ముగింపు తేది: 12—2—69. * పొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు, స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను.

పొల్యూషన్ ఆంధ్రపత్రిక 16-2-69. * లిట్‌క్విజ్ వీక్లీ 8 సంచికలకు రు. 2/— పంపవలెను.

* లిట్‌క్విజ్ నెం. 42 లో శ్రీ ఎస్. కె. బలరామన్, కాలికట్ నర్సరి, కాలికట్-2, వారు రూ 21,000/- గెలుపొందిరి.

వత్సరాజు కళింగసేన భవనంనుండి వెళ్ళిపోయాడే కాని, మదనతాపంతో నిలువలేక పోయాడు. కళింగసేన వద్దకు మరల వచ్చాడు కళింగసేన అతనిని చూడగానే సిగ్గుతో తలవంచుకొని, తన దేహాన్ని వల్లని తన కన్నులతో చూచుకొంది. ఆ కన్నుల కాంతిపడి నల్లకలువ రేకుల దండను, మెడమలవరకు వ్రేలాడే దానిని ఆమె ధరించిందా, అన్నట్లు కనిపించింది. వత్సరాజు ఆమెతో ఇలా అన్నాడు.

'చక్కని కనుబొమలుగల ఓ సుందరీ, నా కోసం నీవు నా నగరానికి వచ్చావు. నీవు వంచితురాలు కావడంలో నీ దోషంలేదు. నీ మనసు విశుద్ధమయిందని నా మనస్సు చెబుతున్నది. ఈ విషయంలో నాకు నా మనస్సే ప్రమాణం.'

రాజు మాటలకు ఆమె కన్నులు చెమ్మగిల్లాయి. 'మహారాజా, నేను ఇక్కడికి బయలుదేరినప్పుడే దుశ్శకునాలు కలిగాయి. అప్పుడే నా నెచ్చెలి సోమప్రభ నన్ను ఎంతగానో నివారించింది. ఆమె మాటలు నాకు పథ్యంకాలేదు. అందువల్ల నేను ఈ సందేహ పరిస్థితిలో పడ్డాను. నే నిప్పుడు వరాంగనను. ప్రజాపాలకుడా, నీకు ఇప్పుడు నేను అగమ్యను ఒక ఉదంతం మనవి చేస్తాను చిత్తగించు'—

పూర్వం చేదిదేశంలో ఇంద్రదత్తుడనే రాజు వుండేవాడు అతడు పాపసూదనమనే క్షేత్రంలో గొప్ప దేవాలయం నిర్మించాడు. ఒకమారు ఆ తీర్థంలో స్నానం చేయడానికి ఒక వైశ్యునిభార్య వచ్చింది. ఆమె మహా సుందరి. కాంతి కల్లోలినిలో తేలాడుతున్నదా అన్నట్టుంది ఆమె.

ఇంద్రదత్తుడు ఆమెనుచూచి నిబ్బరంతో వుండలేక పోయాడు. ఒక రాత్రి ఎవరూ లేనిదా చూచి ఆమెవద్దకు వెళ్ళి తనను పొందవలసిందని ప్రతిమాలినాడు. కామంతో వెఱ్ఱివాడు కానివా డెవడు ?

వైశ్యవనిత మహా పతివ్రత. 'రాజా, నీవు రాజువు, నేను నిప్పులోబడి మరణిస్తాను.' అన్నది.

రాజు నిర్బంధించ బోయాడు. ఆమెను తాకాడు. ఆమె వెంటనే ప్రాణాలు వదలింది. పతివ్రతల అంత విచిత్రమైనది సుమా !

'దేవా, ఆ పాపంతో రాజు ఆయుస్సు క్షీణించింది. మరణించాడు. అతని తల్లిని

చెబుతూంటేనే నా నాలుక సిగ్గుపడుతున్నట్టుంది సుమా !' అని కళింగసేన తన సంగతి ఇలా విన్నవించింది.

'మహారాజా, నేను దేవవనితను. ఇంద్రుని శాపంవల్ల నాకీదుర్దశ కలిగింది. నా చాపల్యానికి నన్ను నేనే నిందించుకోవాలి. ఇంతకూ నా దుర్విధి ఇది. వందసార్లు కోరింది దొరకలేదు. మరొకటి దొరికింది. విధాత చెయిదాలను ఎవడు దాటగలడు ? ఇదిగో చూడు విద్యాధరేంద్రుడు నాకు అపారంగా ఇచ్చిన రత్నాలు, బంగారమూను నేను మీ పట్టణంలోనే ఉండిపోతాను. ఈ పట్టణంనుంచి కదలను.'

వత్సరాజు ఆమెసంగతి విన్నాడు. ఒకవైపు మదనుడు బాధిస్తున్నా, ఆమెను బలవంతం చేయడమనే పని మానుకొన్నాడు. ఉత్తముల మనస్సు ఒకొక్కప్పుడు కలుషితమవుతుంది కాని, అది తనంతట తానే ప్రసన్నమూ అవుతుంది.

కళింగసేన కొంతకాలానికి గర్భం ధరించింది ఆమె శరీరకాంతి సంతోషంతో మరీ మరీ వెలిగిపోయింది. విద్యాధర రాజు కళింగసేనవద్ద సెలవుపుచ్చుకొని వెళ్ళిపోయాడు. స్త్రీలకు ఖేచరులపొత్తు గర్భధారణ వరకే. కాని మదనవేగుడు 'ఎప్పుడు నీవు నన్ను తలచుకొంటే, అప్పుడు నేను నీ ఎదుట ప్రత్యక్షమవుతాను'అని ప్రతిజ్ఞ చేసి వెళ్ళాడు. దోహద చిహ్నాలతో పాలిపోయిన కళింగసేన అతని మాటలనే స్మరిస్తూ గడిపింది.



గర్భధారణకాలం పూర్తయిన తర్వాత కళింగసేన ఆడశిశువును కన్నది. ఆ శిశువు సంపూర్ణ లక్షణాలు గలది. ఆ కన్యను చిత్రాంగదుడనే గంధర్వుడు కళింగసేనకు తెలియకుండా అపహరించాడు; పురిటింట్లో ఆ శిశువు స్థానంలో రతీదేవిని ఉంచాడు.

పూర్వం మన్మథుడు, శివుని కోపాగ్నికి భస్మమైపోగా, శోకార్త అయిన రతీదేవి తన భర్తకు పునర్జన్మ ప్రసాదించమని శివుణ్ణి ప్రార్థించింది. 'కామునికి అపరస్వరూపుడయిన నరవాహన దత్తుడు వత్సరాజు కుమారుడై జన్మిస్తాడు. నీవు అతనికి భార్యవై జన్మించు. అప్పుడు నీ కోరిక తీరుతుంది.' అని ఈశ్వరుడు రతీదేవికి వరమిచ్చాడు. రతీదేవి ఆ వరంతో, గర్భ వ్యత్యయంవల్ల — గర్భం మార్పిడివల్ల — కళింగసేన తనయ అయింది.

జన్మించిన శిశువు దేహం లావణ్యకాంతితో వెలిగిపోయింది: ఆ కాంతి మొగ్గలకు సూతికా గృహంలోని దీపాలు వెలవెలపోయాయి! రాత్రంతా జూదమాడి ఓడిపోయిన జూదగాళ్ళ మొగాలలాగ.

కళింగసేనకు కుమార్తె కలిగిందనే వార్త వత్సరాజుకు చేరింది. తన కుమారునికి తగిన పత్ని జన్మించిందని అనుకున్నాడు. కోరికలు భావానుగుణంగా కలుగుతాయి.

వత్సరాజు సంకల్పం యౌగంధరాయణుడు విన్నాడు. ఇలా మనవిచేశాడు: 'మహారాజా, ఈ శిశువు అయోనిజ. రతీదేవియే ఈ విధంగా జన్మించింది. గర్భోత్పన్నమయిన శిశువు మారడం సంభవించింది. ఈ సంగతి నాకు తెలిసింది. సాక్షాన్మన్మథ రూపిఅయిన నీ కుమారునికోసమే రతీదేవి ఈ విధంగా అవతరించింది. ఒక సంగతి విన్నవిస్తాను :

పూర్వం విరూపాక్షుడనే యక్షుడు వుండేవాడు. అతడు కుబేరుని అనుచరుడు.

అతడు కొన్ని నిధులకు అధికారి. భూమి లోని నిధులను ఎవ్వరూ అపహరించకుండా కొందరిని కావలి పెట్టాడు.

ఒకమారు మధురాప్రాంతపు నిధిపాలకుడు విరూపాక్షుని వద్దకువచ్చి, మోకాళ్ళు నేలమీదమోపి, వినయంతో 'ప్రభో, మధురా నగరంలో ఒక పాశుపతాచార్యు డున్నాడు. అతడు ముగ్గురు బ్రాహ్మణుల సహాయంతో నిర్భయంగా, నిధులను భూమి నుంచి తవ్వి తీస్తున్నాడు.' అని మనవి చేశాడు.

విరూపాక్షుడు ఉగ్రుడైపోయాడు. 'వెంటనే వెళ్ళిపోయి, వారిని చంపివేయి' అని ఆజ్ఞాపించాడు. నిధిపాలకుడు తన యజమాని ఉత్తరువు ప్రకారం వారిని చంపివేశాడు.

ఈ సంగతి కుబేరునికి తెలిసింది. బ్రాహ్మణులను చంపినందుకు విరూపాక్షుని పై కోపగించి, 'నీవు భూలోకంలో బ్రాహ్మణుని యింటిలో పుట్టు' అని శపించాడు. ఆ శాపంతో విరూపాక్షుడు భూలోకంలో అగ్రహారి అయిన ఒక బ్రాహ్మణుని ఇంట్లో పుట్టాడు. అతని భార్య, కుబేరుణ్ని ప్రార్థించి భర్తవెంట భూలోకానికి వచ్చింది. ఆ అగ్రహారి యింటిదాసి గుడిసెలో శిశువుగా కనిపించింది. దాసీది ఆ అయోనిజ అయిన శిశువును తన కుమార్తెఅంటూ స్నేహంతో పెంచింది.

ఇద్దరూ పెరిగి పెద్దవారయ్యారు. ఒకమారు బ్రాహ్మణ కుమారుడు ఆ దాసీ కన్యను చూచాడు. పూర్వజన్మ జ్ఞానంతో ఆమె తన పూర్వ భార్యఅని తెలుసుకొని కౌగలించుకున్నాడు. పూర్వజన్మ వాసనలు నశించవు సుమా! తండ్రివారి దగ్గరి ప్రేమలు చూచాడు. ఆలోచించి వారిద్దరికీ వివాహంచేశాడు.

'ఇలా పూర్వసంబంధం వల్ల దేహధారులకు భూలోకంలో కలయిక కలుగుతుంది.'

వత్సరాజు మంత్రివరుని మాటలకు చాల సంతోషించాడు. మన్మథుడు మరొకమారు గాసిపెట్టగా వాసవదత్తతోను, పద్మావతితోను విహరించాడు.

(ఇంకా ఉంది)

టిక్కెట్టు లేని ప్రయాణీకుల ఆగ్రహం!

మొగల్‌సారాయి — పాట్నా పాసింజరు రైలును కరిసాత్ రైల్వే నిలయంలో ఆపి, టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసే వారిని తలాయించి దింపేసరికి ఆ ప్రయాణీకులు ఆగ్రహావేశాలతో రైలు మీదా, స్టేషనుమీద రాళ్లు రువ్వారట. రైల్వే రక్షక పోలీసులు అడ్డు వచ్చినా ఆగక పోడం వల్ల చివరికిది కాల్పుల వరకూ వెళ్లి ఇద్దరి చావులు, ఐదుగురికి గాయాలతో ఆగింది. రాళ్లు విసరడం వల్ల 14 మంది రైల్వేశాఖవారు 5గురు రక్షకశాఖ వారూ గాయపడ్డారట — రాళ్లకు దేశంలో గిరాకి పెరిగింది.

ఫలించని ప్రేమ ప్రతీకారం!

కృష్ణగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మేల్‌నర్స్‌గా వుంటున్న గోవిందరాజులు విమల అనే నర్సును ప్రేమించాడట. అతనికి లోగడే పెళ్లి అవడమే గాక, పిల్లలు కూడా వుండడం వల్ల విమల తల్లిదండ్రులు తమకూతుర్ని అతనికి వివాహం చేయడానికి ఇష్టపడలేదట. కోపావేశాలతో గోవిందరాజులు విమల మీద ఆసిడ్ పోశాడట. దాంతో ఆమె రెండు కళ్ళూ పోవడమే గాక ముఖమంతా కాలిపోయి భయంకరంగా తయారయ్యిందట. ఫలించని ప్రేమ ప్రతీకారాన్ని కోరుతుందని అంటారు.





కారణం లేని దారుణహత్య

కూచిపూడిలో పిల్లలమర్రి సుబ్రహ్మణ్యశాస్త్రి అనే 52 సంవత్సరాల సిద్ధాంతి గారిని పక్కింటి వారు దారుణంగా చంపారట. 24—12—68 తేదీన సిద్ధాంతిగారు తన యింటి ప్రహరీకి వుత్తరం వేపున వున్న పాత గేటును తీసి, కొత్త గేటును వేయించారట. పక్కింటి భాగవతుల లక్ష్మీనారాయణగారు తన బావామరదళ్ళ ఆలోచన మీద ఆ గేటు పీకించేయడమే గాక, గోడ కొంత భాగాన్ని కూడా పడకొట్టించారట. లోపల మడిబట్ట కట్టుకుని వంట చేసుకుంటున్న సిద్ధాంతిగారు బయటికి వచ్చి యిది అక్రమం అని వాదించేసరికి ఆయన్ని గోడ యివతలకు లాగేశారట. భాగవతుల లక్ష్మీనారాయణ గారాయన్ని కాలుతో తన్నిన తాపు బలంగా సిద్ధాంతిగారి మర్మావయవం మీద తగిలి, ఆయన మెలి తిరిగి పడిపోయాడట. ఆనక వారు ఆయన తలను మన్నులో నొక్కి వూపిరి ఆడక చనిపోయేలాగ చేశారట—

*　　*　　*

విద్యుత్తు ప్రవహిస్తున్న ఒక తీగ మీద ఇనప తీగతో కొట్టిన ఒక బాలుడు షాకుతో భయంకరమైన కేక వేస్తే, అతని అన్నగారు వచ్చి అతన్ని రక్షించబోయాడట— ఆనక తల్లీ వచ్చి రక్షించే వుద్దేశ్యంతో వారిని ముట్టుకుందట మొత్తం తల్లీ యిద్దరు కొడుకులూ చనిపోయారు. ఇది మొరాకోలో 11న జరిగింది— అకాలమృత్యువు మనిషిని వెంబడిస్తూనే వుంటుందనీ— అది మన పొరపాట్లలో దాగి వుంటుందనీ పెద్దలు అంటారు.

కొత్త ప్రమాదం?

కుటుంబ నియంత్రణ పథకంలో స్త్రీలు వుపయోగించే గర్భనిరోధక సామగ్రివల్ల పురుషులు దాదాపు తమ పురుషత్వాన్ని కోల్పోతున్నారని, వారు నపుంసకత్వాన్ని పొందే ప్రమాదం కూడా వుందని న్యూయార్కులో జీనియకాలజిస్టు డాక్టర్ రాబర్టు డబ్లియు. కెన్నర్ అన్నారట. ఔనా...నిజమౌనా!

లోకానికి చేసిన కీడు?

సాత్తనూరుకు చెందిన 20 ఏళ్ళ ఇరుళమ్మాల్ అనే ఆమె తన అశ్లీలపు ప్రవర్తన వల్ల రెండు మూడు సార్లు పోలీసులకు పట్టుబడిందట. చివరికి ఆమెకు మురుగేశన్ అనే అతనితో పరిచయమై అది నిశ్చల, అచంచల ప్రేమగా మారిందట.



ఆమె గత చరిత్ర తెలిసినా, మురుగేశన్ తన తల్లిదండ్రుల యిష్టానికి వ్యతిరేకంగా ఆమెను వివాహం చేసుకుని వేరే కాపరం పెట్టాడట. కానీ లోకం ఆమె గత చరిత్రను వేలెత్తి చూపి, హేళన చేయడం మాత్రం మానలేదట. ఇద్దరికి మనశ్శాంతి దొరక్కుండా చేశారట లోకులు. ఒక రోజున దంపతు లిద్దరూ ముత్తుచిప్పి (ముత్యపుచిప్ప) అనే అరవ సినిమాకు వెళ్ళారట. సినిమాలో నాయకి జయలలిత గత చరిత్ర 'వేశ్య'. ఆమెను నాయకుడు జయశంకర్ తండ్రి యిష్టానికి వ్యతిరేకంగా చేసుకుంటాడు. కానీ, గతంలో ఆమెతో సంబంధం వున్న జనం ఆమెను వదలరు. చివరి కామె ఆత్మహత్య చేసుకుంటుంది— సినిమా చూసి యింటికి వచ్చిన ఇరుళమ్మాల్ తనకూ అదే అంతం అని నిశ్చయించుకుని నల్లులమందు త్రాగి మరణించిందట. అది చూసిన మురుగేశన్ తనూ త్రాగి మరణించాడట— ఇంత పగ తీర్చుకున్న లోకానికి వారు చేసిన కీడు ఏమిటో!

టుు విర్రా లు

గడ్డంలేని వాడిని ముద్దు పెట్టుకుంటే చప్పగా సారాలేని భోజనంలా వుంటుందని కొంతమంది స్త్రీల నిశ్చితాభిప్రాయమని టోక్యోలో ఒక వార పత్రిక "షుకన్ ఆషి" రాసిందట. ఈ విషయం స్త్రీలనుకోగావిన్న 38 ఏళ్ళ రచయిత ఒకతను వెంటనే గడ్డం పెంచసాగాడట.

అమెరికాలో రోజుకు కనీసం 75 సెంట్లు (మన ఒ దురూపాయలతో సమానం) సంపాదనకోసం నానా పాట్లూ పడేవారూ, అదీలేక అల్లల్లాడేవారు 1.2 కోట్లమంది వున్నారట. బైదిబై అత్యంత సంపన్న మయిన దేశాల్లో అమెరికా ఒకటి కాదూ—

దక్షిణ ఆఫ్రికాలోని 18 లక్షల జనాభాలో 3 లక్షల భారతీయులున్నారనీ అందులో నలభై వేల మంది ఆంధ్రులనీ లెక్కలు తేల్చాయి.

టిక్కెట్టు లేని ప్రయాణీకుల సంఘం ఒకటి బొంబాయి ప్రాంతంలో వుందట. ఈ సంఘ సభ్యులు నెలనెలా కొంత డబ్బు సంఘానికి కట్తారట. దేశంలో ఏమూల నుంచి ఏ మూలకయినా వీరు టిక్కట్టు లేకుండా వెళ్తారట. పట్టుబడితే డబ్బు కట్టి రశీదు సంఘానికిస్తే వారు ఆ డబ్బు చెల్లించేస్తారట! చాలా బాగుందీ సంఘం.

నవీన యువతులకు నూతనసంవత్సర వినూత్న కానుక ఇవ్వడంలో న్యూయార్కు వో ముందంజ వేసింది. ఆడవారు ధరించే బాడీలకు బదులు ఒక రకం లోహంతో చేసిన కవచంవంటిది తయారు



చేశారట. నడుము నుంచి పై భాగాన్ని కప్పుతూ వుంటుందనీ, రెండు కప్పుల వంటి భాగాలూ ఒక గొలుసుతో కలపబడి, ఆ గొలుసు మెడ చుట్టూ వచ్చేలా వుంటుందట. దీని ఖరీదు 50 డాలర్లట. ఇది తగిలించుకుంటే చల్లగా జివ్వుమనేలా వుంటుందనీ, ఆనక అలవాటైతే చాలా బాగుంటుందనీ యీ 'స్తన కవచాన్ని' ధరించిన నాగరిక స్త్రీలు తేల్చారట. ఇది వేసుకుంటే పైబట్ట అవసరమే లేదట. ఇదీ కథ.

*   *   *

ముజాఫర్‌పూర్‌లోని ఓ గ్రామంలో మంగలివారు హరిజనులకు క్షవరం చేయమన్నారట. తాంత్రంలో ఒకావిడ తన మనుమడి సహాయంతో తెలివిగా దొంగతనాలు చేసి చేసి, మొన్న పట్టుబడిందట. ఈమె తన మనుమడిని గోడలు గెంతించి, స్త్రీలు వెండిసామానులు పెరట్లో వున్నవి తెప్పించేసేదట. ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు గడ్డిలోంచి మాంసకృత్తులు అధికంగా వస్తాయని, నూరు పౌనుల గడ్డిలోంచి 50 పౌనుల మాంసకృత్తులు రాబట్టవచ్చనీ, రానున్న దశాబ్దంలో మనుష్యులు గడ్డిమీద జీవించొచ్చనీ తేల్చి చెప్పారు. ఖరగ్‌పూరులో ఎన్నికల సందర్భంలో ప్రధాని మాట్లాడిన 20 నిమిషాల కాలానికి రెండు లక్షలరూపాయలు ఖర్చయిందట. పి. యు. సి. పరీక్షాపత్రాలు మద్రాసులో ఒక ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాలు పాతికవేలుపోసి కొన్నారట. ఈ విషయం పైకిపొక్కి, ఆయన్ను కోర్టులో శల్య పరీక్ష చేస్తున్నారు—

అవీ-ఇవీ...

తెలుగువికాస సంఘం

బెంగుళూరులోని గవర్నమెంట్ లా కాలేజి తెలుగు అసోసియేషన్‌వారు తెలుగు 'వికాస సంఘం' ఒకదానిని ఏర్పరచుకున్నారు. ప్రారంభోత్సవానికి మైసూరు మంత్రి శ్రీ హెచ్. సి. లింగారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రాస్టూడెంట్సు కౌన్సిల్

మద్రాసులోని ఆంధ్రా స్టూడెంట్సు కౌన్సిల్ తరఫున 'అంతర్ కళాశాల తెలుగు విద్యార్థుల వక్తృత్వపు పోటీ' నిర్వహించారు. పోటీలో చాలా మంది విద్యార్థులు పాల్గొన్నారు.

* * *

ఇటీవల దక్షిణభారత నటీనట సమాఖ్య, క్రొత్త ఢిల్లీవారు పదకొండవ వార్షికోత్సవాన్ని సత్యమూర్తి ఆడిటోరియంలో వైభవంగా జరుపుకున్నారు. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య ఎం. పి. అధ్యక్షత వహించిన ఈ సభలో రిజిస్ట్రార్ జనరల్ శ్రీ చంద్రశేఖర్, శ్రీ బాలాంతపు రజనీకాంతారావు ప్రసంగించివారు. —(ఒ.వి.)

సన్మానం

నందివాడ శ్రీ ప్రభాత్ నాట్యమండలి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటయిన సమావేశంలో శ్రీ వేముల పల్లి కోదండరామయ్య అధ్యక్షతన పద్మశ్రీ స్థానం నరసింహారావుకి సన్మానం జరిగింది. (ఒ. వి.)






సోవియట్ అంతరిక్ష నౌక సోయుజ్—4 లో వ్లాడిమిర్ షతలోవ్, సోయుజ్—5 లో అంతరిక్ష నావికులు ఎలెక్సీ ఎలెసెయెవ్, యవ్‌జెని క్రునోవ్, బోరిస్ వోలినోవ్‌లు భూమి చుట్టూ కక్ష్యలో పరిభ్రమించి సురక్షితంగా నేలమీద దిగారు. రెండు అంతరిక్ష నౌకలవి ఒకదానికొకటి కలపటం, ఇద్దరు అంతరిక్షనావికులు సోయుజ్—5 నుంచి సోయుజ్-4కి వెళ్ళగలగటం అన్నది అంతరిక్ష పరిశోధనచరిత్రలో ఒక ప్రత్యేకత కలిగినట్టి సంఘటన. బొమ్మలలలోఉన్నవారు బోరిస్ వోలినోవ్ దంపతులు; వోమగామి ఎవ్‌జెని క్రునోవ్.

శ్రీ వెంకటేశ్వర బాల విహార్, విశాఖపట్నం (రావ్స్ ట్యుటోరియల్ కాలేజి అనుబంధ విద్యాసంస్థ) ప్రథమ వార్షికోత్సవము, సంరక్షకదినము, డిశంబరు 28, 29వ తేదీలలో మహారాజా ప్రభుత్వ సంగీతకళాశాల ప్రాంగణములో శ్రీ టి. డి. ఆల్మైడా అధ్యక్షతన జరిగినవి. (ఒ. వి.)


ఈ సంవత్సరం సంక్రాంతి సందర్భంగా రాంచీ ఆంధ్రసమితి 'ఆంధ్రవాణి' అనే పత్రిక విడుదల చేసింది. సభకు సమితి అధ్యక్షులు శ్రీ జి. జానకీరాం అధ్యక్షతవహించారు. హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. కృష్ణమూర్తి పత్రికను విడుదల చేశారు. (ఒ. వి)

* * *




కక్ష్యలో రెండు అంతరిక్ష నావలు ఎలా కలుస్తాయో ఈ చిత్రం తెలుపుతుంది. (లండన్ టైమ్స్ పత్రిక బొమ్మని అనుసరించి)


శుష్కివల్ల నీరసమా?




బిడ్డల వికాసములో లోటా?



ఆకలి లేదా?



ఆరోగ్య క్షీణతయా?



—అయితే వింకోలా-12 ఎందుకు తీసుకోరు?

...ఇదే మీ ఆనందమయమైన ఆరోగ్య జీవితానికి మార్గము

వింకోలా-12 అద్భుతమైనది. క్షణంలో ఎంత స్ఫూర్తినిస్తుందో!
మీరు శక్తివంతమైన అనుభూతిని పొందుతారు. మీరు
జీవితమాధుర్యాన్ని చవిజూడ గోరుతారు. వింకోలా-12
ఆనందదాయకమైనదేగాక: మీ రక్తములోని ఎఱ్ఱకణములను వృద్ధించు,
శక్తివంతమైన లోహ పదార్థమునూ సమకూర్చి, మీలో ఉత్తేజమును తిరిగి
ప్రసాదించును. విటమిన్ బి-12 ఆకలిని పెంచి, పటుత్వమును వృద్ధిచేయును.
ఆరోగ్యక్షీణతను నిర్మూలించుటను ప్రఖ్యాతి చెందిన భారతీయ ఔషధము
ద్రాక్షారిష్టతో పాటు ఆరోగ్యమును ప్రసాదించి, బలము,
పటుత్వము, సౌష్ఠవమునకు కావలసిన ఖనిజ లవణములు, విటమినులు గలవు.

వింకోలా-12 సేవించి
ఆనందమయమైన ఆరోగ్యజీవితమును అనుభవించండి.

వింకోలా-12

రుచికరమైన విటమిను - ఖనిజపు టానిక్



స్టాండర్డ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, కలకత్తా

SHILPI-SPL. 1/88 TEL.



ఏకాకి

యఱ్ఱంశెట్టి శాయి

'పోస్ట్' అన్న కేక వినిపించి, నేను లేచేలోపలే, చలపతి పరుగుతో బయటకు వెళ్ళి రెండు కవర్లు తీసుకు వచ్చాడు. గడపలోనే వ్రాసిన వారి చిరునామా చదువుకొన్నాడు. అతని మొఖంలో వెలుగు స్పష్టంగా కనిపిస్తోంది.

'ఇది విశాఖపట్నం నుంచి — మీ అక్కయ్యగారు వ్రాశారండీ! మరి ఇదేమో! ...మీరు చెప్పుకోండి చూద్దాం! ఎవరు వ్రాశారో?...'

నాకు కొంచెంగా నవ్వు వచ్చింది. కవరు మీద ముత్యాల్లాంటి అక్షరాలు ముందే చూశాను. అది రత్న వ్రాసిన ఉత్తరం. రత్న నాకు కాబోయే భార్య అని చలపతికి తెలుసు.

'అది రత్న వ్రాసిన ఉత్తరం చలపతీ!' అన్నాను నవ్వుతూ.

అతని కళ్ళు ఆశ్చర్యం ప్రకటించినయి.

'మీరు చాలా అసాధ్యులుసార్! మీకు బోలెడు మంది ఉత్తరాలు వ్రాసే వాళ్ళుండగా ఇకీమని ఎలా చెప్పేశారు?...'

రెండు కవర్లూ అందుకొని అక్కయ్య వ్రాసిన ఉత్తరం చింపాను. చలపతి నా ప్రక్కనే కూర్చుని తనూ ఉత్తరంలోకి చూడసాగేడు. సాధారణంగా ఎప్పుడూ ఇలాగే జరుగుతోంది. నా కొచ్చే ఉత్తరాలన్నీ అతను చదువుతుండే వాడు. అందుకే నేనెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. దానికి కారణాలున్నయి—

చలపతి నాకు ప్రాణ స్నేహితుడు కాదు. రెణ్ణెల్ల క్రితం వరకు మేమిద్దరం ఒకరి కొకరు తెలీదు. నేనా ఆఫీసుకి కాకినాడ నుంచి బదిలీ అయి వచ్చాను. నా ప్రక్క సీటు చలపతిది. అతనూ నాలాగే బ్రహ్మచారి అని తెల్సినప్పుడు ఎంచేతో అతనంటే 'మన' అనే అభిప్రాయం కలిగింది. కొన్ని రోజులవరకూ అతన్ని గురించి ఏమీ పట్టించుకోలేదు కూడా. అతను పది గంటలకల్లా ఆఫీసుకొచ్చి సీట్లో కూలబడేవాడు. సాయంత్రం అయిదున్నర వరకూ వంచిన తల ఎత్తేవాడు కాదు. మిగతా గుమాస్తాలతో మాట్లాడాలంటే చాలా భయంగా, ఖంగారుగా మాట్లాడేవాడు. వాళ్ళందరూ అతని గురించి 'జోక్స్' వేసుకోడం, హేళనగా మాట్లాడడం, అతనిని ఆటలు పట్టించడం చూసి అతని అమాయకత్వంమీద జాలి కలిగింది నాకు. ఎవ్వరేమన్నా చలపతి మాట్లాడేవాడుకాదు. నవ్వి ఊరుకొనేవాడు. అతనివేషం కూడా చాలావిచిత్రంగా వుండేది. మోకాళ్ళవరకూ వ్రేలాడుతూండే చొక్కా, క్రింద మడతదగ్గర చిరిగిపోయిన పాంట్లు తొడుగుతూండేవాడు.

'చలపతి! షర్టు చాలా బాగా కుట్టాడే! ఎక్కడ కుట్టించావ్?...' కొంతమంది అనే వాళ్ళు నవ్వుతూ. వాళ్ళు తన దుస్తుల్ని వెక్కిరిస్తున్నారని తెలియకబోలు ఫలానా చోట కుట్టించానని చెప్పేవాడు మందహాసంలో.

ఇద్దరం ఒకటే హోటల్లో భోజనం

చేసే వాళ్ళం.. చాలా కొద్దిరోజుల్లోనే చలపతి నాకు చాలా ఆత్మీయుడయ్యాడు. బహుశా అతనిమీద నాక్కలిగిన జాలి అందుకు కారణమనుకొంటాను ఫలితంగా అతనూ నేనూ రూమ్మేట్సయ్యేం. అప్పుడే అతన్ని చాలా దగ్గరగా పరిశీలించే అవకాశం కలిగింది. అతనిలో ఏదో విషాదం గూడు కట్టుకొని ఉంది. అతనిమాటల్లో ఏదో దిగులు ఆవేదన ప్రతిధ్వనిస్తుండేవి అతనిని హేళనచేసి, అతని దుస్థితినిచూసి వెక్కిరించే వాళ్ళందరినీ 'షూట్' చేద్దామన్నంత కోపం వచ్చేది. నాకు కష్టాలుతెలుసు. నాకే కాదు. ఆఫీసులో చలపతిని ఎద్దేవాచేసే ప్రతివెధవకీ తెలుసు. అవి తెలియందే ఇలాంటి ఉద్యోగాలు చేయలేరు. కానీ ఇప్పుడు వాటిని మర్చిపోయి, కనీసం అలానటించి ఇంకా వాటినీడ క్రిందే బ్రతుకుతూన్న 'చలపతి'ని తమ సరసానికి టాపిక్‌గా వాడుకొంటున్నారు నవ్వుకోవాలంటే ఎన్నిమార్గాల్లేవు? సినిమాచూసి నవ్వుకోవచ్చు. ఇంటిదగ్గర చిన్నపిల్లలతో ఆటలాడి నవ్వుకోవచ్చు అంతేకాని చలపతినిచూసి నవ్వటం నేను సహించలేను. అందుకే చలపతికి బాగా దగ్గరయ్యాను. ఇప్పుడు చలపతి నా ప్రాణం. మిగతావాళ్ళకూ నాకూ బోలెడుదూరం. ఆదూరం ఎంత పెరిగితే నాకంత మనశ్శాంతి. మానవత్వం లేని మనుష్యులంటే నాకు అసహ్యం.

చలపతి తనగురించి చెప్పేడు. తల్లిని అతను చూడలేదు. తండ్రి విపరీతమయిన త్రాగుడుకి అలవాటుపడి ఓ ప్రమాదంలో మరణించాడు. అప్పుడు చలపతి ఫిఫ్త్‌ఫారం చదువుతున్నాడు. అతన్ని అభిమానించే కొంతమంది టీచర్లు అతనికి వారాలు ఏర్పాటుచేసి చందాలువేసుకొని యస్సెల్సీ పరీక్ష వ్రాయించేరు పరీక్షపాసయి, ఉద్యోగం దొరికేవరకూ అతనుపడిన బాధలు చలపతి చెప్పలేకపోయాడు. అప్పుడతని కళ్ళవెంబడి నీరుకారింది. నోటమాట రాలేదు. చాలాసేపు చలనం లేకుండా కూర్చుండిపోయాడు. అతని కన్నీళ్ళ వెనుక చలపతిపడ్డ బాధలు స్పష్టంగా నాకు కనిపించినయి.

'నేను ఏకాకిగాణ్ణండీ! నాకెవ్వరూలేరు. కనీసం మంచి స్నేహితుల్ని సంపాదించుకొనే తెలివికూడా భగవంతుడు నాకివ్వలేదు. అందరితో మాట్లాడాలని, అందరిలో కలసిపోవాలనీ నాకుంటుంది. కాని ... కాని నన్నెవ్వరూ దగ్గరికి రానీరు.' అందరూ నన్ను అవమానిస్తారు. నన్నుచూసి నవ్వుకొంటారు...' చాలా ఆవేశంగా మాట్లాడేడు చలపతి —

అక్కయ్య వ్రాసిన ఉత్తరం నాతోబాటు తనూ చదివేడు.

ప్రియమయిన తమ్ముడికి మీ అక్క దీవించి వ్రాయునది,

ఇచ్చట మేమందరం క్షేమంగా ఉన్నాము. నీదగ్గర్నుంచి ఈ మధ్య ఉత్తరాల్లేవు. నిన్ను చూసి కూడా చాలా రోజులయింది. మొన్నరాత్రి కలలో కనిపించేవు. నిన్నంతా నీదే ఆలోచన. అన్నం కూడా సరిగ్గా తినబుద్ధి కాలేదు. వెంటనే కొన్నాళ్ళు సెలవు పెట్టి ఇక్కడకు వచ్చెయ్...'

ఉత్తరం బల్లమీదకు గిరాటేసి చలపతి వంక చూశాను. ఏదో ఆలోచిస్తూ కిటికీలో నుంచి బయటకు చూస్తున్నాడు. అతని మనసులోని ఆలోచనలని ఊహించాను. తనని రమ్మని పిలిచే అప్తులెవరున్నారు ? తలచేవారే లేరు. తన క్షేమం గురించి ఎవ్వరికీ ఆదుర్దాలేదు. తను ఉత్తరాలు వ్రాసేందుకెవ్వరూలేరు. తనని గురించి ఎవ్వరూ కలలు కనరు. తను ఏకాకిగాడు. మనిషిలా నటిస్తున్న ఓ మెషిన్.... ఇవే ఆలోచిస్తుండి ఉంటాడతను. కుర్చీలో నుంచి లేచి నుంచున్నాను. చలపతి ఇంకా ఆలోచనల్లోంచి తేరుకోలేదు.

'చలపతీ!' అంటూ అతని భుజాన్ని కుదిపాను.

ఉలిక్కిపడి నా వంక చూశాడు.

'ఏమిటి తదేకంగా చూస్తున్నారు?...'

'అటు చూడండి!...' అంటూ బయటకు చూపించాడు. అటువేపు చూశాను. ఓ పది గజాల దూరంలో గానుగ చెట్టు కొమ్మమీద, గూడులో నుంచి బయటికొచ్చి ఓ పిల్లకాకి ఖంగారుగా అరిచేస్తోంది. అందులో ఏం విశేషం ఉందో అర్థం కాలేదు.

'తల్లికాకి కోసం అరుస్తోందిసార్!' అన్నాడు అటే చూస్తూ.

'పాపం! నిన్నట్నుంచీ అలానే అరుస్తోందండీ! దాని తల్లి ఎటు పోయిందో అంతులేదు. తిండి కూడా లేదు దానికి. ఎలా తూలిపోతోందో చూడండి!' ఎంచేతో కాకి పిల్ల మీద కంటె చలపతి మీదే ఎక్కువ జాలి కలిగింది నాకు. కొద్ది నిముషాల తర్వాత హఠాత్తుగా అడిగాడు.

'మీ రత్న వ్రాసిన ఉత్తరం ఏది? చదవండిసార్! వింటాను...' చాలా ఉత్సాహంగా కనిపించినయి అతని కళ్ళు.

ఒకరి ఉత్తరాలు మరొకరు చదువకూడదని నాకు తెలుసు. బహుశా చలపతి గూడా తెలుసేమో నాకు తెలియదు. ఇంత వరకూ అతను నా ఉత్తరాలన్నీ చదువుతూ వచ్చాడు. కనీసం రత్న వ్రాసే ఉత్తరాలు అతను చదువకుండాఉంటే బాగుండునని నాకనిపించేది. కాని అలా అని ఎప్పుడూ చెప్పలేదు ఆ అభ్యంతరం అతన్ని గాయపరుస్తుందేమోనని అనుమానం. కాని వారంరోజుల క్రితం రత్న వ్రాసిన ఉత్తరం చదివింతర్వాత ఆ సాహసం చేయక తప్పదని నిర్ణయించుకొన్నాను.

'నేను వ్రాసిన ఉత్తరం మీ స్నేహితుడు కూడా చదివి పదేపదే నవ్వాడని వ్రాశారు. నాకు చాలా ఆశ్చర్యం కలిగింది, మన ఉత్తరాలు మీ స్నేహితుడు చదవడం ఏమిటి? అతని కామాత్రం 'కామన్‌సెన్స్' లేదని నేననుకోను మన ఉత్తరాలు మరొకరు (మనిద్దరికీ ఎంత ఆత్మీయులయినా సరే) చదవడం నాకిష్టంలేదు. అందులోని విషయాలు మనమధ్యనే వుండాలి. ఇకనుంచయినా మీ స్నేహితుని అలవాటు మాన్పించండి. ఈ ఉత్తరంకూడా చదివితే బహుశా అతనే మానేస్తాడు......' రత్న వ్రాసిన ఉత్తరంలోని సారాంశం ఇది. ఆ ఉత్తరం చలపతికి అందకుండా జాగ్రత్తపడ్డాను.

'ఉత్తరాలంటే అంత పిచ్చి ఉండకూడదోయ్!' అన్నాను నవ్వుతూ.

'అవునండి! ఏమిటో! నాకు భలే పిచ్చి...ఇంతకీ మీరా ఉత్తరం చదువరేమిటివాళ ?...'

మొదటిసారిగా అతనిమీద కోపంవచ్చింది. ఎలా ఇతనికి చెప్పటం ?.

'చలపతీ! నాడైరీ ఎప్పుడేనా చదివావా ?'

అతను ఆశ్చర్యంగా నావంక చూశాడు,

'అదేంటండీ! ఒకళ్ళడైరీ మరొకరు చదువగూడదు సార్! అది నా ప్రిన్సిపుల్' ఈ సారి నేను ఆశ్చర్యపోయాను. మరి ఉత్తరాలుకూడా ఇద్దరు కలిసి వ్రాసుకొనే డైరీ లాంటివని ఇతనికి తెలీదా? అదే అడుగుదా మనుకొన్నాను కానీ ధైర్యం చాలటంలేదు. అతని సంగతి నాకు బాగా తెలుసు. ఆశలులేకుండా బ్రతుకుతున్న మనిషతను. 'సుఖం' కోసం అతను కలలు కనడంలేదు. ఒంటరితనాన్ని మర్చిపోడానికి అతను విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. నా కొచ్చే ఉత్తరాలు చదవడం అతని కెంతో మనశ్శాంతి నిస్తుంది. అందు మూలాన నా కొచ్చే నష్టంకూడా ఏమీ లేదు. అతనికి నా ఉత్తరాలిచ్చే స్వల్పానందాన్ని దూరం చేయడానికి మనసొప్పడంలేదు. నేనూ అతనిలాంటి మనిషిని. కాని భగవంతుడు అతనికంటె కొన్ని అదనపు వరాలిచ్చేడు నాకు. 'నా' అనేవాళ్ళు బోలెడు మంది ఉన్నారు నాకు. నా తీయని కోరికలకి రూపాన్నిచ్చే దేవత 'రత్న' నాకోసం ఉంది. అందుకే ఇవేమీ లేని చలపతిని చూస్తే జాలి. అతనికి చేయూతనివ్వడం నాకానందం.

'నేను ఉత్తరం చదువుదామంటే మీరు డైరీగురించి మాట్లాడతారేమిటండీ? పోనీ లెండి! మీరు తర్వాత తిరిగి చదువుకోండి. నేను ముందు చదివేస్తాను...'

టేబిల్ మీద ఉత్తరం అందుకొన్నాడతను. ఏంచేయాలో పాలుపోవడంలేదు నాకు.

ఏకాకి

అతని ప్రయత్నాన్ని ఆపాలి.

కవరు చింపాడు చలపతి.

'చలపతి!' నాగొంతులో తీవ్రత నాకే ఆశ్చర్యం కలిగించింది.

ఇంచుమించుగా జంకుతో నావంక చూశాడతను.

'ఏమిటండీ?'

అంతకుముందు రత్న వ్రాసిన ఉత్తరం అల్మారాలోనుంచి తీసి అతనికిచ్చాను.

'ఈ ఉత్తరం వారంరోజులక్రితం రత్న వ్రాసింది. నీకిది చూపించలేదు ముందిది చదువు...'

అతను నావంక ఓసారి విచిత్రంగా చూసి ఉత్తరం చదివాడు క్రమేపీ అతని మొఖంలో రంగులు మారినయి. ఆఖరికొచ్చే సరి అతనిమొఖం పాలిపోయింది. తలెత్తి నావంక చూడలేకపోయాడు. చేతిలోని రెండు ఉత్తరాలూ టేబుల్ మీదుంచేడు.

'సారీ! సారీసర్; నాకుతెలుసు! పొరబాటే...' అతని కళ్ళవెంబడి బొటబొట కన్నీళ్ళు కారినయి.


'ఇప్పుడిదన్ని ఎలా తట్టుకోవాలో నాకు బొత్తిగా తెలీదు. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉంటానికే ఇన్నాళ్ళా ప్రయత్నిస్తూ వచ్చాను. నా దగ్గరగావచ్చి నుంచున్నాడతను.

'నాకుతెలుసండీ! ఒకళ్ళ ఉత్తరాలు చదువకూడదని! ...కాని...కాని ఏంచేయను? కొన్ని సంవత్సరాలనుండీ ఈ పాడు ఒంటరితనంతో విసిగిపోయాను. ఇది నన్ను తీవ్రంగా వేటాడుతోంది...' అతని గొంతు బొంగురు పోయింది.

'...ఆఫీసులో సంగతి మీకు తెలుసు. నన్ను ఓ 'బఫూన్'ని చేసి వాళ్ళందరూ ఆడుకొంటున్నారు. నేను ఏడుస్తుంటే వాళ్ళు నవ్వుకొంటున్నారు. నేనూ ఆ రకమయిన జీవితానికి అలవాటు పడ్డాను. నేనలా ఉండిపోయినా బాగుండేది. కాని మీరు వచ్చి నన్ను మళ్ళీ మనిషిని చేశారు. నేను ఏకాకిగాణ్ణి కాదని చాటి చెప్పేరు. [illegible] సార్! ఆ పీనుగుల వాళ్ళు వడిపోయినయి. ఎవడయినా ఒక్క నెధవ నాగురించి నోరెత్తాడా వాణ్ణి చీల్చి చెండాడేయగల ధైర్యం ఇప్పుడు నాకుంది...'

కొంచెం ఆగాడతను.

'...నా కెవ్వరూ ఉత్తరాలు వ్రాయడానికి లేరుసార్! నా గురించి దుఃఖంతో, సంతోషం వెలిబుచ్చేందు కెవ్వరూ లేరు. ఊహ తెలిసిం దగ్గర్నుంచీ ఒక్కఉత్తరం, గూడా రాలేదు. నిజంసార్! ఆఫీసులో అందరికీ ఉత్తరాలొస్తూండేయి. ఆ పోస్ట్మన్‌కూడా నిరంజనంగాడి మాటలు విని నా వంకచూసి హేళనగా నవ్వి వెళ్తూండేవాడు. నా కెప్పుడూ ఉత్తరాలు రావని వాడిధైర్యం. అందుకే...[illegible] మీ ఉత్తరాలు వాడు తెచ్చినప్పుడు నేనే మీ కంటె ముందుకెళ్ళి ఆ ఉత్తరాలు అందుకొని తెచ్చేవాణ్ణి. కాని వాటిని చూస్తూంటే చదవాలనే కోరిక నన్ను లాగేది. అంతవరకూ నేను ఉత్తరాలు చదువలేదు. చిన్నప్పుడు ఆత్రుత కొద్దీ ఓసారి మా హెడ్మాష్టరుగారి కొచ్చిన ఉత్తరం దొంగిలించి చాటుగా చదువుతోంటే పట్టుబడి చావుదెబ్బలు తిన్నాను. అప్పట్నుంచీ నన్ను తొలుస్తూ లోపల ఆ కోరిక అలానే ఉండిపోయింది. అక్కయ్య వ్రాసినఉత్తరం చదివి అందులో నేనూ ఓ అక్కయ్యకి! రూపు దిద్దుకొనే వాణ్ణి. ఏ అమ్మగారు వ్రాసిన ఉత్తరం చదివి నా తల్లిని ఊహించుకొనే వాడిని. రత్న మీకు వ్రాసే ఉత్తరాలు చూసి ఎప్పటికయినా నన్నూ ఓ అమ్మాయి ప్రేమిస్తే, ఆ అమ్మాయి



ఇంత తీయని ఉత్తరాలు వ్రాస్తుందని కలలు కన్నాను. ఇంతేనండీ!...చదువకూడదని తెలిసీ — పాడు కోరికకి లొంగిపోయి 'స్నేహం' అవధులుదాటేను. తప్పుచేశాను. ఇంకెన్నడూ అలా ప్రవర్తించనని మాట ఇస్తున్నాను. నన్ను దూరం చేయకండి! రత్నకి వ్రాయండి.

'చలపతిగాడు వట్టి ఫూల్! ఆ వెధవకి 'కామన్ సెన్స్' లేదు. మేనర్స్ తెలీదు. ఇప్పుడు వాడికి జ్ఞానోదయ మయింది. ఇక వాడు ఏ ఉత్తరాలు చదువడు, ప్లీజ్ పర్ఫెక్ట్ ట్రీచర్! అనాలోచితంగా తెలివితక్కువ పని చేశాను.. క్షమించండి సార్...' నాక్కూ కళ్ళవెంబడి నీళ్ళు తిరిగినయి.


'చలపతి! ప్లీజ్! జరిగింది మర్చిపో! ఇంకోక్కమాట కూడా దీన్నిగురించి మాట్లాడొద్దు...'

ఏదో నిస్పృహ్త్తనన్నా నహించింది. కుర్చీలో కూలబడ్డాను. చాలాసేపు నిశ్శబ్దం అలుముకొంది...టైము ఒంటిగంటయింది.

'పదండి సార్! భోజనానికి వెడదాం!' 'కళ్ళు తుడుచుకొని అన్నాడు చలపతి,

'ఊహు! ఆకలి లేదు చలపతీ! నువ్వెళ్ళిరా!' మరోమాట లేకుండా బయటకి నడిచేడతను. ఎండనిప్పులు చెరుగుతోంది. అతను తలవంచుకొని నడుస్తున్నాడు, అతని మొఖంలో ఏదో నేరం చేసినవాడిలా వ్యథ తొంగి చూస్తోంది. అతను గాయపడ్డాడు. నాకుతెలుసు. నా ఎదుటే తిరుగుతూ అతను కోలుకోలేడు వెంటనే బదిలీ చేయించుకొని అతనికి దూరంగా వెళ్ళిపోవాలి. అతనికి దూరమయి చేయగలిగే సహాయం ఒకటుంది. అతనికి ఎప్పుడూ ఉత్తరాలు వ్రాస్తుంటాను. అతను అందరిలా బ్రతకడానికి అవి 'ఊపిరి'లా పనిచేస్తాయి. సారీ! సారీ చలపతీ! నీమీద విపరీతమయిన సింపతీ చూపించి, గొప్ప ప్రేమ త్యాగాలు కురిపించేయా లనుకొన్నాను. కాని నాకు అప్పుడు తెలియలేదు. నేనూ అందరిలాంటి మనిషినేనని, నాకూ ఓ పరిధి వుంటుందనీ, అందులోకి మరొకరు రావడం సహించలేననీ! అందుకు నువ్వే నన్ను క్షమించాలి...'

చూడ సుందరాంగో... చెవిన సోకేళ్ళకాం



కె. రామలక్ష్మి

రేడియోకి పంచి తలకి నొక్కిపట్టి గట్టిగా వేమనపద్యం చదువుతోంది కవిత. 'ఇదేవిటే చెవినెప్పెడుతుంది' అన్నాను. కాదు మమ్మీ, ఇలా పెట్టుకుంటే మనం చదువుతున్నది మనకే గమ్మత్తుగా వినిపిస్తుంది. అంది. అది స్కూలుకి వెళ్ళిపోయాక ఆ ప్రయోగంచేసి చూద్దాం అనిపించింది. (పిల్లల ఎదుట మనం అలా చేస్తే పిచ్చి దాని పట్టిందనుకుంటారేమో అని భయం నాకు!) మీరు చేసి చూడండి. మనం మాట్లాడుతూంటే ఎదుటి వాళ్ళకి ఎలా వినిపిస్తుందో సరిగ్గా అలాగే మనకి వినపడుతుంది! అదిరిపోకండి ప్లీజ్. అలాగే వినిపిస్తూంది మాట్లాడుతూంటే, మైగాడ్ కిచకిలాడుతూ ఏమిటి గోల అనుకుంటున్నారా? ఏమిటలా మాటలు మింగేస్తూ? అనుకుంటున్నారా? ఏమిటా ఏమాస్పీడు? అనుకుంటున్నారా? మాటకీ మాటకీ మధ్య నిద్రపోతున్నారా? అలాగే ఉంటుంది మరి...విని మన్నిలోకం భరిస్తోందంటే... దాని హృదయ వైశాల్యం అర్థం అవుతోంది మరి!

ఇలా మనం ఎలా వినబడతాం అన్నది వినడం షాకే అయినా...మంచిషాక్. సాధారణంగా రేడియో లో మాట్లాడేవాళ్ళు ఇంటిదగ్గరే ఇలాంటి చెవిమడుపు విట్కా చేసి చూస్తారట. (మనవాళ్ళు కాదు! వీళ్ళు ఇక్కడ గొంతుకూడా మైకుముందే సవరించు కుంటారు!) కంఠస్వరం ఒక్కటే అవతలవాడు మనని అర్థంచేసుకుందుకు ఆధారం అయినప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మనం అంతా రేడియోలో ఉపన్యసించక పోవచ్చు. అయినాకూడా కంఠస్వరం చాలా ముఖ్యమైనది. చూపు స్పర్శలకంటే కూడా మాట శక్తివంతమైనది. వేలాది వనితలు మాట సొంపులేక సౌందర్య విహీనంగా కన్పించడంలో ఆశ్చర్యం లేదు. ఈ రోజుల్లో ఎవర్తైనా అందంగా కనిపించవచ్చు...చక్కని దుస్తులలో, అందంగా అలంకరించు కోడంలో. కాని...ఒక్క 'నోరు విప్పితే మాత్రం!?... వాక్యం మధ్యలో మొదలెట్టినట్టు గట్టిగా ప్రారంభిస్తారు కొందరు ... కొందరు మాట్లాడుతూంటె రూళ్ళకర్ర దొర్లించినట్టే...ఒకేటోను. హాయిగా నిద్రపోవచ్చు! కొందరొక్క మనిషితో మాట్లాడుతూనే—బహిరంగసభని ఎడ్రెస్ చేస్తున్నాం అనుకుంటారు. కొంద రసలేం అంటున్నారో తెలియదు ... మాటల మొదళ్ళేగాని చివళ్ళేమిటో తెలియవు కర్మ! కొందరుంటారు ... అటూ ఇటూ మాటలు విసిరేస్తారు— వీరి వాక్యాలు పేర్చి వినుకోవాలి! కొందరు నవ్వుతూ మాట్లాడేస్తారు — అటు నవ్వుకి అర్థం తెలియదు. ఇటు మాటలూ తెలియవు...వీటిల్లో ఏ ఒక్క అలవాటున్నా ఆ స్త్రీపట్ల మన దృక్పథం ఒక విధంగా ఏర్పడక తప్పదు. విసుక్కుంటున్నట్టు మాట్లాడే ఆవిడ ఎంత సున్నితంగా ఉంటేనేం? ఎంత చూడ ముచ్చటగా ఉంటేనేం? లాభం శూన్యం.

మాటలు స్పష్టంగా తెలియకుండా మాట్లాడేవారు ఎదుటివారి ఓర్పుకి ఎంత పరీక్ష పెడతారో ఊహించలేం...అందుకే ఇలాంటి దురలవాట్లలో ఏ ఒక్కటి ఉన్నా తక్షణం చర్య తీసుకుందుకు ప్రయత్నించాలి. చాలామంది ఆడవాళ్ళు కొంచెం గట్టిగా హై టోనులో మాట్లాడడం కద్దు. కొంచెం కంఠం తగ్గించి స్పష్టంగా నెమ్మదిగా మాట్లాడ్డం అలవాటు చేసుకోవడం ఏమంత కష్టం కాదు. ఎంత అందంగా ఉన్న స్త్రీతోనైనా గంటలకొద్దీ కూర్చోమంటే—ఆవిడగారు కే బాతులా క్వాక్ క్వాక్ అంటూ ఉంటే భరించడం ఎంత కష్టమో అనుభవించిన ఏ మగవాడైనా చెప్తాడు! చాలామంది ఇలా మాట్లాడ్డంలో వింత అలవాట్లకి గురికావడానికి కారణం ఏమిటి? 'నోరు తగినంత విప్పక పోవడమే' అంటాడు మా మామయ్య. పెదవులు మాటకి తగ్గట్టు స్వేచ్ఛగా కదిలిస్తే నీ సొమ్మేం పోయింది? అంటాడు

ఎలా మాట్లాడడం అన్న దానితోపాటే ఏం మాట్లాడాం అన్నదికూడా ఉంటుంది. సంభాషణ వేటిమీదకు సాగితేనేం? మేధకు మేత వేసేదైనా శుద్ధ గాసిప్ అయినా కూడా పాతపడ్డ జోకులతో ఊతపదాలతో, వార్తలతో ఉంటే ప్రాణం విసుగుతుంది... 'నాకేం మహారాజులాగా మాట్లాడుతాను...' అని విర్రవీగే నాకోసారి శ్రీవారు టేపుమీద నా వాక్చాతుర్యం వినిపించారు. హతోస్మి ఈ శతాబ్దపు గొప్ప ఇన్వెన్షన్ ఈ టేపు రికార్డు రనిపించింది నాకు!... నే వేసినన్ని 'కానీలు' 'పోనిద్దూ'లు మరెవరూ వేసిఉండరనిపించి చచ్చే సిగ్గేసింది. అప్పట్నించీ రాతలోనూ మాటలోనూకూడా 'కాని'లు వల్లిని వలిపినట్టు వలిప్పారేస్తున్నాను! అప్పట్నుంచీ నేను ఊ అంటే జానకి

డైలాగు చెప్పినట్టే! ఎంత బాగుంది... నమలొద్దు, నసగొద్దు, మింగేయొద్దు... స్పష్టంగా చెప్పు... అది రూలు... ఈ ఆట అంతా ఆడొచ్చు...

'చెప్పేదేదో సరిగ్గా చెప్పి ఏడు' అనే మాట రాదు... చూడ ముచ్చటగా ఉండి, నోరు విప్పితే—ఆమడదూరం పరుగెత్తాలని ఎవరూ అనుకోరు.

మాట పొందికతోపాటు మాట అందంగా ఉచ్చరించడంకూడా ఆడవానికి అందమే. వ్యక్తిగత ఆకర్షణలు ఎంత లోపించినా చెవి కింపుగా మాట్లాడకల ఆడది నిజంగా సంఘంలో ముందుకి పోగలుగుతుంది. ఇంట్లో ప్రేమించబడుతుంది. ఎప్పుడూ అత్తయ్యమె టుతసం చూసి మేం మామయ్యని అడిగే వాళ్లం ఏం చూసి పెళ్లాడవని?...చూడ సొం పెవరికి కావాల్రా! బ్రతికి 'న్నన్నాళ్లు దని మాటలు వినాలిగా ... అబ్బ! ఎంత హాయిగా సాధిస్తుందని! అంటూ తద్దై పోయే మామయ్యే నిదర్శనం— ఆడదానికి అందం, ఇతర ఆకర్షణలా చాలదు - మాట నేర్పుకూడ ఉండాలని

వంటలు:

బంగాళాదుంప గ్రుడ్డుం

కావలసిన సామానులు:— గ్రుడ్లు—2, పెద్ద వుల్లిపాయలు 4, పచ్చిమిరపకాయలు 8, బంగాళా దుంపలు $\frac{1}{4}$ కిలో, కొత్తిమీర.

బంగాళాదుంపలు గరుకు నేలమీద అరగదీసి, పల్చగా తరిగి, నీళ్లలోవేసి, వుల్లి, పచ్చిమిర్చికూడా సన్నగాతరిగి, వుంచుకోవాలి. కుంపటిమీదకళాయి పెట్టి, చిన్నగిన్నెడు నూనెవేసి, కాగాక వుల్లి, పచ్చిమిర్చి ముక్కలు దోరగావేగనిచ్చి, బంగాళాదుంప ముక్కలు, సరిపడ్డవుప్పు, పసుపువేసి, ఒక రెండు నిమిషాలు వేగనిచ్చి, గ్రుడ్లను కొట్టి, కళాయిలో వేగుచున్న ముక్కలమీద వేసి, ఒకస్పూన్ కారం కూడావేసి, సన్నని సెగలో వేయించాలి. దీనిలోకూడా దించేముందు, గరంమసాలా పొడి, కొద్ది కొత్తిమీర సన్నగా తరిగి, వేసుకుంటే రుచిగా బాగుంటుంది.

బ్రాంబి టోస్ట్

ఒక గిన్నెలో రెండు తాజాగ్రుడ్లు కొట్టిపోసి, రెండు టేబుల్‌స్పూన్ల పాలు, నాలుగు టేబుల్ స్పూన్ల పంచదారవేసి, ఫోర్కుతో బాగా గిలక్కొట్టాలి. బ్రెడ్‌ను ఎర్రగా సలుపదరం బిళ్ళలు మాదిరిగా కోసుకోవాలి. కుంపటి మీద కళాయి పెట్టి, కప్పు నెయ్యి వేసి కాగాక, బ్రెడ్ ముక్కలను సొనలో ముంచి, నేతిలోవేసి, సన్నని సెగని, గోధుమ వర్ణము వచ్చాక, తీయవలెను. ఇవి చాలా రుచిగా వుంటాయి. చేసి చూడండి. — విజయలక్ష్మి



ఇవి నిశాచరపక్షులు. ఇతర జంతువుల్ని వేటాడి తినడంలో ఇవి ప్రసిద్ధి. వీటిరూపమే మనకు ఒక విధమయిన భయం కలుగజేస్తుంది. అయినా ఇవి చాలామట్టుకు ఎలకల్ని చుంచుల్ని చంపి, మన ఆహారం నష్టంకాకుండా సహాయపడుతాయి. ముఖ్యంగా ఒక గుడ్లగూబఉంది. ముసుగు కప్పుకొన్న ముసలమ్మలాగా, భూతంలాగా కూడా కన్పిస్తుంది. పాడుబడ్డ ఇళ్లల్లో వీటినిచూసి దయ్యాలను కొన్నారన్నా ఆశ్చర్యంలేదు. దానిమూపు కూడా లమాయకంగాను, మోసంగానూ కూడా ఉన్నట్లుంటుంది దానికాళ్లు కూడా చిత్రంగావంగి (ఆకారంలోఉంటాయి. వీటినే మనం దెయ్యాలనుకొంటామా? ఏమో! ఏమయినా ఎలకల్ని పట్టడంలో అతినేర్పరి. అందుకే దానికి 'ఎగరేపిల్లి' అంటారు.

అలాగే 'ఎగిరేపులి' కూడా ఒక టుంది. ఇదీఒకజాతి గుడ్లగూబే ఇదిఇంకా ఘోరమయింది. శరీరంమీద గీరలుంటాయి. ఇది తినని జంతువు ఉందా అనిపిస్తుంది. కోళ్లు, బాతులు పావురాలు, ఉడతలు చెవుల పిల్లులు బాగా తింటుంది. ఎంతటి పరేవనైనా అది నిశ్శబ్దంగా ఎగరడంవల్ల పాపం! చనిపోయేముందు ఆజీవులకు దేవుని ప్రార్థించుకోడానికి కూడా సమయం ఉందా అనిపిస్తుంది. బలమైన క్రూరమైన, వాడిగోళ్లు ఘోరంగ, నిర్దాక్షిణ్యంగ పట్టి నొక్కుతాయి వీటిని సామాన్యంగా కొమ్ముల గుడ్లగూబలంటారు. పక్షులకు మనలాగ చెవి డిప్పలుండవు—కొమ్ములు సరేసరి ఉండనే ఉండవు. అయినా అక్కడ ఈకలురేగి చిత్రంగా కొమ్ముల ఆకారాన్నిస్తాయి.

అమెరికాలో ఒక గుడ్లగూబ జాతి ఉంది. అది నేలత్రవ్వి బొరియల్లో ఉంటుంది వీలయితే దొరికిన ఇతర బొరియల్నికూడా ఉ ప యో గి ం చు కొంటాయి. అక్కడే రేటిల్ పాము లుంటాయి అపాముల్ని ఇవి పెంటాయి అయితే అవి ఊరుకొంటాయా దొరికితే గుడ్లగూబల గుడ్లను తినేస్తాయి సృష్టి ఆవిధంగా ఏజంతువు ఎక్కువ కాకుండా అదుపులో ఉంచుతుంది.

జమ్మి కోనేటిరావు.

సీరియల్



శిఖా వెంకటరమణి

2

అవధానిగారు చాలాకాలానికి తొలిసారిగా వియ్యాల వారింటికి రావడం ఆశ్చర్యంగానే అనిపించింది. హాల్లో కూర్చున్న జడ్జీగారు యెదురేగి సాదరంగా ఆహ్వానించారు. లలితాంబ తలుపుచాటుగా నిలుచుని కుశలం అడిగింది. భోజనాల వేళకి ఆయన నెమ్మదిగా బావగారైన జడ్జీగారికి అందేలా ప్రశ్నవేశారు 'మీరు అన్యథా భావించకపోతే దుర్గని పంపిస్తారా?'

పులిక్కిపడింది సంధ్య! యిప్పుడు ఈ సమయంలో వదిన యిల్లువదిలి వెడితే యెలా?' తండ్రి యిచ్చే సమాధానం వైపు చెవుల్ని రిక్కించింది.

'అలాగే, మీరంతగా కోరాలా?' లలితాంబ వాక్యాన్ని పూర్తి చేసింది.

పన్నెండుగంటల సమయంలో వచ్చిన భవానీ శంకరం మామగారి రాకని గ్రహించి దుర్గని చేరబిలిచి అడిగేడు! నీకు వెళ్ళాలని వున్నదా దుర్గా, మీ అమ్మగారికి బాగా లేదని అయన అంటున్నారు. వెడతావా మరి'

దుర్గ వేలచూపులు చూస్తూండి పోయింది. భర్త గుండెలకి దగ్గరగా తలవుంచి కళ్ళుమూసుకుంటే, యిది కానీ దీర్ఘ యెడబాటు కాదుకదా అనిపిస్తోంది 'వెళ్ళను. నేను వెళ్ళను యెవీకాదు అమ్మకి'

'ఛ! అదేంమాట? మీ అమ్మ, ఆవిడ మంచంమీద నీకోసం కలవరిస్తూంటే ఆ బాధ మీనాన్నగారి కెంత రంపపు కోతగా వుంటుందో ఆలోచించే అంటున్నావా'

'యేవేంటీ' బావురుమంది దుర్గ! 'నేనిలా గొడ్రాలిగా వుండిపోతానని మీకు తెలిసి మీరు——'

'దుర్గా!' నీరు కారిపోయాడు భవానీ శంకరం! 'నన్ను శంకిస్తున్నావా నువ్వు. నీ వాడిని నేను, నువ్వు క్షేమంగా వస్తావు. నాకు తెలుసును,' భవానీశంకరం మాటల మీద సూర్య భగవానుడి చక్రాలు దొర్లి పోయాయి. తండ్రితో వెడుతూంటే వదిన గారిని చేరబిలిచి సంధ్య కంటతడి బెట్టి అన్నది. 'మీరు త్వరగా వచ్చే ప్రయత్నం చేయండి. ఇక్కడ మేమంతా వున్నాం అనే నిర్లక్ష్యంలో పుట్టింట్లోనే వుండిపోయేరు మమ్మధ్యాసలో పడి. నాకు క్షణం తోచదు. యేదో బెంగగా వుంది. యిది అని చెప్పలేని భయం ఆవరించుకుంటున్నది. యేం జరుగుతుందో......'

'వచ్చేస్తాను. త్వరగానే వచ్చేస్తాను, మీ అన్నయ్య జాగ్రత్త' రైలు దూసుకు పోతూంటే పొగలోంచి భవానీశంకరం అస్పష్టంగా దూరంగా మరీ దూరంగా అయిపోయేడు. గుండెల్లో కొండల్లా పేరుకున్న బాధనితండ్రి చూస్తాడేమో అనే భయంతో గుటకలువేసి మింగుతూండి పోయింది. కళ్ళముందు స్నేహపాత్రురాలు సంధ్య కదులుతూనే వుంది, నమ్మించి పెడ్కొలిచ్చిన భర్తరూపం పాతుకుపోయింది పటిష్ఠంగా. లీలగా ఒకానొక ఆకృతి క్షణకాలం మెదడులో కదిలినా వెంటనే చెరిపేసుకుంది దుర్గ. తండ్రి అడిగే ప్రశ్నలకి సమాధానాలిస్తూ బలవంతంగా దృష్టిని యింటివైపు తిప్పుకుంది. రైలు సాగిపోయింది హైదరాబాదు వైపుగా. కరణీకం మానేశాక అవధానిగారు అక్కడే స్థిరపడ్డారు భార్యా సమేతంగా.

* * *

భవానీ శంకరం పెళ్ళి చేసుకున్న వార్త సంధ్యని గునపాలతో తూట్లు చేసింది. భవానీ ప్రసాద్ న్యాయం తలక్రిందులైందని పించింది. తండ్రి గదిలోకి గాలిదుమారంలా వచ్చేసి ఆయన్ని శూలాలతో పొడిచేమాట లన్నది. తల్లీతండ్రీ కిమ్మనాస్తి అన్నా, వతులో మౌనం వహించేరు.

'మీరు పెద్దలు నాన్నగారూ. యెన్నో యేళ్ళ చిన్నదాన్ని నేను. అయినా మీ మాటని కాదన లేకపోయేను. మీరు చూపిన న్యాయం యేమైపోయింది? తీర్మానించే జడ్జీ స్థానం మంటకలసి పోయిందా? అన్నయ్యని మీరు యేమీ అనలేకపోయారా? ఆస్తికోసం అంత అఘాయిత్యం చేస్తూంటే మీ మనసేమై పోయింది. లక్ష్మిదేవిలాంటి కోడల్ని మీరెంత వుసురు పెట్టారు? యెందుకిలా చూస్తూ వూరుకున్నారు'

'న్యాయంట న్యాయం. అది పరుల విషయాల్లోనే చోటుచేసుకుంది. చెట్టంత కొడుకు బంగారం లాంటి భార్యని పుట్టింటికి పంపేసి మరో కులుకులాడితో మంతనా లాడుతూంటె మీ జమీందారీ

పరువు—ప్రతిష్ఠలు యినుమడించాయనే అనుకుంటున్నారా? యెంతపని జరిగిందో ఒక్కసారి కళ్ళుతెరిచి ఆలకించండి నాన్నగారూ, వదిన యేం పాపం చేసుకుంది? అత్తమామల్ని తల్లితండ్రుల్లా గౌరవించి తప్పుచేసిందా? ఆడబిడ్డని అప్పచెల్లెలికన్నా యెక్కువగా చూసుకుని దోషం చేసిందా? అదృష్టం బాగులేక కడుపు ఫలించకపోతే తీపి మాటల్తో పుట్టింటికి పంపి యెంతపని చేశాడు? ఈ ఆస్తిలో నాభాగం యెంత?'

కూతురు మాటల్ని జడ్జీగారు శాంతంగా విన్నారు. స్త్రీ దుఃఖాన్ని అర్థం చేసుకోగల మరో స్త్రీ రూపాన్ని అవగాహన చేసుకునే ప్రయత్నంలో కూలంకషంగా మాటల్ని చెవిన వేసుకున్నారు. 'నీ ఆస్తి సగభాగం', ఆయన తీర్పు చెప్పేవిధంగానే అన్నారు.

'వెంటనే నాపేర రిజిష్టరీ చేయించండి,' సంధ్య తొణకలేదు. తండ్రిని యేనాడూ ఆవిడ అగౌరవ పరచలేదు అన్నగారు చేసినపని తాలూకు ద్వేషాన్ని బయటికి వెళ్ళగక్కి బుసగొట్టిన కోడె త్రాచులా రొప్పుతూ నిలుచుండి పోయింది.

'అలాగే' అయన మౌనం వహించేరు తరువాత.

సంధ్య మేడమెట్లు దాటుతూ అన్నగారి గదిలోకి వచ్చేసింది ఈసారి. గదిలో వోచివర నేలచూపులు చూస్తూ నిలుచుంది గోవింద. సంధ్య తొణకలేదు. బెణకలేదు. ఆవిడ యెదుట నిలబడి కడుపులో రగిలే జ్వాలను వెళ్ళగక్కుతున్నది: 'డాక్టరునంటూ వచ్చావు. వదిన్ని సాగనంపేవు. నీమనసెలా వొప్పుకుంది యింత దారుణం చేసేందుకూ. నీకు తెలీదు అన్నయ్యని ఆవిడ దేవుడికన్నా యెక్కువగా పూజించేది. బంగారంలాంటి కాపురాన్ని కూలదోయాలని నీకే పుట్టిందా యీ బుద్ధి? లేక...వీడు ...ఈ దౌర్భాగ్యుడు నేర్పాడా...లక్షల ఆస్తి చూసుకుని కాలుపెట్టావా? డబ్బుకావాలని నాతో ఒక్కమాట అనివుంటే నాకున్న దాంట్లో సంతోషంగా యిచ్చేదాన్నే. యెందుకిలా చేశావు? అన్నయ్య మన్మథుడని మురిసిపోయి చేసుకున్నావా? యింతకంటే ప్రపంచంలో అందగాళ్ళే కనిపించలేదా నీకు?'



ఇన్నేళ్ళ డాక్టరుగా పనిచేశావు. ఎన్నో ప్రదేశాలు చూసే వుంటావు. నీకు వివాహితుడైన మా అన్నయ్యే కనిపించేడా? నువ్వు ఆడదానివి. నీకు తెలీదా ఆడదాని హృదయంలో చెలరేగే బాధకి అర్థం. అన్నయ్య జీవితంలోనే వదిన ప్రవేశిస్తే యేం చేసేదానివి?

అన్నయ్యని నువ్వు మార్చేశావా? పిల్లలు పుట్టనంత మాత్రంలో వదినకి యీ యింట్లో వుండేందుకే అర్హతలు లేవని ఆయనగాని చెప్పేడా నీకు సాటి స్త్రీమీద యింత దౌర్జన్యాన్ని చూపించేందుకు... అసలు వదిన నీకేం అపకారం చేసింది.'

'గోవిందా!' సంధ్య రెండు చేతుల్లోనూ మొహాన్ని దాచుకుని బావురుమంది. 'వదిన వట్టి అమాయకురాలు. నీలా చదువుకున్నదే అయినా తన బ్రతుకు తాను బ్రతికేది. అభిమానంగల అయినింటి పడుచు యేం చేయగలదు?'

ఆడపిల్లలు చదువుకుని తమ కాళ్ళమీద నిలబడతారనే పెద్దలు యెంత తప్పుగా అంచనా వేసుకున్నారు. దేశం కూలిపోకుండా ధ్వజస్తంభాల్లా మగవాళ్ళతో సమానంగా వుంటారంటారే? యెందులో? యింత అన్యాయం చదువుకోని పిల్లలు చేయగలరా?'

నీకు తెలీదు గోవిందా! వదిన నీ మాటలు నమ్మి నిన్ను పూర్తిగా అభిమానించి వున్న నాలుగు రోజులూ అప్ప

ఆశకత్తెరలో మనిషి

చెల్లెలి మాదిరి చూసుకుంది. అందుకు తగిన ప్రతిఫలం అందించేవు.

'వదిన నీకు యిదివరకే తెలుసా?'

గోవింద కళ్ళల్లో నీళ్ళు చుక్కలు చుక్కలుగా రాలి చెంపలమీద పడుతున్నాయి. సంధ్య అనే మాటల్ని భరించేంత సహనాన్ని అలవరచుకున్న మనిషిలా పాషాణంలా నిలబడిపోయింది. యెదురుగా భర్త మంచం మీద పీఠం వేసుకుని కూర్చున్నా ఫిర్యాదు చేసే విధంగా కన్నెత్తి చూడలేదు. సంధ్య మాటలు యీటెల్లా పొడుచుకుంటూంటే కళ్ళుమూసుకు భరిస్తోంది.


'చెప్పు గోవిందా' వదిన నీకు యిదివరకే తెలుసా? ఆవిడ యీ యింట్లో అడుగుపెట్టింది మొదలు దేవతలాన్న మనుషులే యిప్పుడు ఆవిడ వూసు యెత్తడం లేదు. ఒకళ్ళదాకా యెందుకు? మరిపించే లోకానికి పరుగులు పెట్టించిన కట్టుకున్న మొగుడే న్యాయా న్యాయాలు ఆలోచించకుండా యింత ద్రోహం చేశాడంటే యెటువంటి పయోముఖ విషకుంభం అనుకోవాలి? మామూలు మనుషుల్ని గుర్తుపట్టగలం కానీ...కానీ యిలాంటి గోముఖ వ్యాఘ్రాల్ని యెలా కనిపెట్టగలం? చాపక్రింది నీరుమాదిరి యీ మనుషులు చేసే పనులేవీ అంతుచిక్కవు? పాపం వదిన,' సంధ్య మాటల్ని ఆపేసింది. వరద వెల్లువలా వచ్చే దుఃఖాన్ని అదుపులో వుంచలేదు. యెదురుగా వున్న అన్నగారి మొహం వంక తలెత్తి చూడకుండా కదిలి వెళ్ళిపోయింది.

* * *

పట్టెమంచం కోడుకు తలబాదుకుంటూ కుప్పలా కూలిపోయింది గోవింద. నిర్వికారంగా భార్యవైపు చూశాడు భవానీశంకరం. హృదయ విదారకంగా యేడుస్తున్న గోవింద దుఃఖం తొలూకు తరంగాలు అతని మెదడుని దొలిచివేస్తూంటే మెల్లగా కదిలి మంచందిగి భార్య వీపుమీద చేయివేసి ఆప్యాయంగా నిమిరాడు. గోవింద తలెత్తి అన్నది: 'నన్ను దోషిగా నిలబెట్టారు అందరూ యేకం అయి. నేను చేసుకున్నపాపం యేమిటి? రెండోరోజు ఈ విషయాన్ని మావగారూ, అత్తగారూ విని ఆమోదించిన విషయాన్ని సంధ్యకి చెప్పలేదేమి? 'సంధ్య యీ యింట్లో వొక మనిషని, ఆవిడ అనుమతి కూడా వుండాలనీ మీకు తోచలేదా? యెందుకిలా చేశారు? పిల్లలపైకి వ్యామోహం మిమ్మల్ని యుక్తా యుక్తాల్ని ఆలోచించకుండా చేసిందా? నేను యింటికి వస్తున్నట్లు తెలీదా? తెలిసినా యింట్లో అందరూ కొత్తదనంకోసం ప్రవర్తించేరా? చెప్పండి? యెందుకిలా చేశారు? నాచేత అబద్ధంకూడా ఆడించేరు ఆవిడకి పిల్లలు పుట్టే అవకాశం వుందని నాచేత అందంగా పలికించేరు...నేనేం చేశాను?'

భవానీశంకరం నెమ్మదిగా అన్నాడు: 'చాటుగా, మాటుగా డాక్టర్లందరికీ చూపించేను దుర్గని. పెరటిచెట్టు మందుకు పనికిరాదనే మూఢనమ్మకాన్ని నేనూ విశ్వసించేను. అందుకే నీచేత ఆపరేషన్ చేయించాను. ఫలితం లేదని చెప్పావు. ఆ విషయం నాకు మునుపే తెలుసును. నీతో యేవిషయమూ దాచి చెప్పలేదు. నా పరిస్థితుల్ని యింటి వాతావరణాన్నీ నీకు తు. చ. తప్పకుండా వెల్లడి చేశేను. అన్నింటికి వొప్పుకున్నావు'

'మీరు అంతగాఢంగా ప్రేమించిన యిల్లాల్ని' కాదనేందుకు మనసెలావొప్పింది? పేద యింట్లోపుట్టి స్కాలర్‌షిప్పులతో యింత చదువు చదివి పైకి వచ్చేనని నా తెలివితేటల్ని మెచ్చుకుని మీరు చూపిం



చివరకేమైనా యిదంతా? తల్లిదండ్రులూ, తోబుట్టినవాళ్ళూ లేకపోయినా భగవంతుడు నా మనసులో దాక్షిణ్యాన్నే చూపించలేదని యెంత అపోహ కల్పించేరు. ముందే యీ విషయాన్ని చెప్పేస్తే నన్నాయి. మీరు నన్ను ఆదరిస్తున్నారనీ, అవసరాల్లో ఆదుకుంటున్నారనీ మీకన్నిటికీ అర్థాన్ని గ్రహించానుకుని యెంత తప్పిదం చేసేను?'

'యిది యీనాటి బాధకాదు గోవిందా? యింట్లో నాన్నగారూ, అమ్మా చూసే చూపులు బాకుల్లా గుచ్చుకుంటున్నాయి. నాతో పెళ్ళైన అందరికీ పిల్లలున్నారు. వాళ్ళయిళ్ళకు వెళ్ళినప్పుడు యీ విషయాన్ని మరిచిపోలేక పోయేవాడిని. లక్షల ఆస్తికి వారసుడే లేకపోయాడని మానవ మాత్రుడినైన నాకు అనిపించక పోలేదు.'

గోవింద నిట్టూర్చింది: 'నాకు మాత్రం పుడతారని నమ్మకం యేముంది? కాని...'

'గోవిందా' భవానీశంకరం బాధగా అన్నాడు: నువ్వు చిత్రవధ చేయాలనుకుంటున్నావా? ఈ విషయాన్ని విపులంగా దుర్గకి రాయకుండా వుండను. నా దుర్గ మానవాతీతురాలు. నన్ను క్షమిస్తుంది. నేనీ విషయాల్ని ముందే చెప్పాలనుకున్నాను. మామగారు రావడం జరిగింది. తీసుకు వెళ్ళిపోయాంటే చెప్పేందుకే అవకాశం లేకపోయింది. యిప్పుడే రాస్తాను నేను,' భవానీశంకరం కదలివెళ్ళి లెటర్ పాడ్ ముందు కూర్చున్నాడు.

గోవింద మనసు చీలికలై పోయింది. పేదయింట్లో పుట్టి దయార్ద్ర హృదయుల సంరక్షణలో పెరిగి ఎం. బి. బి. యస్. ఫస్ట్ యియర్ వరకూ సాగించిన చదువుని గుర్తుకు తెచ్చుకుంటూ వుంటే పుట్టి నా ముందుకు వస్తోంది దుఃఖం. ఆ రోజుల్లోనే భవానీశంకరం ఫైనల్ యియర్ పూర్తిచేసి హౌస్ సర్జనుగా వచ్చేడు. ప్రొఫెసర్ మన్మోహన్ ద్వారా తన స్థితిగతులు విని ఆదుకున్నాడు. అతను యిన్నేళ్ళకి కోరిన కోరికని యెలా "కా"దని గలిగిందో తనకే అర్థంకావడం లేదు. ఆలోచించి తేరుకుని అన్నది: "మీరెంత ఆవేశంగా మాట్లాడుతున్నారు? అవివేకం క్షమించి మీకు జవాబు రాస్తారనే

అడకత్తెరలో మనిషి

అనుకుంటున్నారా? మనమధ్య జరిగిన విషయాలు యెవరికి తెలుస్తాయి? నింద నామీద వున్నందుకు కాదు నాబాధ. అక్కయ్యకి తెలుపానని చెప్పకుండా మీరు చేసిన పని యెంతటిది?'

భవానీ శంకరం మాట్లాడలేదు. కలం తీసుకుని కాగితంమీద గీస్తూండిపోయాడు.

* * *

అవధానిగారు కూతురు చూపించిన పుత్తరాన్ని చూసి భగ్గున మండిపోయారు. రంకెలు వేశారు. గొంతు చించుకొన్నారు. నోటికివచ్చిన దుర్భాషలాడారు. వంశ గౌరవాన్ని మంటగలిపిన భవానీ ప్రసాద్ పౌరుషాన్ని దెప్పి పొడిచేరు. కీర్తి ప్రతిష్ఠల్ని గంగలో కలిపే విధంగా అన్నారు. కూతురి సమక్షంలో అల్లుడుచేసిన ఘనకార్యాన్ని చిలవలు పలవలుగా అల్లి సామాన్యుడి వేదన వెళ్ళడి చేశారు. పరువునష్టం దావా వేస్తాననీ, మనోవర్తికి తగవు లాడుతాననీ అన్నారు యిన్ని మాటలూ, వాగ్రణి జరిగేక అలసిపోయారు. అల్లుడు చేసిన పని కళ్ళయెదుట వికటాట్టహాసం చేస్తూంటే కన్నీరు మున్నీరుగా పసిపిల్లాడి కన్నా అధ్వాన్నపు స్థితిలో మొహాన కండువా అడ్డం వేసుకుని బావురుమంటూ విలవిల్లాడి పోయారు.

దుర్గ అన్నీ విన్నది. తండ్రి దుఃఖాన్ని చూస్తూ, అతని సంభాషణలు వింటూ నిర్లిప్తంగా వూరుకుంది. భర్త అంతటి పని చేస్తాడనేది కలో నిజమో అర్థంలేని మిథ్యావస్థలో శూన్యంలోకి చూస్తూండిపోయింది వెర్రిదానిలా. పదే పదే అతను రాసిన పుత్తరాన్ని చదువుకుంటూ నాలుగు గోడలమధ్య తనను తాను బిగించుకుంది. సంధ్యరాసిన పుత్తరం పక్క పక్కనే వుంచుకుని అన్నాచెల్లెళ్ళ అనురాగాన్ని పోల్చిచూసుకోసాగింది.

ప్రియమైన దుర్గకి,

సౌభాగ్యవతిగా ఆశీర్వదించి వ్రాయడం. ఈ విషయాన్నెలా ప్రారంభించాలో అర్థం కావడంలేదు. నీకు తెలియనివి కావు ఈ పరిస్థితులు. యింత ఆస్తిని యెవరిపరం చేయమని, 'నాన్నా' అని పిలిచే ఆ పిలుపుకి ఈ జన్మకే నోచుకోలేదనే బాధ నీ కర్థం కాదు. నువ్వు నా కేవిధంగానూ అసంతృప్తిని యివ్వాలనుకోలేదు. నువ్వు నాకు కావాలి. నీ సమక్షంలో యింత అఘాయిత్యాన్ని చేస్తున్నాననుకుని వుండవు. యిటువంటి గూడులో చిక్కుకుని నేను గోవిందని పిల్లలకోసమే పెళ్ళి చేసుకున్నాను. నీ మీద వున్న ప్రేమ హరించిపోయిందనీ, ఆ వేడిలో నే నేదో వ్యామోహంలో పడి గోవిందని చేసుకున్నాననీ అనుకోకు. నువ్వు బయలుదేరిరా. నీ కోసం నీ యింటి ద్వారాలు తెరిచే వుంటాయి. చిన్ననాటి చెలిమితో కట్టుకున్న బంధాలతో నిన్ను దూరం చేసుకోలేని స్థితిలో అభాగ్యుడు యెదురు చూస్తున్నాడని మరిచిపోకు. నన్ను క్షమించు. ఈ మాట అడగడం మంగళం. కానీ...నీ బాధని కూడా అర్థం చేసుకోగల అదృష్ట దౌర్భాగ్యుడిని.

నీ వాడు

— భవానీశంకరం.

దీర్ఘంగా నిట్టూర్చిన వెనువెంట దుర్గని దుఃఖం ఆవహించుకుని గిరటాల్లోకి తోసేసింది. తలగడలో తలదూర్చి బావురుమంది. సంధ్య రాసిన పుత్తరంలో మాటలు పేదగా వోదారుస్తున్నాయి.

వదినా,

నమస్కరించి, పాపిష్టి చేతులతో యీ పుత్తరం రాసేందుకే బ్రతికి వున్నానని పిస్తోంది. అన్నయ్య తడిగుడ్డతో నా గొంతుకు వురివేశాడు. గోవిందని యెలా తీసుకువచ్చాడు? యింట్లో చేర్చి చివరికి యీ యింటి సర్వాధికారాలూ యిచ్చేసి నా పట్ల తీరని అన్యాయం చేశాడు. పెద్దలు కదా అమ్మా నాన్నా...చూస్తూ యెలా వూరుకున్నారు. డబ్బుతో మనుష్యుల్ని కొనుక్కునే స్థితి వచ్చిందని పిస్తోంది. నేను వున్నాను వదినా. నాన్నగారు నా పేర రాసిన ఆస్తి భాగంతో మనం బ్రతికే పోము. అన్నయ్యమీద కక్ష సాధించి మిమ్మల్ని నేను ఆదుకుంటాను. [illegible] పూరెలో నాకు రాసిన ఆ పెద్దమేడ మన జీవితాన్ని కడతేర్చకపోదు. మీరు విచారించకండి వదినా...నా కంఠంలో ప్రాణం వుండగా మిమ్మల్ని అనాథని చేయను. యెవ్వ యేమి సాధించగలరు? నా దగ్గరకు రండి.

మీ

— సంధ్య.

సంధ్యరాసిన వుత్తరం పదే పదే కదులు తూంటే, 'అనాథ' అన్నమాటలు చెవిలో రింగుమంటూంటే భోరు మన్నది దుర్గ.

* * *

నెలా రెండునెలలు గడిచేసరకి దుర్గ మామూలు మనిషైంది. తనను తాను పరిశీలనగా చూసుకుని విస్తుపోయింది. తెల్లారా స్నానంచేసి దేవుడి పూజామందిరం ముందు మోకరిల్లి దైవం ముందు తను చేసిన నేరాన్ని ప్రశ్నిస్తోంది. గంటల తరబడి పూజగదిలో దైవ సాన్నిధ్యంలో చేయని తప్పుకి శిక్షని అనుభవించేందుకు బలీయమైన కారణాన్ని కనుక్కునే దానిలా కూర్చుండిపోతుంది. తల్లితండ్రుల పిలుపు విని తేరుకుని బయటికి వచ్చి అప్పుడు యధాస్థితికి వస్తుంది.

'అమ్మా' అవధానిగారు గది ద్వారం దగ్గర నిలుచుండి పిలిచారు జంద్యం వడుకుతూ.

తండ్రి పిలుపువిని బయటికి వచ్చింది దుర్గ? యేడ్చిన కళ్ళు మధుపాత్రల్ని ధిక్కరిస్తున్నాయి. పిరుదలు దాటిన వెంట్రుకలు అలనాటి సీతమ్మవారి కష్టాల్ని గుర్తుకు తెస్తున్నాయి. కొసల నించి రాలుతున్న నీటి చుక్కలు దుర్గ కష్టానికి భారంతో క్రుంగిపోయే భూదేవిని చల్లబరుస్తున్నాయి అనుకుంటున్నారు అవధానిగారు, కన్నకడుపుకోతని భరించలేక ఆయన కంఠంలో గరళంలాంటి బాధ పేరుకుపోయింది.

'పోనీ అతడు రమ్మనిరాశాడు నువ్వు వెళ్ళి చూడకూడదా తల్లీ' ఆయన పెదాలు కంపిస్తున్నాయి.

తండ్రివైపు కళ్ళురెండూ పైకెత్తి క్షణం నిశితంగా పరిశీలించింది. నేను... నన్ను మళ్ళీ ఆ యింటికి వెళ్ళమంటున్నారా నాన్నగారూ. మీ బిడ్డని నేను. అభిజాత్యం చంపుకుని డబ్బుకోసం కక్కుర్తిపడిన మనిషిలా దేబిరిస్తూ ఆ వాకిటిముందు నిలుచో మంటున్నారా నన్ను, జరిగింది కల అనుకుంటే మరో పదేళ్ళలో వృద్ధాప్యం రాదంటారా నాన్నా. అమ్మవుంది, కడుపులో దాచుకుందుకి. మీరు చల్లగా వుండగా నాకేం లోటునాన్నా?'

'లోటు,' విషాదంగా నవ్వారు ఆయన: 'ఈ లోటు ఇంకా జన్మకి పూడ్చగలిగేదేనా

తల్లి. గౌరవ ప్రతిష్ఠలతో మెడ్రాసుని వూపేస్తున్న కుటుంబంలో పెద్దమనిషి జడ్జీగారే స్వయంగా మనింటికివచ్చి 'మీ బిడ్డని యిస్తారా?', అన్నందుకు మురిసి పోయేను. ముక్కూ పచ్చారని నీ బ్రతుకు యింత భగ్నంచేస్తా ననుకోలేదు. ఆడదానికి భర్త నీడలోనే గౌరవ ప్రపత్తులుంటాయి. యీ కాలంలో యెంతమంది లేరు. యిలా వంచనచేసి రెండేసి పెళ్ళిళ్ళు చేసుకున్న మనుషులు. ఆ యింటి సర్వాధికారాలూ నీకు వున్నాయని అతనే రాశాడు కదా వెళ్ళు దుర్గా.'

'నాన్నగారూ!,' దుర్గ ఆశ్చర్యంగా తండ్రి మొహంలోకి చూసింది. 'మీరు... మీకు బరువైపోయేనా నాన్నా? నేను ఒక్కదాన్ని...ఆయన హృదయం రెండు ముక్కలైంది. ప్రేమ చివికి పోయింది. అది యెన్నైనా ముక్కలై పోవచ్చును. నిష్కల్మషంగా, నిండు హృదయంతో పవిత్రంగా అర్పితం అయేరు వారు. ఆ జ్ఞాపకాలు చాలు నాన్నగారూ ... నేను వెళ్ళి సాధించేది యేమీ లేదనిపిస్తోంది. పాపం ఆ పిల్ల ... దుర్గకళ్ళు చెమ్మగిల్లాయి: 'ఆయన్ని నమ్ముకుని వచ్చింది. ఆయన

అతకత్తెరలో మనిషి

చెప్పినట్లు చేసింది. నేనువెళ్ళి కుటుంబాన్ని నవ్వులపాలుచేసి ఆ పిల్ల బ్రతుకు బజారున పడేసి పొందే లాభం లేదు నాన్నగారూ. నాకే వో చెల్లెలుండి ఆయన్ని వలచి పెళ్ళి చేసుకుంటే యేం చేసేదాన్ని? నెత్తీ నోరూ బాదుకునేదాన్ని. అలసిపోయే వరకూ యేడ్చేదాన్ని. ఆ డబ్బుమీద నాకంత దురాశలేదు నాన్నగారూ. పోనివ్వండి...నేను వెళ్ళలేను అక్కడికి. అయినా,' దుర్గ తలెత్తేసరికి తల్లి సర్వమంగళ గుమ్మంలో నిలబడివుంది.

గోచీపోసిన కట్టుతో నుదుట నిండైన కుంకుమతో లక్ష్మీదేవిలా నిలుచుని భర్త వైపు చూస్తూ అన్నది: 'యిప్పుడు, దుర్గ వెళ్ళినా ఆదరణలు లభిస్తాయనుకుంటున్నారా మీ పిచ్చిగాని?'

'ఆదేమీ? అతనే వ్రాశాడు స్వయంగా'

'అది వేరు. యిప్పుడు దుర్గ పక్కా మనిషికాదు. దాన్ని అతను శంకించవచ్చును'.

'నిజంగా', అవధానిగారు దిమ్మెర పోయారు ఆశ్చర్యంతో.

'అవును. విధి చిత్రంగా ఆటాడిస్తోంది. అతను తొందరపడ్డారు. అన్నగారైనా కల్పించుకోలేక పోయా రెందుకో అదే నా బాధ.'

'వీళ్ళంతా యేదో గూడుపుఠాణీ జరిపారు. ఇందులో సూత్రధారుడు కేవలం నీ అల్లుడే కాదు మంగళా. అంతా యేకం అయి అమ్మాయి గొంతుకోశారు'. ఆయన గొంతు క్రమంగా బొంగురుపోయిన అందుకుంటూంటే సర్వమంగళ అర్థం చేసుకుంది. రక్తపు పోటున్న ఆయన్ని రెచ్చగొట్టడంలో తన తెలివితక్కువ తనానికి వాపోయింది మనసులోనే. పైకి నెమ్మదిగా అన్నది: చూశేరా? నా మతిమరుపు. భోజనం వడ్డించి పిలిచేందుకు వచ్చినదాన్ని నేను. విస్తట్లో పదార్థాలు, చల్లబడి పోయాయో యేమో. త్వరగా కాళ్ళు కడుక్కుని రండి,' అవకాశం యివ్వకుండా వంటయింటి వైపు నిష్క్రమించింది సర్వమంగళ. యెనిమిది గంటలకు ఠంచనుగా పీట వాల్చుకునే అవధానిగారికి నల్లమందు అలవాటు మరే యితర విషయాలమీద, వొత్తిడి చేయదు. ఆయన వెంటనే ఆ విషయం మరిచిపోయిన వారిలా భార్యవెనకే లోపలికి వెళ్ళేరు.

గదిలోకి వెళ్ళి దేవుడిముందు మోకరిల్లి కన్నీరు కారుస్తూండి పోయింది. తలెత్తి దైవంవైపుచూస్తూ వెర్రిదానిలా పదే పదే ప్రశ్నవేస్తోంది: 'యిప్పుడా నా కోరిక తీర్చేవు? యిదేం న్యాయం. యిన్నేళ్ళూ యేం చేశావయ్యా. ఆయన ఈ విషయాన్ని నమ్మతారా? ఆయనకి దూరంఅయి జీవితాంతం యిలా గడపవలసిందేనా నేను ... నేను పరుండవలసిన ఆ మంచంమీద గోవింద చేరింది. యెంతటి రంపపుకోత యిది? యే జన్మలో యెవర్ని విడదీసి ఈ జన్మలో వేరయ్యాను? అంతగా ప్రేమించి ప్రాణం అర్పించిన మనిషేనా యివాళ్టిరోజున మరో ముద్దరాలి బిగికౌగిలిలో గాఢనిద్రలో మునిగి పోయేందుకు మనసెలా వొప్పుకొంటోంది వారికి?' కన్నీరు కరిగిపోయేవరకూ దైవం ముందు నిలబడి ప్రశ్నలు వేయడమే దుర్గ పని. అప్పుడప్పుడు లీలగా సంధ్య గుర్తుకు రాగానే తన అత్తవారింట ఆదరించే అపురూపమైన మనిషికి జోహార్లర్పిస్తూంటుంది. (ఇంకా ఉంది)

డాక్టరు కబుర్లు

చిన్న పిల్లల బట్టలు

చిన్నపిల్లలు అంత జాగ్రత్తగా ఉండరు కాబట్టి వారి లాగూలు, చొక్కాలు తడిసిపోతూఉంటాయి!



ఈ తడిలో అమోనియా ఉంటుంది. అమోనియా తాలూకు వస్తువులు గుడ్డలో ఉండిపోతే పిల్లల సున్నితమయిన చర్మానికి చిరాకుగా ఉండవచ్చు. అందుచేత బట్టనుంచి అమోనియా పూర్తిగా తొలగాలంటే అమ్లపదార్థంకల నీటితో తడిపి ఆరివెయ్యాలి.

పాశ్చాత్యదేశాలలో వెనిగార్ కొంచెం కలిపిన నీరు వాడుతారు. ఇక్కడ అటువంటి అమ్లపదార్థం ఏదయినా వాడవచ్చు. దీనివల్ల పసిబిడ్డలకి ఎంతో చికాకు తప్పవచ్చు కూడా!

హెచ్. ఎల్. హార్విసన్

(కాపీరయిటు)



త్రికరణశుద్ధి మనకెంతో ముఖ్యం. అంటే — మన మనస్సు పరిశుద్ధంగా ఉండాలనీ, మాట మనస్సువలెనే పవిత్రమై ఉండాలనీ, మనం చేసేకర్మకూడా అవిధంగానే ఉండాలనీ అనుభవజ్ఞులయిన పెద్దలు చెప్పుదురు. కొందరికి మనస్సు మెత్తనై పరిశుద్ధమై యుండవచ్చును; కాని మాటలో కొంత కాఠిన్యం కనబడవచ్చును. అట్టివారి స్వభావం తెలిస్తేనేగాని వారి మీద ఎవరికీ గౌరవభావం కలగదు.

మాటలో పరిశుద్ధి ఉన్నట్లయితే మనస్సు పరిశుద్ధంగా ఉంటుంది. అసలు మనస్సు పరిశుద్ధంగా లేకపోతే మాటలో పరిశుద్ధి ఏర్పడదు. వాక్పరిశుద్ధివుంటే చేసేకర్మకూడా పరిశుద్ధంగానే ఉంటుంది. కొందరు ముఖప్రీతిమాటలు ఆడినంత మాత్రాన ఆమాటలు పరిశుద్ధమైనవని అనుకోకూడదు. దాని యాథార్థ్యం క్రియ వల్లనే తేటపడుతుంది. ఈవిధంగా మనోవాక్కర్మలకు పరస్పర సంబంధంవుంది. మధ్యను మణిపూసవలె వాక్కుఉండి కార్యకలాపాన్ని నడుపుతూ వుంటుంది.

వాక్కు పరిశుద్ధంగా వున్నప్పుడు, అట్టి ఉత్తముడు ఏమిపలికినా అది తప్పక నెరవేరుతుంది. తపశ్శక్తికల మహామునుల వాక్యాలు ఫలించడానికి కారణం వారి త్రికరణశుద్ధియే! మహామునులయినా సరే, వారిశాపం ధర్మాన్ని అతిక్రమించకుండా వుంటే తప్పక ఫలిస్తుంది. లేనిపక్షంలో ఎదురుతిరగనూ వచ్చును. దూర్వాసుడు మొదలైన మహామునుల శాపం ధర్మయుక్తమై ఉన్నప్పుడు ఫలించడమూ, అధర్మంగా ఉన్నప్పుడు ఫలించక అపాయాన్ని కలిగించడమూ మనం వింటున్నాము.


ఋషుల మాదిరిగానే పరిశుద్ధ వాక్కులైన కవుల మాటప్రకారం- జరగడమూ, శపించడంలోనూ, తిరిగి అనుగ్రహించడంలోనూ కూడా వారికి సామర్థ్యం ఉండడమూ ప్రసిద్ధం. 'కవి ఋషివంటి వాడే! కవి ఋషియే అనికూడా చెప్పవచ్చు. 'నానృషిః కురుతే కావ్యం' అనే నానుడినిబట్టి ఋషి కానివాడు కావ్యం రాయలేడని తెలుస్తున్నది. అందువల్లనే ఋషులకుండే శక్తిసామర్థ్యాలు వారికీ ఉండగలవు. 'కవిః క్రాంత దర్శీ' లనే ప్రసిద్ధిఉన్నది.

మహర్షుల వలెనే భవిష్యత్తును గురించి చెప్పగల కవులు పూర్వం ఎందరో ఉండేవారు. శాపానుగ్రహ సామర్థ్యంగల కవులలో మహాకవి కాళిదాసు, శ్రీహర్షుడు మున్నగు సంస్కృతకవులూ, వేములవాడ భీమకవి, శ్రీనాథుడు, అడిదం సూరకవి మొదలైనవారూ ప్రసిద్ధులు. బమ్మెరపోత నామాత్యుడు అపార పాండిత్యాన్ని సంపాదించి భాగవతాన్ని రచింపగలిగాడు. పిల్లలమర్రి పినవీరభద్రుడు సరస్వతీదేవిని కైవసం చేసుకున్నాడు. ఈ కవులందరికీ సంబంధించిన గాథలు తెలుగువారి కందరికీ సుపరిచితాలే!

ఇట్టి శక్తి ఉన్నప్పటికీ కవులు దారిద్ర్యాన్నే అనుభవించారు. పోతన మొదలైనవారు తొలుతనుండీ దారిద్ర్యాన్నే అనుభవించారు. పొలందున్నుకునో, యితరులను యాచించియో కాలం గడిపేవారు. శ్రీనాథుని వంటివారు ఆదిలో రాజభోగాలు అనుభవించినా, అంతంలో ఎంతో దయనీయ స్థితికి వచ్చారు. తాము పలికిన ప్రకారం జరుపుకునే శక్తికలవారు ఈ విధంగా దారిద్ర్యాన్ని ఎందుకు అనుభవించవలసి వచ్చింది? అనే సందేహం కలగవచ్చు.

స్వార్థానికి ఉపయోగించుకోకుండా వున్నప్పుడే వాక్కు ఫలిస్తుంది. ఏమాత్రం స్వార్థబుద్ధివున్నా, ఎంత పవిత్రమైన వాక్కుకూడా పనిచెయ్యదు. అందువల్లనే కవులు దారిద్ర్యాన్ని అనుభవించడానికైనా సిద్ధపడ్డారుగాని, స్వార్థానికి తమ శక్తిని ఉపయోగించలేదు. ఈ విషయంలో తేలుమంత్రం, పాము మంత్రం మొదలైన మంత్రాలు వేసేవారిని మనం గమనించవచ్చు. వారు ప్రతిఫలాపేక్ష లేకుండా మంత్రం వేస్తారు. ఏమాత్రం అపేక్ష వున్నా వారి మంత్రం ఫలించదు.

ధర్మయుక్తమూ, స్వార్థరహితమూ అయిన పరిశుద్ధవాక్కు తప్పకుండా ఫలించగలదనే మనవారి విశ్వాసం.





సుగుణ

గుడిపాటి వెంకటేశ్వరరావు

■ 'మాష్టారూ...ఏమిటిది!'

తోటి ఉపాధ్యాయులు ఆనందంగారి పిలుపుతో ఈ లోకంలో పడ్డాను. అప్పుడు గాని తెలియలేదు—నేను క్లాసులో పిల్లల ముందు కూర్చొని ఏడుస్తున్నట్లు. ఒక రెక్క వూడిన చెక్కకుర్చీమీదనుంచి ఉత్తరీయాన్ని తీసుకొని కళ్ళద్దుకొని లేచి నిలబడ్డాను. ఏభైమంది ఒకటో క్లాసు పసివాళ్ళు నావైపే చూస్తున్నారు. మాష్టారు ఏడవటమంటే బహుశా వాళ్ళకు చాలా విచిత్రంగా కన్పించొచ్చు. మాష్టారు ఏడిపించటమేగాని ఏడవరని వాళ్ళభిప్రాయం!

నా క్లాసుకూడా ఆనందంగారి కప్పగించి స్కూలునుంచి బయలుదేరాను. దుఃఖంతో గొంతింకా పూడుకు పోతోంది. ఏదో పెన్నిధిని పోగొట్టుకున్నంత బాధ. ఎవరో ఆత్మీయుల్ని దూరంగా విసిరేసినంత పశ్చాత్తాపం! ఏదో సున్నిత హృదయాన్ని వ్రక్కలు చేసిన భయంకర భావన!' హృదయంలోని ఆవేదన కుబుసం విడిచిన త్రాచులా వుండుండి బుసకొడుతోంది.

సాయంత్రం మూడయింది. ఇప్పుడిప్పుడే వేసవి ఎండలు ముదురుతున్నాయి. వీధ

మ్నాను నడుస్తున్నాను. భారంగా పడు తున్నాయి అడుగులు. త్వరగా నడవాలి. బస్సుకు టైమ్ కూడా కావటంలేదు.

నేను అద్దెకుంటున్న వెంకటేశంటి తాళంతీశాను. బట్టలు చేతిసంచిలో కుక్కాను. పెట్టెలో మిగిలిన డబ్బుతీసి పర్సులో పెట్టుకున్నాను: గదికి తాళంవేసి బయటికి నడిచాను. సమయానికి నా భార్య కూడాలేదు. వాళ్ళమ్మకు వంట్లో బాగుండ లేదని చూడటానికి వెళ్ళింది.

ప్రక్కవాటాలో వుంటున్న ఇంటి యజమాని కొడుకు రాము ఎదురయ్యాడు;

'చూడు రామూ ... నేను వూరెళు తున్నాను. రెండురోజులు పట్టొచ్చు. కాస్త మాయింటివేపుకూడా చూస్తూవుండండి...' అన్నాను.

'అలాగే మాస్టారూ...' అన్నాడు రాము.

నాలుగ్గంటల బస్సు అందుకోనేందుకు గబగబా నడిచాను. రేపుదయానికిగాని గమ్యం చేరలేను. మధ్యలో మరోచోట బస్సుమారాలి. ఆమె ఎలావుందో! చివరి చూపైనా లభిస్తుందో లేదో!

ఊరు బయట కంకర రోడ్డుమీదికి చేరుకున్నాను. ఒకబడ్డీకొట్టు ప్రక్కన బండిమీద చతికిలపడ్డాను. సోడా కొట్టించుకు త్రాగి దూరంగా రోడ్డుమీదికి పార జూచాను. దట్టంగా రేగిన దుమ్ము ముసుగులో పరుగెడుతున్న బస్సు కన్పించింది. సరిగ్గా సమయానికి కొచ్చానన్న మాట!

బస్సువచ్చి ఆగింది. మరేమంత రద్దీగా లేదు. ఎక్కికూర్చున్నాను. వేడికి శరీరం కుతకుత ఉడుకుతోంది. దానికితోడు ముందుసీటాయన చుట్టపొగను పొగ బండిలా గుప్పుగుప్పున వదుల్తున్నాడు. నాకు ఊపిరాడటంలేదు.

బస్సు కదలటంతో కాస్త ప్రాణం కుదుటపడింది. మనస్సు మళ్ళా ఆమె మీదికి పోయింది...

పదేళ్ళనాడు పరిచయమైంది సుగుణ. ఆమె పనిచేస్తున్న స్కూలుకు క్రొత్తగా బదిలీఅయ్యింది నాకు. ప్రధానోపాధ్యాయులు కాక మేమిద్దరమే ఉపాధ్యాయులం. ఆ మారుమూల గ్రామంలో నాకు ఆసరా అయింది సుగుణ.

ఆపూటకు భోజనమెలాగా అన్నది పెద్ద సమస్య అయింది నాకు. పిల్లల్ని విచారిస్తే డబ్బులుతీసుకు భోజనం పెట్టే వారెవరూలేరని తెలిసింది. చిన్నహోటలు లాంటిదేమీ లేదు. కాఫీకూడా దొరకదు! పిల్లలకు పాఠం చెప్పటంమాని ఆ విషయమే ఆలోచిస్తున్నాను! మరీ ఇలాంటి వూళ్ళో పనిచేయవలసి వస్తుందనుకోలేదు!

బడిగంట గణగణ మ్రోగింది. పిల్లలు బిలబిలాబయట కురుకుతున్నారు. నేనలాగే చూస్తూ కూర్చుండిపోయాను. కడుపులో ఆకలి మంటుతోంది. ఆకలితీరే మార్గం లేదని తెలియబట్టేమో మరికాస్త విజృంభిస్తోంది ఆకలి!

చూస్తుండగానే స్కూలు ఖాళీ అయి పోయింది. బల్లలు తెల్లబోయి చూస్తున్నాయి. హెడ్‌మాష్టరు పిలిచి స్కూలు తాళమిచ్చాడు. నా మకాము స్కూల్లోనేనని తెలుసుకుని. అలాగే కుర్చీలో కూలబడి జరగవలసినదాన్ని గురించి ఆలోచిస్తున్నాను. పోనీ ఈ పూటకు ఎలాగో ఓపికపట్టవచ్చు. కాని రాత్రికి ఎలాగ!

ఏమైనా ఇక్కడ కూర్చుని యోచిస్తే ప్రయోజనం లేదనిపించింది. కాస్త అటు ఏకోమటింటికోపోయి విచారిస్తే ఏదో పరిష్కారం దొరక్కపోదు. పిల్లలు చెప్పింది ఎంతవరకు నిజమో కూడా తెలుసుకోవచ్చు. కాస్త వూరు చూచినట్లుకూడా వుంటుంది.

కుర్చీలోంచి లేచి నిలబడ్డాను. ఎదురుగా ఆమె!

'పదండి మాష్టారూ...' అంది సుగుణ.

స్కూలుకు తాళం బిగించి ఇరువురమూ బయటపడ్డాము. ఆమెతో ఏమి మాట్లాడాలో ఎలా మాట్లాడాలో నాకేమీ తెలియని పరిస్థితి. ఉన్న పరిచయం అతిస్వల్పం. కొద్ది నిమిషాలు మౌనంగా నడిచాము.

'మీకు నాలుగురోజులు క్రొత్తగా వుంటుంది మాష్టారూ' అంది సుగుణ.

'అవును' అన్నాను ముక్తసరిగా.

'ఇదే మాష్టారూ మా ఇల్లు' అంది ఒకపూరింటి తలుపుతీస్తూ.

'మరి నేను వస్తానండి ... మధ్యాహ్నం స్కూల్లో కలుద్దాము...' అంటూ రెండడుగులు వేశాను.

'ఉండండి మాష్టారూ...' అందామె. వెనుతిరిగి చూచాను ప్రశ్నార్థకంగా.

'రండి... [illegible] గాని...'

సభ్యతకోసం వెనుతిరిగాను పూరిల్లయినా వున్న కాస్త సామానూ చక్కగా అమర్చుకొంది సుగుణ. నులకమంచంవాల్చి దుప్పటి పరిచి కూర్చోమంది. ఇంటివసారాలకు వ్రేలాడగట్టిన ఉయ్యాలమంచం గాలికి నెమ్మదిగా కదులుతోంది. చూస్తుండగానే ప్రక్కింటినుంచి షుమారు సంవత్సరం వయస్సున్న బాబును తీసుకొచ్చి—'మాబాబు మాస్టారూ' అంది నిద్రపోతున్న బాబును ఉయ్యాలమంచంలో పడుకోబెట్టింది.

'భోజనానికి లేవండి మాస్టారూ' అంది సుగుణ. నాకిది ఎదురుచూడని సమస్య.

'క్షమించండి' అన్నాను ఏమనాలో తెలియక.

'క్షమించవలసింది మీరు. ఉదయం మీరు స్కూల్లో జాయినయినప్పుడే చెప్పి వుండవలసింది. నేనే మరచాను.'

'అదికాదండీ...'

'ఫరవాలేదు మాష్టారూ... ఇంత చిన్న విషయాన్ని మరీ అంతపెద్ద సమస్య చేయకూడదు...లేవండిమరి...'

ఆమె మాటలు నన్ను నిరుత్తరుణ్ణి చేసాయి. ఆమె ప్రవర్తనలో, ఆలోచనలో సంభాషణలో ఏదో ప్రత్యేకతవుంది. ఏదో ప్రగతిభావం నివురుగప్పిన నిప్పులా ద్యోతకమవుతోంది. మంత్రముగ్ధుడిలా లేచి నిలబడ్డాను.

భోజనం ముగించిన నాకు టవల్ అందించి తను భోంచేసేందుకు ఆమె వంటగదిలోకి వెళ్ళింది. మంచంమీద నడుం వాల్చి ఆలోచనలో పడ్డాను. త్వరగా ఏదో చిన్న ఇల్లు చూచుకొని అమ్మను తీసుకురావాలి. అంతవరకు పేయింగ్‌గెస్ట్‌గా ఎక్కడైనా భోజనానికి ఏర్పాటు చేసుకోవాలి. సాయంత్రం స్కూలు వదలగానే ముందావిషయం చూడాలి.

ఉయ్యాలలోని బాబు లేచినట్లున్నాడు. ఏడుపు ప్రారంభించాడు. లేచి నెమ్మదిగా వూపాను. అయినా ఏడుస్తూనే వున్నాడు. ఉయ్యాలఆపి బాబునుతీసి ఎత్తుకున్నాను— ఆరోగ్యంగా బాగానేవున్నాడు. ఏడ్పుమాని నాముఖంలోకి చూస్తున్నాడు. పాలబుగ్గలు చిదిమి ముద్దాడాను. బోసినోరువిప్పి నవ్వటం ప్రారంభించాడు. అది కేవలం నవ్వు

కాదు. నమోన్నమహావస్త్రం!

'క్షమించాలి మాస్టారూ...మీకు పని కల్పించాను.' అంటూ ఆమె వంటగదిలోంచి బయటపడింది.

'ఫరవాలేదండీ—అమ్మాత్రం దానికే శ్రమను కుంటే, అర్ధాంతరంగా భోజనానికివచ్చి మీకు నేనిచ్చిన శ్రమనేమనాలి'

'అర్ధాంతరంగా ఏమీరాలేదు మాస్టారూ' చెప్పేవచ్చారు' అంది ఆమె సన్నగానవ్వుతూ.

'అంటే!'

'అంటే ఏముంది...ఈరోజు మీరువచ్చి జాయినవుతున్నట్లు హెడ్ మాస్టారుకి వ్రాశారుగా.'

'వ్రాస్తే...!'

'ఎందుకైనా మంచిదని మరో మనిషికి ఎక్కువ వంటచేసాను. అనుకున్నట్లు మీరు రాకుంటే రాత్రికి నేను కాస్త చల్లటి అన్నం తినాలి. అంతేగా!'

ఆమె చెబుతూంటె వినటమే నా వంతయింది.

'ఈ వూరు సంగతి నాకు తెలుసు మాస్టారూ. బంధువులైతే భోజనం సమస్య లేదనుకోండి. పై అధికారులొచ్చినా ఫరవాలేదు. పంచాయతీబోర్డు ప్రెసిడెంటో, మునసబో, లేకుంటే మరో పెద్దరైతో వాళ్లను బాగానే మేపుతారు. ఎటొచ్చీ మనలాంటి వారు వచ్చినపుడే వస్తుంది చిక్కంతాను.' బాబుకు సీసాతో పాలు పట్టేస్తూ ఆమె చెప్పుకుపోతుంది.

సుగుణ

'మీరొచ్చి ఎంతకాలమైందీ వూరు...'

'ఇంకా సంవత్సరం నిండలేదు మాస్టారూ. మొదట్లో నేనూ బాధ పడ్డాను. వచ్చిన రోజున భోజనం లేకుండానే గడిపాను. తరువాత ... తరువాత రోజులు బాగానే గడుస్తున్నాయనుకోండి...ఏమైనా మనపెద్దలు కథలు చెప్పే పూర్వకాలపు పల్లెటూళ్లు కావివి.'

బాబుకు పాలివ్వటం పూర్తిచేసి ప్రక్కింట్లో ఇచ్చి వచ్చింది సుగుణ ఇంటికి తాళం వేసి స్కూలుకు బయలు దేరాము ఇద్దరమూ. ఏవో స్కూలు కబుర్లు దొర్లాయి మాటల్లో.

* * *

అలా ప్రారంభమైన మా పరిచయం తరువాత తరువాత చాలా ఆత్మీయుల్ని చేసింది. స్వంత విషయాలు మినహాయించి అన్ని విషయాలూ మాట్లాడుకొనే వాళ్లం. స్వంత విషయాల ప్రసక్తి వస్తే మాత్రం చాకచక్యంగా ఆ ప్రసక్తి మార్చి వేసేది. అది గమనించి నేను కూడా ఆ ప్రస్తావన తెచ్చేవాడిని కాదు.

రోజులు గడుస్తున్న కొద్దీ ఆమెను గురించి అనేక సందేహాలు కలిగాయి నాకు. నేనా గ్రామం వెళ్లి ఆరునెలలైనా ఆమె భర్తనెప్పుడూ చూడలేదు. ఆయనసలు ఎక్కడుంటారో, ఏమిచేస్తారో ఎవరికీ తెలియదు. ఆమె ఆ గ్రామం వచ్చిన తరువాత బంధువులెవరూ ఆమెను చూచేందుకు రాలేదని చెప్పారు కొందరు. ఊళ్లోవాళ్లు ఆమెను గురించి రకరకాల ఊహాగానాలు ప్రారంభించారు. ఆమె భర్త చనిపోయాడని కొందరూ, కాదు వదిలేశాడని కొందరూ, గుసగుసలు ప్రారంభిస్తే మరికొందరు కాస్త ముందుకు పోయి అసలామెకు పెండ్లేకాలే దని ఎవరి ద్వారానో అక్రమ సంతానం కలిగిందని పుకారు లేవదీశారు. కాని అసలు నిజమేమిటో నిర్ధారణగా ఎవరికీ తెలియదు.


సుగుణ మెడలో మంగళసూత్రం లాంటి దేమీ వున్నట్లు నాకెప్పుడూ కన్పించలేదు. మామూలు వాయిల్ చీరలు కట్టేది. నుదుటిన బొట్టు పెట్టటం నేనెప్పుడూ చూడలేదు. మరి ఆమె నాకు చూపించిన బాబుదెవరు? ఆమెకు నా — అన్నవాళ్లెవరూ లేరా? వుంటే చూచేందుకెందుకు రారు? కనీసం తనైనా శలవల్లోనైనా ఎందుకు వెళ్లదు?

నేనా వూళ్లో వున్న మూడేళ్లలోనూ నాకా ప్రశ్నలకు సమాధానం దొరకనే లేదు. అనేక పర్యాయాలు నాలుక చివరి వరకూ వచ్చింది కాని అడుగలేక పోయాను. అడిగినా చెబుతుందనే నమ్మకం కూడా నాకు లేదు.

అప్పుడు నాకు పాతికేళ్లు. ఆమెకు ముప్ఫయి దాటి వుండొచ్చు. 'త్వరగా పెళ్లి చేసుకొని మీ అమ్మను శ్రమ తప్పించండి మాస్టారుగారూ—' అంటుండేది తరుచుగా. పల్లెటూరి బడిపంతుళ్లను చేసుకొనే అమ్మాయిలుండొద్దూ టండీ—' అంటుండేవాడిని నేను. తరువాత సంభాషణ మరోవైపుకు సాగేది.

'సుగుణ ఇంటిదగ్గరున్నంతసేపూ కనీసం పదిమంది పిల్లలన్నా ఎప్పుడూ ఆమె చుట్టూతా వుండేవాళ్లు. రాత్రుళ్లు కూడా నలుగురైదుగురు పిల్లలు ఆమె ఇంటివద్దనే పడుకొనేవారు. వాళ్లందరికీ ట్యూషన్లు చెప్పేది. కాని ఎవరిదగ్గరా పైసకూడా పుచ్చుకొనేదికాదు. ఒకసారి మాటవరుసకు అన్నానేను—

'మీరు మరీ ఇంత మంచివారైతే ఎలా గండీ...ట్యూషన్లు చెప్పినపుడు వాళ్లు సంతోషంతో ఇచ్చిన గ్రాసమో ఫలమో తీసుకుంటె తప్పేముంది.'





లింటాస్-SU.55-140 TL.

'తప్పని నేననుకోవటంలేదు మాష్టారూ! నిజానికి డబ్బుతో బాగా అవసరం కలిగిన రోజుల్లో రాత్రింబవళ్ళూ ట్యూషన్‌లు చెప్పి గోళ్ళూడగొట్టి మరీ వసూలు చేసేవాణ్ని...'

'అంటే ఇప్పుడు మీకు డబ్బు అవసరం లేదన్నమాట!'

'అంత ఆశ్చర్య పడాలిసిందేముంది మాష్టారూ... అదినిజమే. నేనొక్కడాన్ని. బాబింకా చిన్నవాడు. మా ఇద్దరికి ఎంత కావాలి! నాకొచ్చే జీతంలో ఇంకా కాస్తో కూస్తో మిగుల్తోంటే సేవింగ్స్ బాంక్‌లో పడేస్తున్నాను కూడాను.'

నా ఆశ్చర్యం ద్విగుణీకృతమైంది.

'మీబాబు భవిష్యత్తు కోసరమైనా మీరు సంపాదించవచ్చునుగదా.'

'నా భవిష్యత్తును గురించిన ఆలోచనే నాకింతమట్టుకు లేదు మాష్టారూ...! బాబు భవిష్యత్తును గురించి ఏమి ఆలోచించమంటారు!!' అంది చిన్నగా నవ్వుతూ.

'జీవితాన్ని గురించి మీరంత నిర్లిప్తత ఎందుకు అలవరచుకున్నారు ?'

'నా దృష్టిలో జీవితం ఇంద్రధనుస్సు లాంటిది మాష్టారూ! ఇంద్రధనుస్సు యదార్థమా కాదా అని ప్రశ్నిస్తే మీరేమి సమాధానం చెబుతారు? మీరు చెప్పే ఏ సమాధానాన్నీ కాదనేందుకు లేదు!! కంటితో చూస్తున్నాము గనుక మనం ఇంద్రధనుస్సు యదార్థమంటున్నాము!

సుగుణ

కాని శాస్త్రజ్ఞుడు అక్కడేమీ లేదంటున్నాడు!! అతని కంటికీ అది కన్పిస్తోంది, కాని మేధస్సు కాదని ఋజువుచేస్తోంది...'

నేను అలాగే ఆమె ముఖంలోకి చూస్తూ వింటున్నాను. ఎందుకింత గర్భితంగా మాట్లాడుతోందీమె!

'మనం త్రికాలాలనుగురించి యోచిస్తూ కూర్చుంటే లాభంలేదు మాష్టారూ... మానవులమన్న విషయాన్నీ కర్తవ్యాన్నీ మరువకుండా వుంటేచాలు. అంతకుమించి మనం చెయ్యవలసిందిగాని చెయ్యగలిగింది గాని ఏమీలేదు!'

ఎవరో ఆగంతకుడు రావటంతో ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది.

'రా మధూ...రా...' అంటూ ఆహ్వానించిం దతన్ని. షుమారు పదహారు పదిహేడు సంవత్సరాలుంటాయి. నిక్కరూ సగంచేతుల చొక్కా వేసుకున్నాడు. నన్ను చూచి లోపలి కొచ్చేందుకు కాస్త తటపటాయించాడు.

'ఫరవాలేదు...రా మధూ ... ఈ రోజు భోజనానికేమైనా ఇబ్బంది కలిగిందా...' అందామె.

'లేదండి...'

'మరి !...చెప్పు మధూ...ఫరవాలేదు'

'పరీక్ష ఫీజుకు ఇంతమట్టుకు డబ్బు దొరకలేదండీ...డేటేమో దగ్గర పడుతోంది. నాకేమో భయంగావుంది; అసలు నేను పరీక్ష కెళ్ళగలనో లేదోనని...'

ఆమె క్షణకాలం యోచించింది.

'రేపు సాయంత్రం నన్నొకసారి కలుపు మధూ...నువ్వేమీ భయపడబోకు—నేను సర్దుతానులే. బాగా చదువుకో.'

'అలాగేనండీ...' అంటూ అతను వెళ్ళిపోయాడు.

'ఇతనిపేరు మధుసూదనరావుమాష్టారు.. అంతా మధూ అంటారు. ఇదే అతని పుట్టినవూరు. కాని భుక్తిగడవక తండ్రి మిగతా పిల్లల్నీ, భార్యనీ తీసుకొని వేరే చోటికి వలసవెళ్ళారు: ఇతనిక్కడేవుండి వారాలు తింటూ ప్రక్కనూళ్ళోవున్న హైస్కూల్లో స్కూలు ఫైనల్ క్లాసు చదువుతున్నాడు. క్లాసులో అన్నిట్లోనూ ఫస్టుమార్కు లితనివే...'

'అలాగా...'

'అప్పుడప్పుడూ కొన్నిళ్ళవాళ్ళు ఏవో ఇబ్బందులుచెప్పి, ఆరోజుకు భోజనం మరెక్కడయినా చూచుకోమంటారు! అప్పటికప్పుడు ఎక్కడ చూచుకొంటాడు చెప్పండి! అంచేత మధ్యమధ్య పస్తులలోనే స్కూలుకు వెళ్ళడం అలవరచుకొన్నాడు. మనయింటికూడా వారానికోరోజు భోజనానికొస్తాడు. వేరేచోట వీలువడనప్పుడల్లా వచ్చి భోంచేస్తూ వుండమని చాలా సార్లు చెప్పాను. కాని పస్తులైనా వుంటాడుకాని రాడు. అంతటి అభిమానస్తుడు! ఎంతో తప్పనిసరి కాబట్టే ఈరోజు డబ్బుకొరకొచ్చాడు...'


ఆ తరువాత మేము చదువుకొన్నప్పటి అనుభవాలమీదికి పోయింది సంభాషణ.

* * *

ఊళ్ళో అందరికీ సుగుణ అంటే చాలా అభిమానం. ఎవరింట్లో ఏ ఆపదవచ్చినా ముందునిలబడేది సుగుణ. ఎవరింట్లో శుభకార్యం జరిగినా అన్నింటా తానై ఊపిరి సలుపని పనుల్లో లీనమయ్యేది సుగుణ!

నా పెండ్లి సందర్భంలో సుగుణ నిర్వహించిన పాత్రను నేనెప్పటికీ మరువలేను. ప్రతిపనీ ఎంతో బాధ్యతతో నైపుణ్యంతో నిర్వహించింది సుగుణ. అందుకే మా అమ్మకు సుగుణంటే తన కూతురుకన్నా మిన్న.

ఒకరోజు అర్ధరాత్రి సమయంలో మా తలుపు ఎవరో దబదబా బాదుతున్నారు.



'విగ్రదమత్తుతో నేను వెంటనే లేవలేక పోయాను నా భార్య జయ తట్టిలేపింది. కళ్ళు నులుముకుంటూవెళ్ళి తలుపు తీశాను. ఎదురుగుండా నాలుగోక్లాసు కుర్రాడు మోహన్ వున్నాడు. నన్ను చూచి 'మీరు త్వరగా రావాలి మాష్టారు' అని గిరుక్కున వెనుతిరిగాడు.

జయ అందించిన షర్టు తగిలించుకొని గుండీలు పెట్టుకుంటూనే హడావుడిగా బయటకు నడచాను. ఆ కుర్రాడు అప్పటికే వెళ్ళిపోయాడు.

మా ఇంటికి అరఫర్లాంగు దూరంలోనే వుంది సుగుణ వుంటున్న ఇల్లు. ఆమె ఇంట్లో చదువుకొని రాత్రుళ్ళు అక్కడే పడుకొనే నలుగురైదుగురు పిల్లల్లోనూ మోహన్ ఒకడు. అందుకే అతనెక్కడినుంచి వచ్చిందీ వూహించి సరాసరి సుగుణ ఇంటికే వెళ్ళాను. తలుపులు దగ్గరకువేసి వున్నాయి. తలుపు సందుల్లోంచి గుడ్డివెలుగు బయటి కొస్తోంది.

ఒకక్షణమాగాను. ఆ చీకటిలో తలుపు ప్రక్కగా నిలబడి నాకొరకు ఎదురు చూస్తున్నాడు మోహన్. ఇరువురమూ క్షణకాలం అలాగే నిలబడిపోయాం. లోపలి నుంచి ఏవోమాటలు విన్పిస్తున్నాయి. చెవులు రిక్కించాను.

'నువ్వెంత పతివ్రతవైతే ఈపిల్లా డెక్కడినుంచి వచ్చాడు...'

'క్షమించండి బాలకృష్ణగారూ ... ఆ విషయం మీకు చెప్పవలసిన అవసరం నాకు లేదు. నేను పతివ్రతనని మీముందు నిరూపించుకోవలసిన అవసరం అంతకన్నాలేదు. మొన్న మీ ఇంటిదగ్గర మీతో కాస్త చనువుగా మాట్లాడానంటే అది కేవలం సోదర భావంతోనేనని మీరు గ్రహించలేకపోవటం నా దురదృష్టం. మీలో మరేలాంటి భావమైనా నేను తెలిసో తెలియకో కలిగించి వుంటే అందుకు క్షమాపణ కోరుకుంటున్నాను...'

'మగాణ్ణి రెచ్చగొట్టి ఆనక క్షమాపణ కోరుకుంటే సరిపోతుందా...?'

'మీకు ఎలాచెబితే అర్థమవుతుందో నాకు తెలియకుండా వుంది. మీ దృష్టిలో రెచ్చగొట్టటమంటే ఏమిటో నాకర్థం కావటంలేదు. నిజానికలాంటి దేమైనాజరిగి వుంటే క్షమాపణ ముందేకోరాను. మీరు చదువుకున్నవారూ సంస్కారులూ అని భావించి చనువుగా మాట్లాడటంతో నేను పెద్దతప్పే చేశాను. కాని విజ్ఞులైనవారు చేసినతప్పు దిద్దుకోవాలి. కాని తప్పు చేశామే—అని బాధపడటమూ, లేక ఆతప్పు కప్పుకొవేందుకు మరొకతప్పు చేయటమో మనబోటివారు చేయవలసిన పనికాదు!...'

ఆమె గొంతులో ఒకవిధమైన ఉద్రేక భావమూ నిర్లక్ష్యమూ ప్రస్ఫుటంగా విన వచ్చాయి.

'నీపరువు బజారుకెక్కిస్తే ఏమి చేస్తావు'... బాలకృష్ణగొంతు.

'కేవలం ఒక్కవ్యక్తి మరోవ్యక్తి పరువును బజారులెక్కించ గలిగితే అది వ్యక్తిత్వంమీద నిర్మించుకున్న పరువుకాదని మాత్రం బుజువౌతుంది. నిజంగా వ్యక్తిత్వంగల మనిషిని ఎవరూ ఏమీచెయ్యలేరు. ఎవరైనా అలాంటి సాహసాని కొడిగట్టినా చివరికి తన వ్రేళ్ళతో తనకళ్ళే పొడుచుకో వలసిన పరిస్థితి కలుగుతుంది'

'నేను తలుచుకుంటే రెండోరోజునిన్నీ వూరునుంచి బదిలీచేయించగలను తెలుసా...'

'ఫరవాలేదు బాలాకృష్ణగారూ నాకే వూరయినా ఒకటే! ఈవూరు వచ్చేటప్పుడు

సుగుణ

సంతోషించలేదు. రేపు వెళ్ళిపోయేందుకూడా దిగులులేదు...'

'ఇంతటి మూర్ఖత్వం నేనెక్కడా చూడలేదు...' అని గబగబా అడుగులేస్తూ వచ్చినదారే పట్టాడు బాలక్రిష్ణ. నేను, మోహన్ చీకట్లో ప్రక్కకు తప్పుకున్నాము. పంచాయితీబోర్డు ప్రెసిడెంటు బాలక్రిష్ణ వెనుతిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు...

అలాంటిమనిషి సుగుణ!

ఆ సంఘటన తరువాత రెండు ఫలితాలను ఆశించాను నేను. మొదటిది సుగుణ మానసికంగా కృశిస్తుందని, రెండవది సుగుణకు బదిలీ ఖాయమని. కాని నా అంచలు పూర్తిగా తల్లక్రిందు లయ్యాయి. ఆమెలో నాకెలాంటి మార్పూ కన్పించలేదు ఆశించినట్లు బదిలీకాలేదు!

మరో సంవత్సరం తిరక్కుండానే నాకు వేరేవూరు బదిలీవచ్చింది. ఆసందర్భంలో బాలకృష్ణ ఆమెను బదిలీచేస్తానని బెదరించిన ప్రసక్తి జ్ఞప్తికివచ్చింది. నిజానికి అతను తలుచుకుంటే అదేమంత కష్టమైన పనేమీకాదు మరెందు కుపేక్షించినట్లు!

నా సందేహం విని సుగుణ తేలిగ్గా నవ్వేసింది. మనిషి ఎన్నటికీ మనిషే మాష్టారూ క్రోధంలో మానవత్వం మరుగునపడినా ఎల్లవేళలా అది అలాగే వుంటుందనుకోవటం పొరపాటు బాలకృష్ణ సంస్కారంమీద అప్పుడేకాదు ఇప్పుడుకూడా నాకు నమ్మకం వుంది. అందుకే అతనితో ఆసమయంలో అంతసేపు వాదించగలిగాను మరొవ్యక్తయితే నేనాలాంటి అవకాశాన్ని కల్పించేదాన్నేకాదు పిల్లల్నిలేపి అల్లరి చేయించేదాన్ని—'అంది సుగుణ.

నేనావూరునుంచి వచ్చేస్తుంటే సుగుణ అంది—

'మాష్టారూ మూడేళ్ళు ఒకచోట పని చేశాము కాని ముప్ఫయి సంవత్సరాల అనుబంధాన్ని పెంచుకున్నాము. దానికేమీ రూపంలేదు. మన అనుబంధం హృదయగతమైంది. అందుచేత మనమిరువురమూ జీవించినంతకాలమూ అది మాసిపోకూడదని నా వాంఛ...'

నేను అంగీకార సూచకంగా తల వూపాను.

'కొంతమంది జీవితాలు చాలా విచిత్రంగా వుంటాయి మాష్టారూ—వాళ్ళెందుకు జీవిస్తారో వాళ్ళకే తెలియదు. వాళ్ళ కోరిక లేమిటో వాళ్ళకు తెలియవు. తెలిసినా వాటిని అనుభవంలోకి తెచ్చుకోవటం ఎలాగో తెలియదు కనుక హృదయాంతరాళాల్లో అణచి వేస్తారు...'

ఏదో అడగాలనుకున్నాను. కాని అడగలేక పోయాను.

ఆమెకు నమస్కరించాలనిపించేది. అనేకసార్లు ఆ పని మనస్సులోనే చేశాను. ఆమె వయస్సులోనూ, అనుభవంలోనూ అన్నింటా నాకన్నా పెద్ద. ఆమె నుంచి నేర్చుకోవలసింది చాలా వుందనుకునేవాణ్ణి. కాని నిజంగా నేర్చుకున్నది మాత్రం చాలా స్వల్పం!

* * *

కండక్టరు కేకతో ఈ లోకంలో పడ్డాను. అప్పటికే బస్సు గమ్యస్థానం చేరుకొంది. చేతి సంచితో సహా బయట పడ్డాను. రోడ్డుకు రెండు ఫర్లాంగుల దూరంలో వుంటుంది వూరు. నెమ్మదిగా అడుగులు పడుతున్నాయి

ఆరేళ్ళ తరువాత మళ్ళా ఆ వూరెళుతున్నాను, ఆ వూరు నించి బదిలీ అయిన తరువాత నేను మరో రెండూళ్ళు చూచాను ఆమెకు మాత్రం అప్పటి నుంచీ బదిలీకానేలేదు. ఆమె ఎన్నడూ బదిల కావాలనీ, వద్దనీ అడగలేదు.

అప్పుడపుడూ ఉత్తరాలు రాస్తూండేది. తిరిగి నేను సమాధానం వ్రాస్తూవుండే వాడిని, ఒకసారి మాత్రం ఎన్నో ఉత్తరాలు రాయగా వేసవి సెలవుల్లో వచ్చి పది రోజులుంది మా యింటి దగ్గర ఆ పది రోజులూ పదిక్షణాల్లా గడిచిపోయాయి. నా భార్యక్కూడా ఆమెఅంటే ఎనలేని గౌరవభావం.

ఆమె పైకెంత ప్రశాంతంగా కన్పించినా గుండెల్లో అగ్నిపర్వతం వుంది! ఆ నవ్వుని చిరునవ్వు వెనుక ఏవో అభావాలు దాగి వున్నాయి!

'నమస్కారం మాష్టారూ—' అన్నాడు ఎదురుగా వస్తున్న వ్యక్తి.

ప్రతినమస్కారం చేసి అతని వైపు పరిశీలనగా చూచాను. అతనెవరో కాదు — మోహన్! బాలకృష్ణ సంఘటనలో అర్ధరాత్రి మా యింటికి వచ్చి తలుపు తట్టిన మోహన్. మనిషి బాగా సాగాడు

'బాగున్నావా మోహన్...' అన్నాను.

'ఊ...' అన్నాడు ముక్తసరిగా.

'ఏ క్లాసు చదువుతున్నావు మోహన్...'

'ఫిఫ్త్‌ఫారంలోకొచ్చాను మాష్టారూ...'

'ఈ రోజు స్కూలు కెళ్ళలేదా—'

'మాష్టారూ...' అన్నాడు మోహన్ గద్గదస్వరంతో.

తల పైకెత్తి అతని ముఖంలోకి చూచాను. అతని కళ్ళ నుండి ధారగా కారుతున్నాయి నీకళ్ళు. నాకంతా అయోమయంగా వుంది.

'మాష్టారూ మీకింకా తెలియదా...!' అన్నాడతను.

'నీవంటున్నది దేన్ని గురించి మోహన్?'

'సుగుణమ్మ టీచర్ మనకిక లేరు మాష్టారూ...'

అతని దుఃఖం ఎక్కువైంది. వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. నా పరిస్థితికూడా అంతకు తక్కువేమీ లేదు. దుఃఖంతో పూడుకుపోయిన గొంతులోంచి మాటలు రాలేదు. కళ్ళు ధారాపాతంగా వర్షిస్తుంటే పైపంచతో అద్దుకున్నాను. అడుగు ముందుకు పడలేదు. ఇద్దరమూ అలాగే నిలుచుండిపోయాము కొద్ది క్షణాలు.

'పదండి మాష్టారూ—అక్కడ ఏర్పాట్లన్నీ చేస్తున్నారు. అది చూడలేకే నేనిలా పారిపోయి వచ్చాను...'

మారుపలుక్కుండా ముందుకు చూచాను హృదయాన్ని పిండేసేంత బాధ. జీవంలేని సుగుణను నేను చూడబోయేది!

మోహన్ చెప్పినట్లే అంతా సిద్ధమయింది. మరికొన్ని క్షణాలు ఆలస్యమయితే ఆమె ఆఖరుదర్శనం కూడా దొరికేదికాదు నాకు. చూచాను మనస్సులోనే అంజలులు ఘటించాను సెలవు తీసుకోకుండానే వెళ్ళిపోయిన నేస్తాన్ని తలుచుకుంటే కడుపు చెరువై పోయింది. కళ్ళు వర్షిస్తుంటే, ఆ కన్నీటి ధారల వెనుకనుంచి ఆ లేయెండలో సుగుణ ఇంద్రధనుస్సులోని సప్తవర్ణాలనూ పులుముకొని మెరుస్తోన్నట్లు కనబడుతోంది. ఆమె ముఖంలోని చెక్కుచెదరని ప్రసన్నత నన్ను ఓదార్చేందుకు ప్రయత్నిస్తోంది!

ఆమె అంతిమయాత్ర ప్రారంభమయింది. ఊరు ఊరే ఆమెవెంట కదిలింది వందలకొద్దీ నేత్రాలు వర్షిస్తున్నాయి. గ్రామమంతా బాధగా నిట్టూర్చింది. పదేళ్ళుగా ఆ ఊళ్ళో వుంటోంది సుగుణ. అందరి అభిమానాలూ మూటగట్టుకొని మౌనంగా వెళ్ళిపోతోందీ రోజు.

ఎక్కడ పుట్టిందో తెలియదు. ఎక్కడ పెరిగిందో తెలియదు ఏ తల్లి కన్నదో తెలియదు. ఎవరూ దగ్గరలేరు. కాని ఆమె కేలోటూ జరుగలేదు ఆమెకంతా ఆత్మీయులే!

* * *

బస్సు పరుగెడుతోంది. నా మనస్సు అంతకన్నా వేగంగా పరుగెడుతోంది. నా ప్రక్కసీట్లో కూర్చున్న పదేళ్ల బాబు బస్సు కిటికీలోంచి ఎటో చూస్తున్నాడు బహుశా కన్పించని తల్లికోసమే అంతటా వెతుకుతున్నాడేమో!

బాబును నా కప్పగించి పోయింది సుగుణ. సంతానంలేని మాకు వరమిచ్చి మాయమైన దేవత సుగుణ.

సుగుణ ఎవరో తెలిసిపోయింది! నాకంతా చెప్పే వెళ్ళింది సుగుణ నేనెప్పుడో అనుకున్నాను—సుగుణ ఏనాటికైనా తన సంగతి నాకు చెబుతుందని. అది నిజమే అయింది

జేబు తడుముకొంటే చేతికి తగిలింది కాగితపు మడత. పైకితీసి మడత విప్పాను. ఇప్పటికది వందోసారి. ఇంకా ఎక్కువేనేమో కూడా...

'మాష్టారూ'

ఈ ఉత్తరం నేను చనిపోయిన తరువాత మీ కందాలనే వుద్దేశ్యంతో వ్రాస్తున్నాను మీకు చెప్పవలసింది చాలావుంది అంతా చెబుదామనే వుంది. కాని రాసే ఓపిక లేదు అందుకే టూకీగా చెబుతాను. దీంట్లో ఖాళీలేమైనా వుంటే మీరే పూరించుకోండి.

అందరిలాగానే నన్నుగురించి మీకు చాలా సందేహాలున్నాయి ఆ సంగతి నాకూ తెలుసు కాని మీకేమీ చెప్పలేదు అప్పట్లో అలాంటి అవసరం కన్పించలేదు. ఇప్పుడిహ తప్పదు. అందుకే రాస్తున్నాను.

ఇప్పుడైనా ఎందుకు చెబుతున్నానో తెలుసా మాష్టారూ! నా బాబును మీ చేతుల్లో పెడుతున్నాను. అన్నీ ఆలోచించుకొనే, గత్యంతరంలేకనే నీపని చేస్తున్నాను అందుకు ముందుగా మీరు నన్ను క్షమించాలి.

మరచాను మాష్టారూ... సేవింగ్స్ బ్యాంక్‌లో బాబుపేర నాలుగువేల వరకు రొక్కంవుంది మేజరయిన తరువాత వాడికది లభిస్తుంది.

వాడిని మీచేతుల్లో పెడుతున్నాను గనుక వాడెవరో ముందు మీకు తెలియాలి. అది తెలిపేందుకు నాకథ మీకు టూకీగానైనా చెప్పాలి.

మాది చాలా బీదకుటుంబం మాష్టారూ.. నాకు పదేళ్లప్పుడే అమ్మ పోయింది. నాకింకా పూర్తిగా లోకజ్ఞానం తెలియకుండానే నాన్న పోయారు. నాకు ఒక తమ్ముడు మరో చెల్లెలు వున్నారు. వాళ్ళిద్దరినీ నా చేతిలో పెట్టి తమ అమ్మను చేరబోయారు నాన్న.

నేను పడ్డపాట్లన్నీ ఇప్పుడు చెప్పుకుంటే తరగవిప్పుడు. అంత ఓపికాలేదు నాకిప్పుడు.

కష్టపడి ఎలాగో హయ్యర్‌గ్రేడ్ ట్రెయినింగ్ పూర్తిచేసి పంతులమ్మ నయ్యాను. రాత్రింబగళ్ళు ట్యూషన్లు చెప్పి తమ్ముణ్ణి చెల్లెల్ని పెద్దవాళ్లను చేసాను. తమ్ముడు బాగా చదువుకున్నాడు. డిగ్రీ సంపాయించాడు మంచి ఉద్యోగంకూడా వచ్చింది. ఆవార్త చెప్పేందుకు ఎంతో ఆనందంతో వచ్చాను నేనున్న వూరికి కాని మాష్టారూ ఈలోగా విధి నన్నుచూచి వెక్కిరించింది! నా చెల్లెలు కాలుజారి గర్భవతి అయింది!! భ్రూణహత్య చేసేందుకు నామనస్సంగీకరించలేదు. ఆమె మగశిశువును కన్నది. ఆ శిశువుకు అప్పుడు మూడునెలలు. మాతమ్ముడు ఎవరని ప్రశ్నించాడు! ఏమని చెప్పను మాష్టారూ అంతనా అప్పుడు మరి! నిజం చెప్పాలి అందుకే చెప్పాను ఎవరు కోకుండా నాబాబే నన్నాను! తమ్ముడిముఖం వివర్ణమయింది. మళ్ళా నన్నేమీ ప్రశ్నించలేదు చెల్లెల్ని తీసుకొని ఆరోజే వెళ్ళిపోయాడు వెళ్తూవెళ్తూ చెప్పాడు – నిన్ను మరచిపొమ్మని! నేను కూడా బదిలీ చేయించుకొని ఈవూరొచ్చాను

అంతే మాష్టారూ...తరువాత కథ మీకు తెలిసిందే

ఇంకేమి వ్రాసేది!

మీమీద చాలా భారముంచి వెళ్తున్నాను అందుకు మన్నిస్తారు కదూ!–'

''సుగుణ''

ఆలోచనలనుంచి తేరుకొని బయటికి చూచాను చీకటి నెమ్మదిగా క్రమ్ముకొంటోంది. తారామండలంలో ఒకనక్షత్రం మినుకు మినుకు మంటోంది అందులోంచి సుగుణ నన్నుచూచి మందహాసం చేస్తోంది. 'నీవెంత ఉన్నతురాలవు సుగుణా'—అనుకొన్నాను మనస్సులో.

కేరళ
కయ్యి కాలువలు

వ్యాసం, ఫొటోలు:
ఎస్. ఆర్. రాజగోపాల్



ప్రశాంతంగా కనిపించే కయ్యి కాలువ దృశ్యం.



చేపలు పట్టే పడవలు. వలలు.

'కేరళ' అనేమాట వింటేనే కొబ్బరి చెట్లూ, సముద్రం ఒడ్డూ స్ఫురిస్తాయి. కేరళదేశం నిజంగా విలాసయాత్రికుల స్వర్గం! ఎక్కడ చూసినా కాలువలు కనిపిస్తాయి. వీటిలో ఎన్నో ఉప్పునీటివి. అంటే, సముద్రం నీరు భూభాగం లోపలికి వచ్చి నిలిచి సముద్రపు కయ్యలు ఏర్పడుతాయి. వీటినే సముద్రపు పాయలని కూడా అంటారు కేరళలో సముద్రపు కయ్యలని కాలవలతో కలుపుతారు. ఈ కాలువలు ఎంతో ముఖ్యమయినవి. రవాణా ఎంతో వీటిమీద సాగుతుంది.

ఎల్లెప్పీ అనే ఊరిలో ఉన్న కాలవని చూసి ఎవరో దానిని వెనిస్‌తో పోల్చారు...

పడవలలో కొబ్బరి. మిరియాం, రబ్బరు ఇవన్నీ రవాణా అవుతాయి. కేరళ అనే

పేరులోనే కొబ్బరి ప్రాముఖ్యత ఇమిడి ఉంది! కొబ్బరి పీచు మరింత ముఖ్యమయిన ఉత్పత్తి. దానిని ఎలా తయారు చేస్తారు? కొబ్బరి పెచ్చులని నీటిలో (సముద్రపు కయ్యలలో!) నానవేస్తారు. అవి మెత్తబడిన తర్వాత పీచుని వేరుచేస్తారు...


ఈ సముద్రపు కయ్యలలో చిన్నద్వీపాలు చాలా ఉన్నాయి. బోర్హాట్టీ, విసిన్, వెల్లింగ్టన్ వీటిలో కొన్ని. మూడూ కొచిన్ పోర్టురుదగ్గరే ఉన్నాయి. వీటిచుట్టూ ఎన్నోరకాల పడవలు తేలిపోతూ ఉంటాయి. చేపలు బాగా పడతారు ఇక్కడివారు. ఈ చేపలు పట్టేవారి వలలు చైనా దేశపు వలలని పోలిఉంటాయి. ఈ పోలికనిబట్టి ఈ రెండుదేశాలమధ్య సంబంధాలూ ఎంత ప్రాచీనమయినవో ఊహించవచ్చు (చరిత్ర పుస్తకాలు ఇదే సంగతిని చెప్తాయి!) కేరళలో పట్టిన రొయ్యలు ప్రపంచం అంతా ఎగుమతి అవుతాయి.

కాలవల వద్దు వెంబడే ఎన్నో పల్లెలు. వీటిచుట్టూ పచ్చనిచేలు. వీటికి వివిధవస్తువులు సప్లయిచేసేవారు పడవల్లో వెడ్తారు. చివరికి టపాకూడా పడవల్లోనే వస్తుంది కొన్ని పల్లెలకి!

కేరళ జనసంఖ్య ఎక్కువ. భూభాగం తక్కువ. అందుకనే ఈ సముద్రపు కయ్యల నీటిని తోడేసి నేలని పంటకివాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అల్లెప్పీ, కోట్టయంలమధ్య ఉన్న- వెంబనాడు చెరువుని దాఖీచేశారు!

ఈ కాలవల మట్టి కూడా దండగ కానివ్వరు. దానిని తోడి సిమెంటు తయారీకి వాడ్తారు!

సముద్రపు కయ్యకాలవలు కేరళదేశానికి రక్తనాళాలవంటివి... ●



జరిగిన కథ

సురేఖ లాయరు రమణమూర్తిగారమ్మాయి సురేఖ కంటె తర్వాత ఇద్దరు ఆడపిల్లలూ చూడ వచ్చిటగా వుంటారు ఆమె కంటె మూడేళ్లు చిన్నది ఉమ. సురేఖ మాత్రం చామన చాయగా సామాన్యంగా వుంటుంది రామకృష్ణ ఆమెకు మేనత్త కొడుకు. చిన్నప్పటి నుంచి అతని మీద ఆశలు పెంచుకున్నది సురేఖ రుక్మిణమ్మగారు అందంగా వున్న ఉమని కోడలుగా చేసుకోవాలనుకుంటుంది రామకృష్ణకీ ఉమనే చేసుకోవాలని వుంటుంది. అందుకు తల్లిదండ్రులు కూడా సమ్మతించడంతో సురేఖ చాలా బాధపడుతుంది పెళ్లికంటె ఉద్యోగం చేసుకోవడం సుఖమనిపించిన సురేఖ ఎలాగో కష్టపడి ఉద్యోగం సంపాదించుకుంటుంది దూరపు చుట్టాన్నంటూ రంగమ్మత్త అయాగవుతుంది. కోడలు విడిచిన కొడుక్కి సురేఖను చేసుకోవాలి అని ఆమె తపన.

7

మర్నాడు సాయంకాలం — విజిటర్స్ రూంలో కూర్చుని ఫిలింఫేరు చదువుతోంది సురేఖ. మాధవరావు కారువచ్చి వరండాముందు ఆగింది.

'శ్యామల ఇంకా రాలేదు — ఆఫీసులో పని తెమలలేదేమో—మీరువచ్చి కూర్చోండి' సురేఖ లేచివెళ్లి చెప్పింది.

అంతా కారు దిగారు — 'ఈ రంగు మందారమ నింట్లో లేదు కదూ' అంటోంది సరోజ గులాబీరంగులో వున్న ముద్దమందార పువ్వుని చూస్తూ

'ఓ సారి కొమ్మ తెచ్చి పాతాం —బ్రతక లేదు మరి' అంది శకుంతలమ్మ.

మరీ గుబురుగా పెరిగిపోయిన చెట్ల కొమ్మలని నన్నింటినీ కత్తిరించేశాడు అవాళ మాలీ— అవన్నీ చిందర వందరగా అవరణంతా పడివున్నాయి—చీపురుతో ఓ ప్రక్క నుంచి తుడుచుకుంటూ వస్తున్నాడు

'ఇలాంటి పువ్వులయితే నీలాంటి ఆడపిల్లల తల్లో ఇంకా బాగుంటాయి' చీడీల మీద పడివున్న బోగన్‌విల్లా రొబ్బ సరోజ జడలో తురిమాడు మాధవ్.

సురేఖ నవ్వు ఆపుకుంది కాని శకుంతలమ్మ గల గలా నవ్వేసింది

'ఛీ—అన్నీ ఇలాంటి పన్లే' అంటూ విదిలించి పారేయబోయింది నవ్వుతూనే— కాని ఆ రొబ్బనివున్న ముల్లు కసుక్కున వేలిలో దిగటంతో 'అబ్బా' అని కెవ్వున ఆర్తనాదం చేసి విసురుగా కొమ్మ అవతల పారేసింది. నెత్తురు చిమ్మిన వేలివంక బాధగా చూసుకుంటూ.

'ఏదీ బాగా గుచ్చుకుందా.' తన చిలిపి పనికి నొచ్చుకుంటూ ఆత్రంగా చెయ్యి అందుకున్నాడు మాధవ్—

'తల్లో పువ్వులు పెట్టుకోటం కూడా చేతకాదు' అని వెక్కిరిస్తూనే ఆ అమ్మాయిని గబ గబ కుళాయిదగ్గిరికి లాక్కుపోయాడు. చెట్లకి నీళ్లు పొయ్యటానికి బిందెలతో నీళ్లు పట్టుకుంటున్న మాలీని తప్పుకోమని తనే స్వయంగా ఆ పిల్లవేలు నీళ్లతో కడిగి, జేబులోంచి రుమాలుతీసి తడిపి వేలుకి చుట్టబెట్టాడు, 'ఏమిటి మామయ్యా ఈ కాస్తకీ ఇంత హడావిడి చేస్తున్నావు?' అని సరోజ ఓ ప్రక్క నుంచి మొత్తుకుంటున్నా వినకుండా—

'ఊఁ ఇంద. తుడుచుకో' అంటూ తన రుమాలు అందించింది సరోజ.

'లేకపోతే నీ కొంగుతో తుడుచుకుంటా నని భయపడ్డావా?' రుమాలుతో తడి చేతులు తుడుచుకుని మళ్లీ ఆ అమ్మాయి కిచ్చేస్తూ నెత్తిమీద చిన్నదెబ్బ వేశాడు.

'అబ్బా మాడు అదిరిపోయింది బాబూ.' కలమీగ అరచెయ్యి ఆనించుకుని గారాలు పోయింది సరోజ

వాళ్లిద్దరూ అలా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ వస్తూంటే శకుంతలమ్మ మొహం అంతా కళ్లుచేసుకుని చూస్తూ 'అడంటే వాడికి చిన్నప్పటినుంచీ ఆపేక్ష' అంది సంబరంగా.

ఆ మాటలు ఆవిడలో ఆవిడ అనుకుందో తనతో చెప్తోందో అర్థంకానట్లు ఒకక్షణం చూసి 'రండి లోపల కూర్చుందాం' అంటూ హాల్లోకి దారితీసింది సురేఖ.

'నిన్న రమ్మంటే రాలేదు — ఎంత సరదాగా వుందని — మా సరోజ, శ్యామల చిన్నపిల్లల్లాగే గంతులువేశారు—ఆదివారమే కనక మీరూ వచ్చివుంటే ఇంకా సరదాగా వుండేది.' అంది శకుంతలమ్మ కుర్చీలో కూర్చుంటూ.

'నిజమే—మనకి తోచలేదు' అన్నాడు మాధవ్ లోపలికివస్తూ.

'నేనడిగాను రానన్నారు' అంది శకుంతలమ్మ

'నన్నలా మన్నించకండి — మీ సరోజా వాళ్లలాంటిదాన్నే' అంది సురేఖ.

'పోనీ ఇవాళ సినిమాకిరండి.' అన్నాడు మాధవ్. రండి అన్నపదాన్ని మరికాస్త వత్తి పలుకుతూ.

'అయ్య బాబోయ్ సినిమాలే—ఈ సినిమాలు పదుమందితో కలిసివెళ్లి సరదాగా చూసేలా వుంటున్నాయా — అందులో పరాయి మొగవాళ్లతో వెళ్తే ఇంక సిగ్గులో చితికిపోవాలి.' అనుకుంటూ చిన్నగా నవ్వేసింది.

'రామ్మా — తప్పేమిటి. ఇప్పుడేగా అన్నావు మా సరోజా వాళ్లలాంటిదాన్నే అని' తన ఆహ్వానాన్నికూడ జోడించింది శకుంతలమ్మ, సురేఖ మౌనంగా వుండి పోవటంతో—

తరువాతి రెండు నిమిషాల సంభాషణలో సురేఖ తండ్రిపేరూ వూరూ. ఇంటిపేరూ అడిగి తెలుసుకుని, 'మా పెద్దత్తగారి కోడలు పుట్టింటపేరూ అదే— ఎక్కడో అక్కడ కలుస్తూనే వుంటాయి బంధు

శ్వాలు—అంతా బీరకాయపీచు' అంటూ తేల్చేసింది.

'ఐయామ్‌సారీ— లేటయ్యాను. ఎంతసే పయింది మీరొచ్చి.' గలగల మాట్లా డుస్తూ లోపలికి వచ్చింది శ్యామల

'ఇప్పుడేలే — త్వరగాకానీ, సిక్చరుకి వెళ్దాం—మీ స్నేహితురాలిని కూడ రమ్మను.' అన్నాడు మాధవ్.

'రాహోయ్— నిన్నటినుంచి తెగ బతిమా లించుకుంటున్నావు — వస్తుందిలే — దొడ్డమ్మా మేడమీదికి వస్తారా—' అందరి తోటీ మాట్లాడేస్తూ సురేఖ భుజంమీద చెయ్యివేసి మేడమెట్లవేపుకు నడిపించుకు పోయింది.

ఇంకా బెట్టుచేస్తే మర్యాదగా వుండ దనిపించింది సురేఖకి.

మాధవ్ ప్రక్కన శకుంతలమ్మ కూర్చుంది— వెనకసీటులో శ్యామలా వాళ్ళా కూర్చున్నారు. సరోజా, శ్యామలా వస పిట్టల్లా దారిపొడుగునా మాట్లాడు తూనే వున్నారు—కాస్సేపు సరదాగా కబుర్లు చెప్పుకోటం కాస్సేపు ఔనంటే కాదని వాదించుకోటం నవ్వు పందెం కాస్తావా అంటే నువ్వు పందెంకాస్తావా అని కవ్వించుకోటం— మధ్య కూర్చున్న సురేఖ చెవులతుప్పు రాలిపోతున్నా వాళ్ల ధోరణి భరిస్తూ బిడియంగా ముడుచుకు కూర్చుంది.

'మీ స్నేహితురాలికి మాటలు రావా.' అన్నాడు మాధవ్


'సరేలే. నీ మేనగోడళ్ళు మరొకరిని మాట్లాడనిస్తారా అసలు—ఎడాపెడావాళ్ళే చెప్పేస్తున్నారు ఖబుర్లన్నీ.' అంది శకుంతలమ్మ.

'అయినా ఆవిడ స్వతహాగా మితభాషి ఏమో...అంతా మాలాగే వాగుతారా?' అవునా అన్నట్లు సురేఖ మొహంలోకి చూస్తూ అంది సరోజ. సురేఖ చిన్నగా నవ్వేసింది.

'అయ్య బాబోయ్— సురేఖకేనా అంత మంచి సర్టిఫికేటూ' గుండె బాదుకుంది శ్యామల. 'తనూ ఖబుర్లపోగే—ఎటొచ్చి మనలా కొత్తాపాతా లేకుండా వాగేయదు— పరిచయం అయిన కొత్తలో కాస్త ముభా వంగా వుంటుంది—కాస్త స్నేహం కలి సిందా ఇంక అవతలివాళ్ళని మాట్లాడ నివ్వకుండా చెప్తుంది ఖబుర్లు.'

'అయితే ఆవిడ పరిచయస్తులని స్నేహి తులుగా గుర్తించటానికి ఎన్నాళ్ళు పడుతుం దేమిటి?' అంతరద్దీగా వున్న రోడ్డుమీద కూడ ముందుకి దూసుకు పోవటానికి ప్రయత్నిస్తూ పుట్టి మునిగిపోయినట్లు హారన్ హోరెత్తించేస్తున్న టాక్సీకి సైడు ఇచ్చి రోడ్డువంకే చూస్తూ అన్నాడు మాధవ్

సురేఖకి చచ్చే మొహమాటంగా వుంది. ఏదైనాసరే మాట్లాడా లనిపించింది—



'సరదాగా పరిభాషణ దానంతటది కలవాలి కాని. మనం మాట్లాడాలి అనుకుంటే అదేమిటో అప్పటికప్పుడు ఒక్కటే దొరకదు' అనుకుంటూ, 'శ్యామల మాటలు నమ్మకండి, తనేదో అంటూనే వుంటుంది.' అంది చివరికి—ఆతరువాత ఆ కబుర్లు చెప్పుకునే వ్యవధి లేకుండానే థియేటరు దగ్గర కారు ఆగింది.

టిక్కెట్లు తీసుకుని లోపలికి వెళ్ళారు—సినిమా మొదలయింది—'ఎప్పటిమట్టుక్కి ఫరవాలేదు—వాళ్ళ వంటినిండా బట్ట లున్నాయి' అనుకుని ఎప్పటికప్పుడే తృప్తి పడుతుండేది సురేఖ—ఆ సినిమా అంతా ఏడుపే.—ఏం ప్రారబ్ధమో అలాంటి సినిమాలు చూస్తూంటే సురేఖ కళ్ళ లోంచి కూడ నీళ్ళు ఓడిపోతాయి.

'అదంతా నిజం అనుకుంటున్నావేమిటి —వాళ్ళు అలా నటించటానికి ఎంత డబ్బు తీసుకుంటారో తెలుసా ? నువ్వు డబ్బుపెట్టి టిక్కెట్టుకొని ఏడుస్తావు.' అనేది శ్యామల హాస్యంగా.

'అది నిజంకాదని తెలియకనా—ఏమిటో మనలో ఆ బలహీనత.' అనుకుంటూ ఇటు ప్రక్కన కూర్చున్న శకుంతలమ్మ అటు రెండు కుర్చీల అవతల వున్న మాధవ్ ఎక్కడ గమనిస్తారో అన్నట్లు తలతిప్పకుండా మధ్యమధ్య రుమాలుతో చెంపలు తుడుచుకుంటూ కూర్చుంది.

ఇంటర్వెల్లో లైట్లు వెలిగాయి—శకుంతలమ్మ ఏదో అడుగుతూంటే తల తిప్పి చూసింది సురేఖ. ఆవిడ కళ్ళు కూడ అలాగే వున్నాయి. ఇద్దరూ ఒకర్ని చూసి ఒకరు సిగ్గుపడిపోయారు—ఇక మళ్ళీ లైట్లు ఆరిపోయి సినిమా మొదలయింది. ఆ రెండోసగం మరీ ఘోరంగా వుంది—అయినా సురేఖ శకుంతలమ్మ మరి మొహమాటపడకుండా కరువుతీరా ఏడ్చేశారు. ఆ తరువాత లేచివచ్చేస్తూ.

'ఏడిస్తే ఏడిచాంకాని సినిమా బాగుంది' అంది శకుంతలమ్మ.

'ఈ సారినుంచి మీరూ మా అక్కయ్యా రుమాళ్ళబదులు తువ్వాళ్ళు తెచ్చుకొండి —అసలు మీలాంటి వాళ్ళకోసం టిక్కెట్టుతో పాటు ఓ కర్చీఫ్‌కూడ ఇచ్చేపద్ధతి పెడుతున్నారుట విదేశాలలో.' అన్నాడు మాధవ్.

సురేఖాపరిణయం

కారు మాధవ్ ఇంటిముందు ఆగింది. చంద్రం పరుగెత్తుకుంటూ వచ్చి గేటు తెరిచాడు.

వీళ్ళు కారుదిగి కాళ్ళు కడుక్కుని వచ్చేసరికే టేబిలుమీద అన్నీ సర్దేసి వడ్డించేశాడు చంద్రం.

'మారు కావలిస్తే మేం వడ్డించుకుంటాంలే — నువ్వెళ్ళి చదువుకో—రేపేం పరీక్ష' అన్నాడు మాధవ్.

'ఇంగ్లీషు', అన్నాడు చంద్రం నెయ్యి వడ్డిస్తూ, 'మేం వేసుకుంటాంలే — నువ్వెళ్ళు,' మాధవ్ మరోసారి హెచ్చరించటంతో చంద్రం వెళ్ళిపోయాడు.

'హాయిగా పెళ్ళాంవుంటే ఈ అవస్థ వుండదు — వీడి చదువూ వంటా బాగనే వున్నాయి — బోలెడు దుబారాకూడ చేసేస్తాడు.' మెల్లిగా సణుక్కుంది శకుంతలమ్మ.

'నయమే—ఎంతజాగ్రత్తగా వుంటాడో తెలుసా ? క్లాసుపరీక్ష లేవో వున్నాయనీ, అదయినా నేను అన్నిసార్లు చెప్పానని వెళ్ళాడు కాని లేకపోతే నాకు ఏంకావాలో నేను అడగక్కర్లేకుండానే గ్రహించుకుని అమర్చి పెడతాడు—కట్టుకున్న పెళ్ళాం కూడ అంత శ్రద్ధగా చూడదు.' పెంకిగా జవాబు చెప్పాడు మాధవ్ మెల్లిగానే.

పిల్లలు ముగ్గురూ చేతులు నోటికి



అడ్డం పెట్టుకున్నారు — శకుంతలమ్మ మూతి ముడుచుకుంది.

భోజనాలు అయాయి—కంచాలు అవతల పెట్టాలి, బల్ల శుభ్రం చెయ్యాలి. అవికూడ మేమే చేసుకోవాలా అన్నట్లు శకుంతలమ్మ తమ్ముడివంక చూసింది—అతనేం సమాధానం చెప్పకముందే చంద్రం బల్లముందు హాజరయాడు—

చంద్రానిది దగ్గరలోనేవున్న ఓ పల్లెటూరు — అక్కడ అందుబాటులోవున్న చదువు అయిపోయాక పట్నంవెళ్ళి చదువుకోటానికి శక్తి లేక, వారాలు చేసుకుని చదువుకోటానికి ఆత్మాభిమానం అడ్డురావటంచేత బ్రతుకుతెరువు వెతుక్కుంటూ హైదరాబాదు వచ్చిన అతనికి మాధవ్ దొరకటం అదృష్టమే అనాలి— చంద్రం లాంటివాడు దొరకటం నాదీ అదృష్టమే అంటాడతను నవ్వుతూ.

'నిజమే—నువ్వు మరొకడిని చూసుకో—పిల్లలతో చేసుకోలేక మా ఆవిడ నానా అవస్థ పడుతోంది — బుద్ధిగా పనిచేసి నమ్మకంగా వుండే మనిషి దొరక్క చచ్చిపోతున్నాం.' అంటారతని స్నేహితులు.

'అదృష్టాన్ని ఎవరైనా వదులుకుంటారా ?' అని పైకి సమాధానం చెప్పినా, చంద్రంజీవితం అలా స్థిరపడిపోకుండా పైకి తీసుకురావాలని లోలోపలే నిర్ణయించుకున్నాడు.

ఉదయం ఎనిమిదిగంటలకి వెళ్తే మళ్ళీ సాయంకాలం నాలుగుదాకా రాడు మాధవ్— పనిమనిషి ఉదయం సాయంకాలం వచ్చి పై పనులన్నీ చేస్తుంది—ఇంక చంద్రానికి చేతినిండా పనే వుండేదికాదు—

'ప్రయివేటుగా మెట్రిక్‌కి చదువుతాను' అని చెప్పాలనుకున్న చంద్రం, ముందుగా మాధవే ప్రోత్సహించటంతో స్కూల్లోనే చేరాడు—ఉదయం మాధవ్ వెళ్ళిపోయాక తనూ అన్నంతిని స్కూలుకి వెళ్తాడు. సాయంకాలం ఎవరు ముందువచ్చినా ఇద్దరి దగ్గరా చెరో తాళం వుంటాయి—గబగబ టిఫిను కాఫీ చేసేస్తాడు చంద్రం—అవి తిని మాధవ్ క్లబ్బుకో షికారుకో లేక మేనగోడల్ని చూడటానికో వెళ్తాడు — తను రాత్రికి వంటముగించి చదువుకుంటూ కూర్చుంటాడు — రాత్రి భోజనాలు అయాక పనులన్నీ చక్కబెట్టుకుని

తెలియని సొరాలు మాధవ్‌చేత చెప్పించుకుంటాడు – ఈ దినచర్యలో వాళ్ళకెలాంటి ఇబ్బందీ అనిపించలేదు—

కాని శకుంతలమ్మ మాత్రం ఇల్లాలు లేని ఇల్లు ఇల్లే కాదంటుంది — ఆవిడ వచ్చిం దగ్గరనుంచీ కనీసం పదిసార్లయినా ఆ సంగతి తమ్ముడి దృష్టిలోకి తీసుకు వచ్చింది — అతను విని నవ్వేస్తాడు — అంతే —

* * *

నాలుగురోజులు గడిచిపోయాయి— ఆ నాలుగు సాయంకాలాలూ శ్యామలకోసం మాధవ్ వాళ్ళురావటం, 'ఒక్కరూ ఏం కూర్చుంటారు—సరదాగా రండి.' అంటూ సురేఖనికూడ బలవంతంచేసి తీసుకుపోవటం మామూలయి పోయింది.

ఊరంతా తిప్పటమే కాకుండా, 'మళ్ళీ మనవూళ్ళో మీకు దొరకవు,' అంటూ శకుంతలమ్మనీ సరోజినీ వూరిస్తూ రోజుకో మంచి హొటలుకి తీసుకువెళ్ళి కట్లెటులూ ఐస్‌క్రీములూ ఇప్పించటం కూడ మరో కార్యక్రమం అయిపోయింది— ఆఖర్న, ఆకలయినంతవుట్టుకే మాధవ్ ఇంట్లో భోజనంచేసి పడుకోటానికి హాస్టల్‌కి వచ్చేవారు శ్యామలా సురేఖా.

'నీవుణ్యమా లని వూరంతా చూపించావు, కాలుకందకుండా, ఒళ్ళు అలవకుండా మహా హాయిగావుంది ప్రాణం— అక్కయ్య కోరికలకి అంతం అంటూ వుండదు అని నువ్వు అనుకోనంటేనే నోటి అడుగుతాను.' నౌబత్‌పహాడ్ మీద నుంచి జంటనగరాల సౌందర్యాన్ని రెప్ప వాల్పకుండా చూస్తూ తమ్ముడితో అంది.

'బలేదానివే — ఏమీ అనుకోనుకాని— అదేమిటో చెప్పు.' మెత్తటి పచ్చికమీద చతికిల బడుతూ అక్కగారిని కూడ వచ్చి కూర్చోమన్నట్లు పిలిచాడు—అమ్మాయిలు ముగ్గురూ అప్పటికే చీరలు మాసి పోకుండా రుమాళ్ళు పరుచుకుని మరీ కూర్చున్నారు.

'తిరుపతివెళ్ళి వెంకట రమణమూర్తిని దర్శించుకు రావాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నాను—అప్పుడు శారదా వాళ్ళతో అమ్మ వెడతానందికదా అని నేనింట్లో వుండిపోయాను...'

'ఇప్పుడు వెళ్దాం అంటావా.' మధ్యలోనే అడిగాడు మాధవ్.

'నీకు వీలయితేనేలే – మీబావ ఇదుగో అదిగో అనటమేకాని తీసుకు వెళ్ళటం పడటమేలేదు—అయినా ఆ దిక్కుమాలిన రైళ్ళల్లోనూ బస్సుల్లోనూ పడివెళ్తే ఏంసుఖం చెప్పు—లహ—అందరికీ కార్లే వుంటాయనికాదు — ముందుగా సీట్లు రిజర్వు చేసుకోటం, ప్రయాణాల్లో కూడ సౌకర్యాలు అమర్చుకోటం మీ బావకి చేత కాదు—ఎంతసేపూ ఆయన హైరానా పడి పోయి అవతలవాళ్ళమీద కేకలేసేస్తారు— ఏమిటో ఆ చిరాకు అదీ చూస్తూంటే అసలు ప్రయాణం చెయ్యాలన్న సరదాయే వుండదు' చిన్నపిల్లలాగే అమాయకంగా చెప్పుకుంది.

ఆవిడ చెప్పినదాంట్లో అసత్యం ఏమీ లేదు. చలపతి అదోరకం మనిషి. పైగా ముక్కుమీద కోపం—ఉదయం తను లేవటం కాస్త ఆలస్యం ఆయినా, భార్య లేవటం ఆలశ్యం అయినా అతనికే చిరాకు వచ్చేస్తుంది—ఆఫీసుకి అరగంట టైమువున్నా వంటయిందా అంటూ హడావిడి పడి పోతాడు—ఒక్కనిముషం అటూ ఇటూ అయినా చిందులు తొక్కేశాడన్నమాటే— అలాంటి మనిషికి ప్రయాణం అంటే ఎలా వుంటుందో వూహించుకోవచ్చు— రైలు కదిలేలోగా ఎక్కలేక పోతామేమో అని ఎక్కేముందు బయం—అది కదిలే లోగా దిగలేక పోతామేమో అని దిగేముందు బయం—ఆ భయాలన్నీ చిరాకు రూపంలో బహిర్గతం అయి భార్యమీద విరుచుకు పడతాయి—

బావగారి సంగతి చిన్నతనంనుంచీ తెలిసిందే గనక అక్కగారి కోరికని అర్థం చేసుకోగలిగాడు— పాపం ఏదో ఇన్నాళ్ళ ఇల్లుకదిలి వచ్చింది—నాలుగూ చూపించి పంపించా అనిపించింది.

'వెళ్దాంలే,' అని 'శ్యామలా రేపు ఆఫీసుకి వెళ్ళినప్పుడు ఓ వారంరోజులకి శలవపెట్టేసిరా' అన్నాడు—'మరో నాలుగు రోజులుపోతే కాని నాకు శలవదొరకదు మామయ్యా—అప్పుడయితే పదిరోజులయినా పెట్టగలను.' అంది శ్యామల ముద్దుగా.

'ఓ. కే—వచ్చే శనివారం వెళ్దాం— అవాళ్టినుంచి సురేఖగారి కాలేజీకి కూడ శలవరిచ్చేస్తారు' అని మాధవ్ అంటూంటే అంతా తెల్లబోయారు.


సురేఖ ఒక్కక్షణంలోనే తెప్పరిల్లి 'నేను మావూరు వెళ్దాం అనుకుంటున్నాను.' అని తడుముకోకుండా సమాధానం చెప్పేసింది

'భలేవారే—నిన్న ఉడిగితే ఇప్పుడిప్పుడే ఎక్కడికీ వెళ్ళను అన్నారు— ఒక్కరోజులోనే యింటిమీదికి ధ్యాస మళ్ళిందా?—' మాతో రావటం ఇష్టంలేక మిరీవంక పెడుతున్నారు—అ సంగతి నేను కనిపెట్టేశాను అన్నట్లుంది అతనిధోరణి.

'అన్నా ననుకోండి...' నసిగేసింది.

'మరి —అక్కడ్నించి తిరిగి రాగానే మీ వూరు వెళ్ళొచ్చు—ఈ నాలుగు రోజులూ ఆందరం సరదాగా తిరిగాం— మరో వారం రోజులు మీ కంపెనీ ఇవ్వగలిగితే సంతోషిస్తాం—ఏం అక్కయ్యా'— మీ రెవ్వరూ మాట్లాడరేమిటి, నేను చెప్తే ఆ అమ్మాయి మొహమ్మాట పడుతోంది అన్నట్లున్నాయి అతని చూపులు.

'నిజమే—ఎలాగా శలవలేకదా—ఎంత, వారంలోపలే వచ్చేస్తాము'—ఇన్నాళ్ళ



సురేఖాపరిణయం

సరదాగా తిరిగి ఇప్పుడువదిలేయటం మర్యాదగా వుండనిపించింది ఆవిడక్కూడ.

'రండి. సరదాగా వెళ్దాం.' అంది సరోజ.

'వస్తుందిలే—'మాట ఇచ్చేసింది శ్యామల.

అప్పటికే ఆలశ్యం అయిపోవటంవల్ల ఇంక ఇంటికి వెళ్లిపోదాం అనుకుని లేచారు.

సురేఖ తన అభిప్రాయం ఏవీ తేల్చి చెప్పలేదు—అప్పటి కప్పుడే సమాధానం రాబట్టాలని వాళ్లూ బలవంతం చెయ్యలేదు.

'ఏ మాలోచించారు—వస్తున్నట్టేనా ?' హాస్టల్లో వాళ్లని దించేసి కారు స్టార్టు చెయ్యబోతూ అడిగాడు మాధవ్.

'వస్తాను.'—రెండు గంటలసేపు ఆలోచించి వచ్చిన నిర్ణయాన్ని తెలియజేసింది సురేఖ.

'ఇక్కడేదో సరదాగా తిరిగినా బాగుంది కాని పరాయివాళ్లలో పొరుగూళ్లకీకూడ వెళ్లటం ఏం బాగుంటుంది — కారు ప్రయాణం కనక తనకోసం ప్రత్యేకం ఖర్చు ఏవీకాదు—అయినా టిక్కెట్టు ఖర్చులేకపోతే మాత్రం మిగతా ఖర్చులన్నీ వుండవా—ఖర్చు సంగతి ఎలా వున్నా వాళ్లు నలుగురూ అయితే ఓ గదిలో సర్దుకుంటారేమో—తనూ వాళ్లతోపాటు ఎలా వుండకలదు.' అన్న ఆలోచనలన్నీ వచ్చే, వూరికి వెళ్తున్నానని వంకపెట్టింది.

కొద్ది రోజులు పోయేదాకా ఇంటికి వెళ్లకూడదు అని అంత క్రితమే నిర్ణయించుకున్న మాటా నిజమే.—

'ఉమకి ఏడో నెల అని నాలుగు రోజులలో తీసుకువస్తామనీ వారం రోజుల క్రిందటే అమ్మదగ్గరనుంచి వుత్తరం వచ్చింది—ఈ పాటికి వచ్చే వుంటారు. చెల్లెల్ని చూస్తే తనకి అసూయ అని కాదు కాని ఏమిటో వాళ్లతో కలవలేనట్లు ఏదో వెలితిగా వున్నట్లు అనిపిస్తుంది—అందులో ఇప్పుడు సీమంతం అదీ ఇదీ అంటూ అమ్మ అత్తయ్య వేడుకలు చెయ్యటం అదీ కావలసినంత హడావిడి వుంటుంది. అది అయ్యాక వెడితే తనకి మరీ అంత ముళ్లమీద వున్నట్లుండదు' అనుకుని ఆ నిర్ణయానికి వచ్చింది. అసలు ఆ స్థితిలో ఉమని చూడాలంటేనే తనకి సిగ్గేస్తున్నట్లు వుంది—అయినా ఏమిటో పెళ్లయిన వెంటనే ఈ కాన్పులు—చదువుకున్నవాళ్లయినా కాస్త జాగ్రత్తగా వుండ రెందుకనో—అనిపించింది.

ఓ సారి స్టాఫ్ రూమ్‌లో ఈ విషయమయే చర్చ జరిగింది—రెండు నెలల క్రిందట పెళ్లి చేసుకున్న యామిని వేవిళ్లతో చిక్కి సగం అయిపోయేసరికి మిగిలినవాళ్లంతా హాస్యాలు మొదలు పెట్టారు. 'ఇంత చదువుకున్న నువ్వు కూడ ఇంతేనా ఓ రెండేళ్ల పాటయినా సరదాగా తిరగద్దా—పెళ్లయిన ఏడాది లోపునే కేరు కేరు మంటూ చంటిపిల్ల తయారయితే చిరాగ్గా వుండదా—బస్సుల మీదకూడ ఎడ్వర్టయిజు చేసేస్తున్నారని మళ్లీ ప్రభుత్వాన్ని ఆడిపోసుకుంటారు.' అంది వివాహం అంటే ఇష్టంలేక కుమారిగానే వుండిపోయిన నలభై అయిదేళ్ల కుముదినీదేవి.

'వీరలా అంటే నేను ఒప్పుకోను—, జాగ్రత్తగా వుండాలనే అందరికీ వుంటుంది—కాని ఆ విషయాలు కాస్త మాట్లాడుకునే చనువు వచ్చేసరికే అంతా మించిపోతుంది—అందుచేత మొదటిసారికి మార్జిన్ వదిలేయాలి. ఆ తరువాత జాగ్రత్త పడకపోతే అప్పుడనాలి.' అంది రేవతి

'స్వానుభవమా ?' అని ఇంకెవరో అనటంతో మిగిలిన అందరూ గొల్లున నవ్వారు.

యామిని సిగ్గుతో మరీ ముడుచుకుపోయింది—వాళ్ల సంభాషణలో పాల్గొనాలంటేనే వచ్చే సిగ్గు ముంచుకొచ్చి, చివర కుర్చీలో కూర్చుని పుస్తకం పుటలు తిరగెయ్యటం మొదలుపెట్టింది సురేఖ.

ఉమని తలుచుకుంటూంటే రేవతి మాటలే గుర్తు వచ్చాయి—అయినా అసలీ ఆలోచనలన్నీ తనకి అనవసరం—ఆ హడావిడి కాస్త తగ్గేక వెళ్తేసరి. మళ్లీ ఆ పేరంటాళ్లు తననిచూసి జాలిపడే బాధ తప్పుతుంది—వీళ్లూ ఇంత అభిమానంగా పిలుస్తున్నారు. శకుంతలమ్మగారు వుండనే వుంది. తప్పేముంది అనిపించి వస్తానని చెప్పేసింది చివరికి.

(ఇంకా వుంది)

వారఫలం

7-2-1969 శుక్రవారం మొదలు
13-2-1969 గురువారం వరకు

మేషం : భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారంమధ్యలో అన్నివ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది

స్త్రీలకు: కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం ఇతరుల నిమిత్తం మీరు శ్రమకు గురి కాగలరు ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు పోటీదారిలో గౌరవం బాగా ఉంటుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది ఆందోళన కలుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం : వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో ప్రతి పక్షాల సంచలనం పెరుగుతుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. నూతన విషయాలను తెల్పుకొంటారు

కర్కాటకం సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. నిపుణ్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది పోటీదారితో వాగ ప్రతివాదాలు తగవు

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

సింహం : వృత్తిలో అనుకూల వార్తలు వింటారు ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి స్థిరాస్థి వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది మిత్రులకు సహాయం చేస్తారు ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. పుణ్య కార్యాలు చేస్తారు

కన్య వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది కోర్టు వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరుతాయి. బంధుమిత్రులను కల్పుకొంటారు.

తుల : మీ ఆత్మవిశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

స్త్రీలకు— నూతన విషయాలను తెల్పుకొంటారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దు కొంటాయి. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి అధికవ్యయం జరుగుతుంది.

ధనుస్సు వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు వారం మధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాలో పనులు చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మకరం వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. **వారం ఆఖరులో చికాకులు కలుగుతాయి.**

స్త్రీలకు— సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది.


కుంభం : వృత్తి వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సజ్జనసాంగత్యం లభిస్తుంది మిత్రులకు సహాయం చేస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది సంతోషకరమైన వార్తలను వింటారు.

మీనం • లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం వచ్చే పరిస్థితి యేర్పడుతుంది సాహసముతోకూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది నూతన విషయాలను తెల్పుకొంటారు.


స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్



వేదయాత్ర

ముకోజి



☐ సాయంత్రం ఆరుగంటలు—

శేఖరం గడియారంవంక ఓసారి చూసుకున్నాడు. నిమిషాలముల్లు సన్నగా ముందుకు కదిలిపోతుంది—లైబ్రరీలో అప్పటికీ చాలా మంది వెళ్లిపోయారు. వరండాలో కుర్చీలు బోసిగా ఖాళీగా పడిఉన్నాయి ప్రక్కనున్న కిటికీలోనుండి వచ్చినగాలికి టేబిల్‌మీది న్యూస్‌పేపర్లు గలగల లాడాయి. దూరంగా వరండాచివర అరవైఏండ్ల ముసలాయన కండ్లజోడు సవరించుకుంటూ 'ఏదో చదువు కుంటున్నాడు—

లైబ్రరీబోయ్ వచ్చి స్విచ్‌వేసి దీపాలు వెలిగించాడు—

శేఖరం దృష్టిమరల్చి, చేతిలోని పత్రిక టేబిల్‌మీద పడవేశాడు. ఇంకా చీకటి పడకముందే ఇంటికి చేరుకోవాలి... ఇంటి దగ్గర శారద ఒక్కర్తీ తనకోసం ఎదురు చూస్తుంటుంది. చదవటానికి బొత్తిగా ఏవీ పుస్తకాలులేవు ... కాస్త జ్ఞాపకం ఉంచుకుని వచ్చేటపుడు కొన్ని 'శరత్ బాబు' నవలలు లైబ్రరీలోనుండి పట్టుకు రండి' అని వచ్చేటపుడు శారద మరీ మరీ చెప్పింది. శారదకి శరత్‌బాబు పుస్తకా లంటే చాలా ఇష్టం...చదివిన పుస్తకాన్ని తిరిగి చదవటానికి శారదకి ఎంతమాత్రం విసుగేయదు. అందుకే శేఖరం ఒక్కోసారి అనుకుంటూ ఉంటాడు. నార్మల్‌గా ఉన్న స్త్రీ ఎప్పటికీ అలాగే ఉండిపోతుంది—ఎన్ని యుగాలైనా అమనస్తత్వం మారదూ' అని. శారద చిరుకోపం ప్రదర్శిస్తుంది. శేఖరం నిండుగా నవ్వుతాడు శారదకోపం చూసి—

ఇంకో అరగంటకి లైబ్రరి మూసేస్తారు.

శేఖరం ఎత్తయిన బీరువా దగ్గరికి నడిచాడు — దాన్నిండా తెలుగు పుస్తకాలు కట్టలు— కట్టలుగా పేర్చి ఉన్నాయి— ఒకమూల 'శరత్‌బాబు సాహిత్యం' మొత్తం ఆర్డరులో చక్కగా పేర్చి ఉంది: ఓక్షణం ఆలోచించాడు శేఖరం. క్షణం తరువాత 'చరిత్రహీన' తీసుకున్నాడు. 'ఫర్వాలేదు— ఇవ్వాళ్టికి ఇది తీసుకుపోతే మరి రెండు రోజులతర్వాత ఇంకోహటి పట్టుకెళ్ల వచ్చు...'

రిజిష్టర్‌లో పేరువ్రాయించి పుస్తకం తీసుకొని బయటకు నడిచాడు. ఇంకో పది

నిమిషాల్లో వాన ప్రారంభమయ్యే సూచనలు — మేఘాలు నల్లనిరంగు పులుముకుని ఆకాశంలో షికారు చేస్తున్నాయి — చల్లని గాలి ఒంటిని తాకి కిలకిలలు పెడుతుంది — 'గబగబ ముందుకునడుస్తూ, చేతిలోని పుస్తకాన్ని ఓసారి చేతితో విడదీశాడు. శేఖరానికి చాలా ఆశ్చర్యంవేసింది — పుస్తకం మధ్యనుండి పొడవైన తెల్లనికాగితం బాగా మడతలు పడిపట్టునంటే ఉత్తరంలాపటి క్రింద పడింది. గబుక్కునవంగి దాని మడతలు విడదీశాడు మామూలు తెల్లకాగితంమీద సిరాతో వ్రాసిన వ్రాత కనిపించింది — ఇది ఎవరిది కావచ్చు —

ఉత్తరంలో ఎలాంటి సంబోధనా లేదు —

...మీ కోసం ఎదురు చూసి — చూసి విసుగెత్తింది. మీరు పెట్టిన గడువుకూడా చాలా రోజులక్రితమే తీరిపోయింది. మీరు రాకపోవడం చాలా సహజం — ఇంకా మీరు వస్తారనికూడా అనుకోవడం లేదులెండి — అయినా నాకు ఉండబుద్దేయక మీకిది వ్రాస్తున్నాను. కోపగించకండి! స్వయంగా మీ దగ్గరకుకూడా రాలేనిపరిస్థితి —

ముఖ్యవిషయం —

'మోతీకి ఆడపిల్ల.. మీకిది చాలా బాధాకరంగా ఉండవచ్చు కాని కఠిన సత్యాన్ని — ఫలాన్ని కాదనగలమా... మోతీ ఎవరెన్ని బాధలుపెట్టినా మీపేరుమాత్రం బయట పెట్టలేదు చాలా విచిత్రం గదూ! నిజంగా స్త్రీ అనిపించుకుంది — పాప అచ్చం మీ పోలికే! మోతీని కులంలోని వాళ్ళంతా వెలివేశారు — దీనికికూడా మోతి ఏమీ బాధపడడంలేదు. మోతీ నాన్న మోతీకి తిరిగి పెండ్లిచేస్తానంటున్నాడు —

పుట్టిన పాపచేయి ఒకటి నరికేస్తే పాపం పరిహారమవుతుందని తీర్మానంచేశారు చూశారా! మనంచేసిన పనులకు, ప్రతిఫలాలు ఎంతదూరాన ఎన్నిరోజుల తర్వాత చక్కగా ప్రతిఫలిస్తాయో — ఆవిధంగా ఆ పాపను అవిటిదాన్నిచేస్తే, తల్లిని వదిలి దూరంగా ఎక్కడో — భిక్షం ఎత్తుకుని పొట్టపోసు కుంటుందని దాని వెనుకగల అసలు ఆలోచన-రహస్యం — భారతదేశంలో అవిటిదాన్ని చూస్తే ద్రవించే హృదయాలు ఇంకా కొన్ని ఉన్నాయి —

ఈ విషయాలన్నీ మోతీ మీకు తెలియపరచమంది...అందుకే ... శేఖరం ఆత్రంగా త్రిప్పిచూశాడు — ఇంకేమీ వ్రాసిలేదు — తర్వాత ఇంకో కాగితం ఉండిఉండాలి — పుస్తకాన్ని జాగ్రత్తగా పరిశీలించి చూశాడు ఇంకెలాంటి కాగితం కనిపించలేదు. నిరాశతో ఒకసారి చేతిలోని పుస్తకం వంకా — కాగితవంకా — చూశాడు ఇది ఎవరి ఉత్తరం కావచ్చు ... రివ్వున చల్లటిగాలి వీచింది — శేఖరం ఆకాశంవంక ఓ సారిచూసి వడివడిగా ఇంటివేపు అడుగులు వేశాడు.

దారినిండా ఉత్తరాన్ని గురించిన ఆలోచనలే —

ఇది ఈ పుస్తకంలోనికి ఎలా వచ్చి ఉండాలి. అందులోని విషయం చాలా ఇంటరెస్టింగ్‌గా అనిపించింది. దానిముందు విషయంగాని, తర్వాత సంగతులుగాని ఏవిధంగా ఆలోచించబోయినా ఆలోచనలు ఏమాత్రం ముందుకు సాగడంలేదు — ఉత్తరాన్ని జాగ్రత్తగా జేబులో భద్రపరచుకుని బస్సెక్కాడు.

బయట సన్నని వాన తుంపర మొదలయింది:

* * *

'! 'ఈ పుస్తకం ఇంతకుముందు ఎవరికి 'ఇష్యూ' చేశారో చెప్పగలరా...

లైబ్రేరియన్‌ను శేఖరం నెమ్మదిగా అడిగాడు. లైబ్రేరియన్ ఎందుకన్నట్లు ప్రశ్నార్థకంగా చూశాడు:

'అబ్బ ... బ్బె ... పెద్ద పనేమీలేదు .. 'ఊరికే'. .చాలా తేలికగా మాటలను తేల్చివేశాడు శేఖరం —

పెద్ద రిజిష్టరులోని కొన్ని పేజీలను త్రిప్పి, లైబ్రేరియన్ శేఖరానికి సమాధానం చెప్పాడు. 'దీన్ని నిన్న మధ్యాహ్నమే ప్రసాదరావుగారు రిటర్న్ చేశారు...

'ప్రసాదరావుగారు ... పేరును రెండు సార్లు నెమరువేసుకున్నాడు శేఖరం...

'ఆయన్నీ మీరు ఎరగరా...లైబ్రేరియన్ నవ్వుతూ ప్రశ్నించాడు. తెలిదన్నట్లు తలూపాడు శేఖరం.

'దయచేసి ఆయన అడ్రసు ఇవ్వగలరా' ...శేఖరం ఓక్షణం ఆగి అడిగాడు - లైబ్రేరియన్ చెప్పాడు. శేఖరం ఉత్సాహంతో లైబ్రరీనుండి బయలుదేరాడు.

ఒకవేళ ఇది ప్రసాదరావుగారి 'పర్సనల్' విషయం కావచ్చు. తనకు ఇందులో కల దూర్చవలసిన అవసరాన్ని గురించి ఆయన ప్రశ్నిస్తే...ఏటు పాలుపోలేదు శేఖరానికి — పరిస్థితి చూడబోతే ఎలాగైనా అసలు విషయం తెలుసుకోవాలని మనసు పీకుతుంది ఆయన ఏమయినా అనుకోవచ్చు ...అయినా తాను ఆయన ఉత్తరాన్ని ఆయనకు రిటర్న్ చేస్తున్నప్పుడు ఎందుకు ఏవిధంగా భావిస్తాడు అందులోనూ ఆయన తన ఉత్తరాన్ని పుస్తకంలో మరచిపోయి ఉన్నారు కదా...

కొంతం ఆలోచనలను ఆపుచేశాడు

ఎదురుగా పెద్ద గేటు. గేటుకు కొంచెం దూరంలో అందంగా...పొందికగా కట్టబడిన తెల్లమేడ ... మేడముందు రంగురంగుల 'క్రోటన్స్' అందంగా కుండీల్లో అమర్చబడి ఉన్నాయి ఎవరో చెట్లకు నీళ్ళు పోస్తున్నారు - గేటుదగ్గరనుంచే ఓక్షణం లోనికి పోవాలా వద్దా అని తటపటాయించాడు.

'ఎవరు కావాలి బాబూ ..శేఖరం అడిగే లోపులోనే తోటమాలి చేతిలోని బకెట్ క్రిందపెట్టి శేఖరాన్ని ప్రశ్నించాడు.

'ప్రసాదరావుగారి ఇల్లు ఇదే కదూ...?

'బాబుగారికోసం వచ్చారా ... రండి ... సాదరంగా గేటుతీసి లోనికి ఆహ్వానించాడు తోటమాలి సన్నటి సిమెంటు బాటమీద చిన్నగా అడుగులు వేసుకుంటూ మేడను సమీపించాడు శేఖరం ... ఇంట్లో కనిపిస్తున్న వస్తుసంపత్తి — అలంకరణ చూస్తుంటే ఇంటి యజమాని మనస్తత్వాన్ని ఊహించుకో బుద్దేసింది.

'ఇలాకూర్చోండి . తోటమాలి శేఖరానికి ఓ సోఫా చూపించాడు — శేఖరం చుట్టూ వాలుగోడలను పరీక్షిస్తూ సోఫాలో కూర్చున్నాడు

'పది నిమిషాల్లో బాబుగారు వస్తారు ... కూర్చోండి. తోటమాలి బయటకు వెళ్ళిపోయాడు — శేఖరం చుట్టూ గోడలకు అలంకరించబడిన పెయింటింగ్స్ చూస్తూ కూర్చున్నాడు క్రింద గులాబిరంగు తివాచీ అందంగా పరచి ఉంది...ఎదురుగా టేబిలు మీద బుద్ధుని పాలరాతి విగ్రహం, ఏష్‌ట్రే — ఫ్లవర్‌వాజ్‌లో అప్పుడే వికసించిన ఎర్రని రోజాపూలు ... వాతావరణం చాలా ఆహ్లాదకరంగా కనిపించింది.

'నమస్కారం.'

శేఖరం తృళ్ళిపడి ప్రసాదరావుగారికి

నమస్కరించాడు. ఆయన గంభీరంగా నవ్వాడు. వయసు దాదాపు యాభై ఏండ్ల పైనే ఉంది ... అపుడపుడే నెరుస్తున్న జుట్టు తల...నోట్లో పెద్ద చుట్ట ... చేతికి తళుక్కుమని మెరుస్తున్న ఉంగరం. మనిషి చాలా నిండుగా కనిపించాడు:

'కూర్చోండి'...శేఖరం కూర్చున్నాడు — ప్రసాదరావుగారు చుట్ట విడిర్చి ఎదురుగా సోఫాలో కూర్చున్నాడు. లోపలనుండి నౌఖరు వినయంగా ట్రేలో కాఫీతెచ్చి టేబిలుమీద పెట్టాడు—

రెండు నిమిషాల్లో శేఖరం తన పరిచయం చెప్పాడు. ప్రసాదరావుగార్ని చూస్తుంటేనే శేఖరానికి చాలా ముచ్చట వేసింది. ఆయన మాట్లాడుతుంటే ఇంకా కొన్ని గంటలు ఆయనతో మాట్లాడాలని పించింది. జేబులోని కాగితాన్నితీసి ఆయన కందించాడు —

'ఈ ఉత్తరం చూడండి...నిన్న లైబ్రరీలో శరత్‌బాబు 'చరిత్రహీన' నవలలో దొరికింది — మీకు చాలా ముఖ్యమైనది కావచ్చనుకున్నాను. లైబ్రేరియన్‌ను అడిగితే మీ అడ్రసు ఇచ్చాడు'

ప్రసాదరావుగారు ఓ నిముషం అగి బిగ్గరగా నవ్వారు...

'అవునవును...నా దగ్గిర శరత్ 'చరిత్రహీన' లేదు—అందుకే లైబ్రరీలో నుండి తెప్పించాను. ఇది అందులో మరచిపోయి

చేదు మాత్ర

ఉంటాను — థాంక్యూ...మీ శ్రద్ధకు నా అభివందనములు...' ప్రసాదరావుగారు ఓ క్షణం ఆగి చిన్నగా నవ్వాడు—

'మీరుచాలా శ్రమపడ్డారు...నిజానికి ఇది ఉత్తరంకాదు.

శేఖరం బిత్తరపోయాడు—'మరి'

'నేను అపుడపుడు మనసు బాగాలేనపుడు కథలు వ్రాస్తుంటాను. అలాంటపుడే చాలా సహజమైన భావాలు కాగితంమీద పెట్టగల మనిపిస్తుంది. అయితే ఇంకో ముఖ్యమైన విషయం. సాధారణంగా వాటిని ఎవరికీ చూపించను. ఎవరో ఒకరిద్దరు ముఖ్య స్నేహితులకుతప్ప పత్రికలకు అసలు పంపించను. మనలోకలిగిన భావాలను నలుగురికి పంచి మన వ్యక్తిత్వాన్ని అందరిముందు పంచడం నాకు ఇష్టముండదు!

చిన్న పిల్లాడిలా గలగల మాట్లాడుతున్న ప్రసాదరావుగారిని చూస్తుంటే శేఖరానికి చాలా ముచ్చటవేసింది. మొత్తానికి చాలా విచిత్రమైన వ్యక్తిత్వం ఈయనది. శేఖరం గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు.

'అయితే ఇది ఉత్తరం కాదన్నమాట!'

ప్రసాదరావుగారి కనుబొమలు ఓక్షణం ముడిపడ్డాయి వెంటనే గలగల నవ్వేశాడు.

'కథలో ఒక ఉత్తరం వ్రాసే సన్నివేశం అది...నిన్నదాన్ని తిరిగి ఓసారి చదివి చూద్దామని వెతుకుదును కదా ఈకాగితం ఒకటే కనిపించలేదు—ఎక్కడ పెట్టానో ఎంత ఆలోచించినా గుర్తుకు రాలేదు... ఓక్షణంఆగి తేలికగా ఊపిరి పీల్చుకున్నాడు ప్రసాదరావుగారు.

శేఖరం బయట తోటలోనికిచూసి నెమ్మదిగా ప్రసాదరావుగారివేపు తిరిగాడు—శేఖరానికి ఆయనంటే మనసులో చాలా పూజ్యభావం కలిగింది.

'చిన్నమనసి'... ఆకథ 'చాలా' ఇంట్రస్టింగ్‌గా' ఉంది నాకుఇస్తే చదివి వెంటనే ఇచ్చేస్తాను.'

'ఎలా...నా స్నేహితుడు తీసికెళ్ళాడే... ఈమధ్య కాగితం కూడా ఇవాళ పంపించాలి...' శేఖరానికి అదోలా అనిపించింది. ఒక నిరాశవంటిది అంతరాంతంలో క్షణకాలం కలిగింది.

'పోనీ...మీకభ్యంతరం లేకపోతే ఆకథను ఓమారు నాకు వినిపించండి.'


'సరే...ప్రసాదరావుగారు వెంటనే ఒప్పుకున్నాడు. పెట్టెలోనుండి ఇంకో క్రొత్త చుట్టతీసి, అగ్గిపెట్టెతీసి వెలిగించాడు. శేఖరం సర్దుకుని కూర్చున్నాడు—టేబిలు మీద 'చరిత్రహీన' క్రింద ఉత్తరంగాలికి రెపరెప లాడుతుంది—

ప్రసాదరావుగారు నోటిలోనుండి పొగ బయటకు వదులుతూ ప్రారంభించాడు.

'కథలగురించి నీ అభిప్రాయ మేమిటోయ్...' ఉన్నట్లుండి ప్రసాదరావుగారు సూటిగా శేఖరాన్ని ప్రశ్నించేసరికి శేఖరం బిత్తరపోయాడు—

'కథ అనేది స్వానుభవం కావచ్చు... అనుభవంతో కూడుకున్నది కావచ్చు... కేవలం ఊహా నిర్మితమైనది కావచ్చు...నా ఉద్దేశంలో ఊహల్లో కనిపించేటంతటి వాస్తవికత—సహజత్వం మామూలు జీవితంలో కనిపించదు...ఎందుకంటే నేటి సామాజిక వ్యవస్థలో సహజంగా ఎవరూ బ్రతకడంలేదు. కనీసం ఊహల్లోనయినా వాస్తవాన్ని అంగీకరిస్తే చాలు...

'ఒక పట్టణంలో ఒకపెద్ద ధనిక కుటుంబం ఒకటి ఉండేది. ఆ కుటుంబంలోని చిట్టచివరి యువకుడు కళాశాలలో బి. ఏ. చదువుతున్నాడు—చాలా గొప్ప చిత్రకారుడు. రకరకాల ప్రకృతి దృశ్యాలను చిత్రబొమ్మలు గీసి చాలాపేరు సంపా



గెలవండి
రూ. 1500

విజయసాహితి - 3.

(ఖ్యాత గ్రంథకర్తల తీర్పు ననుసరించి, నిర్వహింపబడుచున్న ప్రథమ తెలుగు సాహిత్య పోటీ)

ఆఖరు తేది
25-2-69

ఆ ధా ర ము లు

1. **అధికారం/ఆశ** లేకపోతే ఆశయాలు ఆచరణలో పెట్టడం అసాధ్యమేమో ?
2. మానవుని పురోగమనానికి, పతనానికి గూడ **ఆడదే / ఆశే** ముఖ్య కారణం.
3. దాంపత్యంలో సుఖం ఆ దంపతుల **ఆరోగ్యం/మనస్తత్వం** మీద ఆధారపడి వుంటుంది.
4. మన పురాణాలు **కల్పిత/చరిత్ర** కథలు ఇతివృత్తంగా కలిగిన రసవత్తర కావ్యాలు.
5. ఒక జాతి గొప్పదనం అందరి స్త్రీ పురుషాదుల విద్యాసంపదను బట్టియే ఉండ **గలదు/నేరదు**.
6. ఈ లోకంలో ప్రతిదానిలో **దైవత్వం / సౌందర్యం** వుంది చూడగాలి.
7. **నీతి / సాహస** వంతుల ముందు విధి సహితం జంకుతుంది.
8 **ప్రేమ/హక్కు** లేనపుడు అసూయ చూపించదు ఆడది
9 **బాధ/బాధ్యత** అంటే లెక్కచేయని స్థితికి వచ్చాక ఆ మనిషికి ఎక్కడున్నా ఒకటిగానే అనిపిస్తుంది.
10. మనిషి **విలువ/స్వభావం** అతను చేసే పెద్దపనులకన్నా, చిన్న పనులవల్లనే బాగా నిర్ణయించగలం.

సూచన —మీరు తప్పు అనుకునే పదం కొట్టివేయండి అవసరం లేని ఇతర కూపనులు కొట్టివేయండి ఎం. ఒ. రసీదు జతపరచండి.

1	అధికారం	ఆశ	అధికారం	ఆశ	అధికారం	ఆశ	అధికారం	ఆశ
2	ఆడదే	ఆశే	ఆడదే	ఆశే	ఆడదే	ఆశే	ఆడదే	ఆశే
3	ఆరోగ్యం	మనస్తత్వం	ఆరోగ్యం	మనస్తత్వం	ఆరోగ్యం	మనస్తత్వం	ఆరోగ్యం	మనస్తత్వం
4	కల్పిత	చరిత్ర	కల్పిత	చరిత్ర	కల్పిత	చరిత్ర	కల్పిత	చరిత్ర
5	గలదు	నేరదు	గలదు	నేరదు	గలదు	నేరదు	గలదు	నేరదు
6	దైవత్వం	సౌందర్యం	దైవత్వం	సౌందర్యం	దైవత్వం	సౌందర్యం	దైవత్వం	సౌందర్యం
7	నీతి	సాహస	నీతి	సాహస	నీతి	సాహస	నీతి	సాహస
8	ప్రేమ	హక్కు	ప్రేమ	హక్కు	ప్రేమ	హక్కు	ప్రేమ	హక్కు
9	బాధ	బాధ్యత	బాధ	బాధ్యత	బాధ	బాధ్యత	బాధ	బాధ్యత
10	విలువ	స్వభావం	విలువ	స్వభావం	విలువ	స్వభావం	విలువ	స్వభావం

పై నాలుగు ఎంట్రీలు పాల్గొనువారికి క్రింది లఘు సాహితి ఉచితం (ఆల్ కరెక్టుకు మాత్రమే రు 250/—)

లఘు

1	అధికారం	ఆశ
2	ఆడదే	ఆశే
3	ఆరోగ్యం	మనస్తత్వం
4	కల్పిత	చరిత్ర
5	గలదు	నేరదు

సాహితి

మీ నిబంధనలకు బద్ధుడనై ఈ పోటీలో పాల్గొనుచున్నాను.................

ఎంట్రీలకుగాను రూ............ ...మనియార్డరు చేసి................ నెం॥ గల.

ఎం. ఓ. రసీదు జతపరచుచున్నాను.

పేరు ....

అడ్రసు : ....

ముఖ్యగమనికలు :—1. ఆధారములు తెలుగు రచయితల పుస్తకములనుండి గ్రహింపబడినవి ప్రతి ఆధారమునందును "కూర్పరి" పద మొకటి యుంచును (Alternative) పోటీదారులా పదమును గుర్తించి కొట్టివేయాలి. రచయిత వాడిన పదము మాత్రమే సరియైన జవాబు 2. పది పదముల రైటు చేసినవారికి ప్రథమ బహుమతి లభిస్తుంది (రు 650/-) 1, 2 తప్పుల ఎంట్రీలకు (రూ. 350—రూ 250) 3 ఒకరు ఎన్ని ఎంట్రీలైనా పంపవచ్చు కాని ఒక పేరుతో ఒకే బహుమతి లభించును విజేతల ఒకరికంటే నెక్కువగానున్నచో బహుమతి మొత్తం సమానముగా పంచబడును 4 ఎంట్రీ ఒకటికి ఒక రూపాయి (రు 1/- ప్రవేశ రుసుము ఈ రుసుము మనియార్డరుద్వారామాత్రమే పంపాలి ఎట్టి పరిస్థితులలోనూ ఎంట్రీ ఫీజు వాపసు పంపబడదు 5 గడువు దాటివచ్చిన ఎంట్రీలు, సరియైన ఎంట్రీఫీజులేని ఎంట్రీలు కచ్చితముగా చెల్లనేరవు. పోస్టువారి ఆలస్యములకుగాని అజాగ్రతలకుగాని మేనేజరు బాధ్యులుకారు. 6. ఒకే కవరులో ఎందరి ఎంట్రీలయినా, ఒకే యం. ఒ. ద్వారా ఎందరి ప్రవేశ రుసుమైనా పంపవచ్చును 7 4 ఎంట్రీలు పాల్గొను వారికి లఘుసాహితి ఉచితము దీనికి ప్రత్యేక బహుమతి రు. 250/—. 8 ముగింపు తేది తర్వాత వారములోగా గంధాదినిర్ణయ విజేతల లిస్టు ప్రచురింపబడును వలయువారు 15 పై॥ పోస్టేజి పంపవలెను. 9. అన్ని విషయముల యందు విజయసాహితి మేనేజరుగారిది తుది నిర్ణయం 10. మనియార్డరులు ఎంట్రీఫారములు మిగతా ఉత్తర ప్రత్యుత్తరములకు అడ్రసు

మేనేజరు,

విజయసాహితి

ఈ తాండ్రపాడు (పోస్టు), కర్నూలుజిల్లా (ఆంధ్ర)

చేదు మాత్ర

దించాడు లక్ష్మి...సరస్వతి రెండూ అరుదుగాగాని ఒకచోట కలియవు. కాలేజీలో 'ఆర్ట్స్ ఎగ్జిబిషన్' ఒకటి త్వరలోనే జరుగబోతుంది. దానిలో ఉత్తమ చిత్రాలకు బహుమతులు కూడా ఏర్పాటు చేయబడ్డాయి ...ఒకమంచి ప్రకృతిచిత్రం గీయాలని సంకల్పించి బి ఏ. చదువుతున్న ధనికుల అబ్బాయి. అన్నట్లు మరిచేపోయాను ఆ అబ్బాయి పేరు క్రిష్ణమూర్తి ... ప్రసాదరావుగారు చెప్పడం ఆపుచేసి చిన్నగా నవ్వాడు — శేఖరం ఆసక్తిగా వింటూ కూర్చున్నాడు.

'కారు తీసుకుని దగ్గరలోఉన్న కొండల దగ్గరకు ప్రకృతి చిత్రాలు గీయడానికి ఇంట్లోచెప్పి బయలుదేరాడు. ఎత్తయిన కొండలు...దట్టమైన అడవుల మధ్యనుండి వినిపిస్తున్న పక్షుల కిలకిలా రావాలు ... కొండల శిఖరాలను తాకుతూ పయనిస్తున్న మేఘాలు. ఓహ్ ... క్రిష్ణమూర్తి పరవశించి పోయాడు. అక్కడో చిన్న 'ట్రావలర్స్ బంగళాలో' గది తీసుకుని రకరకాల చిత్రాలు గీయడం మొదలుపెట్టాడు — ఎన్ని బొమ్మలుగీసినా తనివి తీరలేదు. అపుడే — అక్కడే పరిచయమయిందిమోతీ...

ప్రసాదరావుగారు బిగ్గరగా నవ్వారు — శేఖరంకూడా శృతికలిపాడు.

'నువ్వే మనుకుంటున్నావో చెప్పనా ...' ఈయనగారు నాకు ఒక 'ఫార్ములా' కత చెబుతున్నాడనికదూ... కాని శ్రద్ధగావిను. 'ఒకమ్మాయి కనిపించడం ... యాంత్రికంగా అబ్బాయి ప్రేమించడం ... విఫలమైతే అదో గొడవ!! సరే... 'మోతీని' చూసిన మొదటి క్షణమే క్రిష్ణ చాలా గాఢంగా ప్రేమించాడు. ప్రకృతి సౌందర్యమంతా మూర్తీభవించిన మోతీబొమ్మ ఒకటి గీశాడుకూడా.

మోతీ ఎవరోతెలుసా... ఆ అడవుల్లో నివసించే ఒకతెగకు చెందిన అడవిపిల్ల!

కొద్దిరోజుల్లో పట్నంనుంచి తిరిగివచ్చి నిన్ను సగౌరవంగా ఇంటికి తీసుకెళతానని చింత ఏమాత్రం పడవలదని...నాప్రేమ చాలా నిష్కలంకమైనదనీ...ఇంకా ఇలాంటివే కొన్ని మామూలు మాటలు చెప్పాడు.

మోతీ జాలిగా, ప్రేమగా, దీనంగా క్రిష్ణనిచూసి చిన్నగా నవ్వింది.

మోతీ గర్భంలో పెరుగుతున్న శిశువు సాక్షిగా క్రిష్ణచేతిలో చేయివేసి ఇంటికి బయలుదేరాడు.

శేఖరం అర్థమయిందన్నట్లు చిన్నగా నవ్వాడు — ప్రసాదరావుగారు చుట్ట ఏష్ ట్రేలోవేసి శృతికలిపాడు.

'ఇక మీరేమీ చెప్పకండి...మిగిలినకథను నేను ఊహించుకోగలను—ఎవరోపాపం మోతీ క్షేమం కోరినవారు ఈ ఉత్తరాన్ని క్రిష్ణమూర్తికి వ్రాసిఉంటారు అంతేగదూ! తర్వాత మోతీ బహుశా ఆత్మహత్య చేసుకుని ఉంటుంది. క్రిష్ణమూర్తి తల్లిదండ్రులు మోతీతో వివాహానికి ఒప్పుకోరుగా!'

శేఖరం చెప్పడం ఆపుచేశాడు ఆయన తలూపాడు. శేఖరానికి చాలా తేలికగా అనిపించింది ఏదో పెద్ద బరువు దించినట్లు— సమస్య విడిపోయి నట్లనిపించింది. లేచి నుంచుని 'నేను వస్తానండీ...మొత్తానికి కథ బాగానే వ్రాశారు' ... చేతులు జోడించాడు.

ప్రసాదరావుగారు సోఫాలో వెనక్కువాలి కండ్లు మూసుకుని చిన్నగా చేయివూపాడు. శేఖరం మేడ వరండాదాటి గేటువేపు రెండడుగులు వేశాడు — గేటు తలుపులు తెరుచుకుని ఇరవైఏండ్ల పసిమి బంగారు రంగుగల అందమయిన అమ్మాయి కారులో నుండి బయటకు కాలు పెట్టింది.

శేఖరం కండ్లు నులుముకుని చూశాడు. ఆ అమ్మాయికి కుడిచేయిలేదు. దాని మీదుగా ఎంతనిండుగా పమిట కప్పుకున్నా స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. శేఖరం మనసంతా ఆదోళా అయిపోయింది. పెద్ద బరువు తలమీద పెట్టినట్లు, చిక్కులసమస్యకు సమాధానం దొరకనట్లు వెనక్కి తిరిగి ప్రసాదరావుగారి వేపు చూశాడు.

అయనకండ్లు కన్నీరు నింపుకుని దీనంగా ఏదో అర్థిస్తున్నట్లు చూస్తున్నాయి. శేఖరం గుండె కెలికినట్లయింది. ఆ అమ్మాయి లోనికి అడుగుపెట్టింది. శేఖరం గేటువేపు వడివడిగా అడుగులు వేశాడు ... ●

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

ఏన్. ఆర్. ఏమ్, మద్రాసు

మీకు మగవారిమీద ఈర్ష్య ఎందుకు?

అవును ఈర్ష్య ఎందుకు?!

ప్రశ్నావళిలో సమాధానాలిచ్చే శ్రీమతి కె రామలక్ష్మి గురించి మీ అభిప్రాయం ఏమిటి?

'ఈ కె రామలక్ష్మి ఎప్పుడూ మమ్మీ రామలక్ష్మికి దాసోహం అంటుంది అదే చిక్కు. ఈ కె. రామలక్ష్మి రామలక్ష్మి ఆరుద్ర కెప్పుడూ ఎదురు తిరగదు. అన్యాయం ... ఈ రెండు సుగుణాలూ లేకుంటే కె రామలక్ష్మి నిజంగా ఆధునిక స్త్రైనదే నండీ. పాపం.

మూడవ ప్రపంచయుద్ధం జరిగితే...

వద్దు. ఎప్పుడూ అలాంటి కోరికలు పెంచుకోకండి అవి మానవులలో రాక్షస చిహ్నాలు.

మీరు రాసిన మొదటికథ ఏది ?

కథ రాయలేదు. వ్యాసమే వ్రాసినట్టు జ్ఞాపకం!

మీ చేతిరాత ఎలా ఉంటుంది ?

అష్టావక్రుడి చేతిడోలులాగా!

ఏస్. వి. ఆర్, విజయవాడ

'...ఆయనగారు చెప్పారని పాటించలేదు. ఇప్పుడేమనుకుని ప్రయోజనం ?

సలహా మంచిదయినప్పుడు ఎవరు చెప్తేనేమి? అని అప్పుడే ఆలోచించి ఉండవలసింది బ్రదర్.

ఎం. ఎస్. ఆర్, కర్నూలు

మీరు ఎంతకాలంనుంచి రాస్తున్నారు ? అప్పటికీ ఇప్పటికీ తేడాలు కన్పిస్తున్నాయా ? తెలుపగోరుతాను

పదిహేను సంవత్సరాల క్రిందట రచన ప్రారంభించాను కాబోలు. అప్పుడూ ఇప్పుడూ అంచనా వేస్తే పోలికలూ తేడాలూ కూడా కన్పిస్తున్నాయి. అప్పటిలాగే ఇప్పుడూ సహృదయులుంటున్నారు. అప్పుడు ఏదైనా రాస్తే బాగుందనే వాళ్ళతో పాటే తిట్టేవాళ్ళూ ఉండేవారు. కాని ఆ తిట్టే ధోరణి ఒకలా ఉండేది 'ఇలాంటి కథ ఎక్కడో చదివాను' అనీ, 'నా అక్క కొడుకు ఆనందరావు రాసిన కథకే చిలవలూ పలవలూ చేర్చి రాసినది' అనీ, "ఇంకా కావాలంటే ఫలానా గోపీచందుగారి అముద్రిత కథ ఇలాగే ఉంటుందనీ" రాసేవారు. ఇప్పుడలా కాదు. రాసిన దాని టైటిలు ఆంగ్లంలోకి అనువదించుకుని అలాంటి పుస్తకం వో సారి ప్రయాణం చేస్తూ ప్లాటుఫారం మీద పుస్తకాల షాపులో చూశాను! అంటున్నారు!! నా 'హృదయం చిగిర్చింది' 'బ్లాసమింగ్ హార్ట్'కి కాపీ అన్నాడు!' ఏ ప్లాటుఫారంమీద చూశాడో మరిచిపోయాట్ట నా 'ఆడది' అనలితర భాషల్లోకి అనువాదం గాని, బెంగాలీ నవలట! తెలుగే సరిగ్గా రాని నేను బెంగాలీ ఎప్పుడు నేర్చానో తెలియలేదు! . ఒక్క పోలిక ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. నలుగురి కళ్ళపడే పేరుకి రాళ్ళదెబ్బలు తప్పవని! ..

వి. ఎమ్. ఎస్, అనంతపురం

జీవితంలో శాంతి సౌఖ్యాలు దూరం అయ్యాక బ్రతికి ఉండడం దేనికి అక్కయ్యా ?

అవును తమ్ముడూ, 'ఈ జీవితం బుద్బుద ప్రాయం స్వామిని కొలిచి తరించు! (ఏ స్వామిని అని అడక్కేం!)

కె. వి. డి, కాకినాడ

మేం ఇల్లు కొనుక్కుందామని ప్రయత్నిస్తున్నాం. ఊళ్ళోనే మా చెల్లెలు కాపురం ఉంది. దాన్ని కొత్తింట్లో ఓ పోర్షన్‌లో ఉండమందాం అని నేనంటున్నాను. ససేమిరా కూడదంటారు వారు. దీనిలో తప్పేముందండీ రామలక్ష్మిగారూ, అద్దె పుచ్చుకోవచ్చును కదా ?

మీ దెబ్బలాట బాగుంది! వెనకటికి వో అసామీ తీరికగా చుట్ట కాలుస్తూ ఎదురుగా కన్పిస్తున్న చెట్ల గుంపుని చూసి— 'కాడు వెట్టి కంబు వంబా' అన్నాట్ట! ఆలోచనగా. తక్షణం పక్కనే పడుకున్న కొడుకు "అప్పా, ఎనకొరు దుప్పటీ?" అని అడిగాట్ట ఆ తండ్రికి కోపం వచ్చి 'కంబవాటే, కాలా కయ్యా పోట్టి కికవా ?" అని 'తన్నాట్ట. అలావుంది మీ కథ (ఎదురుగా కన్పిస్తున్న 'అడివి నరికి జొన్న వేస్తే?' 'నాన్నా నాకో దుప్పటి కావాలి అన్నాట్ట కొడుకు 'వెధవాయి, కాళ్ళూ చేతులూ వేసి చింపేయడానికా అని తన్నాట్ట) రాబోయే ఇంటికి, ఇవ్వబోయే అద్దెకీ ఇప్పుడు ఎందుకు దెబ్బలాట? పిచ్చి.

శతభిషం!, విజయనగరం

ఈనాడు ఎక్కువగా పత్రికలు చదివేది కనీస అక్షరజ్ఞానం గలవారు. అందువలన మీరు మీ జవాబులలో ఎక్కువగా ఆంగ్లపదాలు వాడకుండా పూర్తిగా తెలుగులోనే సమాధానాలిస్తే చాలా ఉత్సాహాన్నిచ్చిన వారవుతారని ఒక చిన్నఅనుమానం. మీ కభ్యంతరం లేకపోతే యికమీద అలా చేస్తారా ?

ఐ విల్ ట్రయి మిస్టర్ శతభిషం.

బి. ఎస్. ఆర్, కడప

మీరు కొందర్ని మీ సమాధానాలతో ఉడికిస్తారెందుకు ?

టీజ్ చేస్తే ఉడుక్కుంటే ఎలా రావుగారూ, సరదాగా తీసుకోవాలే గాని

యస్. బి. యమ్. కె, అనంతపురం


పిరికివాడు ఎప్పుడు ధైర్యవంతుడు కాకలడు ?

ఏదైనా జీవన్మరణ సమస్య ముఖాముఖి ఎదురైనప్పుడు ఎంత పిల్లి అయినా పులి అవుతుందంటారు.

పి. వి. కె, మునగపాక (విశాఖ)

రచయితలు మాతాపితరుల కని, శ్రీవారికని, ఏడుకొండల స్వామికని అంకితం వ్రాస్తారెందుకు ? అంకితం అంటే ఏమిటి ?

మన కభిమానుల జ్ఞాపక చిహ్నంగా ఆ పుస్తకాన్ని ప్రచురించామని చెప్పడం అంకితం. ఏడుకొండల వాడు, శ్రీవారు, మాతాపితరులు స్నేహితులు ఇలాగే . (అచ్చేసిన ప్రచురణ కర్తకి ఎవరూ ఎందుకు అంకితం యివ్వరో పాపం!)



రేస్‌కోర్స్‌లో ఒక రోజు



ఫొటోలు: ప్రభాకర్

వ్యాసం: సి. కనకాంబరరాజు

ఎక్కాలు వేసుకునేంత వయసు ఇంకా రాలేదు,
కేవలం గుఱ్ఱాల నంబర్లే వేస్తున్నాడు!

ఎండ తీవ్రంగా వుంది. అంత ఎండలోనూ చూపు కానంత పొడవుగా 'క్యూ' వుంది. అందరి చేతుల్లోనూ చిన్నచిన్న పుస్తకాలు, కాయితాలూ, పెన్సిళ్లూ...! ఆ పుస్తకాలేమిటి? ఎక్కాల పుస్తకాలా? ఏమిటి రాస్తున్నారు? కంపోజిషనా? అలా గొణుక్కుంటున్నారేమిటి? ఎక్కాలు బట్టీపడుతున్నారా? ఎండలో చెమట్లు కక్కుకుంటూ ఎందుకలా నిలబడ్డారు? లెక్కల మాస్టారిచ్చిన పనిష్మెంటా?

కాదు... కాదు, ఏదీ కాదు కాని, వాళ్లూ విద్యార్థులే అదృష్ట దేవత ముందు పరీక్షకు నిలబడ్డ విద్యార్థులు! తమ అదృష్టాన్ని గుఱ్ఱాల మీద లెక్కించి ఉత్తీర్ణులవడానికి ఉత్సాహపడుతున్న విద్యార్థులు! అశ్వనామ జపం చేస్తున్న అదృష్ట దేవత భక్తులు!

అదృష్ట దేవతలు

'క్యూ'ని విడిచి గుంపులు గుంపులుగా వున్న మనుషుల సంఖ్యకూడా అంతకంటె అధికంగావుంది. ఆ గుంపులలోనుంచి దూరబడితే ఏం కనిపిస్తుందని? ప్రశ్న తీస్తున్న చిలక! చేతులు చూస్తున్న చెట్టుకింద జ్యోతిష్యుడు! భవిష్యత్తు చెబుతున్న సోదెమ్మ! చక్రాలు వేస్తున్న జాతక చక్రవర్తి! వెంకటేశ్వరస్వామి భక్తుడు! తావీజులుకట్టే కొండజాతివాడు! — ఇలా ఎందరెందరో ప్రత్యక్షమవుతారు వీరంతా జనాన్ని అదృష్టవంతులుగా మార్చేస్తున్నారు.

మరోవైపు మోళీసాయిబు, పాముల వాళ్ళు, దేశవాళీ మందులమ్ముకునే వాళ్లూ...రకరకాలవాళ్లూ గుఱ్ఱాలమీద కాయడానికి సంపాదన పెంచుకుంటున్నారు!

ప్రతి ఆదివారం, గిండీ రేస్‌కోర్స్ దగ్గర ఒక పెద్దతీర్థం జరుగుతుంది! ఇక్కడ పుణ్యమో పురుషార్థమో మూటకట్టుకుని పోవడం జనానికి అలవాటు!

అశ్వవేగం — అగ్రతాంబూలం

గేటు తెరచినతర్వాత గుఱ్ఱాలు పరుగెట్టడానికి ఇంకా చాల టైమున్నా, ఎవరిమట్టుకు వాళ్ళే అశ్వవేగంతో లోపలికి పోవాలని కొట్టుమిట్టాడ సాగారు తత్ఫలితంగా పోలీసు బందోబస్తు నధిగమించి విచ్ఛిన్నమైపోయిన 'క్యూ' గేటు దగ్గర పోగుపడింది. ఇది మామూలుగా జరిగేదే!

నలుగురితోపాటు నారాయణా, 'జంటిల్ మెన్ రూ. 10' అన్నచోట నేనూ 'జంటిల్ మాన్' ననిపించుకొని లోపలికి వెళ్లాను. తండోప తండాలుగావున్న జనాన్ని పరకాయించి చూశాము. అధికభాగం నిమ్నతరగతి ప్రజలు! తర్వాతి తాంబూలం మధ్యతరగతి ప్రజలది! మిగిలినవాళ్ళు ఉన్నవాళ్ళు!

రేసులు గొప్పవాళ్లకే కాదు

'నా దగ్గర పది జాక్‌పాట్ నంబర్లున్నాయి ..ఎనిమిది టిక్కెట్లు కొనేశాం. వస్తున్న మావాళ్లురాలేదు ఇంకా రెండు నంబర్లు మిగిలాయి. మీరోటి మీరోటి తీసేసుకోండి. ఇవి 'షుర్ విన్‌నంబర్లు.' వస్తే అంతా పంచుకోవచ్చు'

అరవంలో అడిగినదానికి తెలుగులో సమాధానం వచ్చింది:

'ఎళ్లెళ్లెహ ..ఏడు సంవత్సరాల నుంచ వస్తున్నా ... నీలాంటోళ్లని శానామందిని సూశా...'

గుప్పున నాటుసారా వాసన కొట్టడంతో అటు తిరిగిచూశాను. అతనిరూపం నన్ను ఆశ్చర్యపరచింది. అతనూ రేసులకి రావడమేనా' అనిపించింది!

ఆలాంటివాళ్ళు ఇంకా చాలా మంది వున్నారు పాల వర్తకులు, కాయగూరల వర్తకులు, పళ్ల వ్యాపారస్థులు, బడ్డీకొట్టువాళ్లూ, హోటెల్ సర్వర్లు, షాపుల్లో పనివాళ్లూ — ఈ తెగ మనుషుల్లో ఆడవాళ్లతో సహా కిటకిటలాడుతున్నారు.

రేసులు గొప్పవాళ్లకి మాత్రమే అనుకుంటున్న నా అభిప్రాయం తల క్రిందులయింది. మద్రాసులో రేసులు ముఖ్యంగా

పేదవాళ్లకే అని దృఢమయింది కూడా!

దేవదానం కథ

'నువ్వు ఏడేళ్ల నుంచి వస్తున్నావుగా, బాగా అనుభవముండి వుంటుంది ... నేనూ ఒక జాక్‌పాట్ టిక్కెట్ కొంటా...నంబర్లు చెప్పు...' అన్నాను. నా వైపు గర్వంగా చూశాడతను.

అయిదు నంబర్లు వరసగా కంఠోపాఠంగా చెప్పేశాడు. ఆ నంబర్లు ఎందుకు వస్తాయనుకున్నాడో కూడా సవివరంగా బోధపరిచాడు. అంతా చెప్పి —

'అదృష్టం యారి సొమ్మ బాబూ... ఏడేళ్ల నుంచి ఈ గుర్రాల్ని చూస్తున్నా. ఈ గుర్రాలున్నాయి చూశారూ ... నమ్ముకున్న వాళ్లని గోతులో దింపేస్తాయి. లేకపోతే నాకు పాకీపని సేసుకునే కర్మం దేనికి, శుబ్బరంగా లక్షాధికారినే అయి వుండేవాడిని...' అన్నాడతను.

ఉత్సాహం కొద్దీ అతన్ని కొన్ని ప్రశ్నలు వేశాను. అతను నిజం దాచకుండా చెప్పిన వాటి సారాంశమిది:

అతనిపేరు దేవదానం. ప్రతిరేసుకీ తప్పనిసరిగా హాజరవుతుంటాడు. పెళ్ళాం బిడ్డలూ అంతా మునిసిపాలిటీలో తను చేసేపనే చేస్తున్నారు. వచ్చినడబ్బు కడుపు మాడ్చుకుని అయినాసరే కూడగట్టి వారం వారం గుర్రాలమీద కాస్తుంటాడు. ఎప్పుడన్నా ఒకసారి రెండు మూడొందలు వస్తాయి. దానిమీద అతని పెట్టుబడి గత ఏడేళ్లుగా వేలకు వేలుంటుంది! రేసులకి రావడానికి డబ్బులేకపోతే వస్తువు లుంటే వస్తువులు, లేకపోతే సామాను తాకట్టు పెట్టేస్తుంటాడు. అంతగా లేకపోతే వాటిని తెగనమ్మేస్తాడు. రేసులంటే అంత పిచ్చి!

రేసులు తినేస్తున్నాయి

పోతుందని తనకి తెలుసును! 'పోయింది ఒక్కసారే వస్తుందిఫో...' అనే పిచ్చి నమ్మకం. ఆ ఆశ నిరాశ అయినప్పుడు తన పరిస్థితిని తలుచుకుని బాధపడకుండా నాటుసారా...!

— ఇదీ అతని జీవితం... !

ఇలా చాలమందిని 'రేసులు తినేస్తున్నా' యని అతను చెప్పిన దాన్నిబట్టి అర్థమవుతున్నది. జాక్‌పాట్‌లో లక్షలకు లక్షలు వస్తున్నవాళ్లని చూసి జనం పిచ్చి

రేస్ క్లబ్బులో మొత్తం 4000 మంది గుమస్తాలు, 80 మంది అకౌంటెంట్లు పని చేస్తున్నారట!

వాళ్లయి పోతుండడం సహజమే. వారానికి ముగ్గురు నలుగుర్ని లక్షాధికార్లని చేస్తున్న రేసుక్లబ్బుల్ని అభినందించాలి. కాని, దేవదానం లాంటివాళ్ల బ్రతుకు బండలు చేసుకుంటున్నప్పుడు రేసుక్లబ్బుల్ని మూత వెయ్యాలన్న డి. యమ్. కె. ప్రభుత్వాన్ని సమర్థించాలనే అనిపిస్తుంది!

వొళ్లెరగని ఉత్సాహం

నా దృష్టి ఒక ఆంగ్లో ఇండియన్ కుటుంబంమీదకి మళ్లింది. ఆడ వాళ్లిద్దరికీ నలభై, ముప్ఫయ్ ఏళ్లుంటాయ్. వాళ్లతో మరో యువకుడు. రేసులకిముందు గుర్రాల్ని ప్రదర్శిస్తున్నప్పుడు వాళ్లలో ఉత్సాహం పెరుగుతుండేది. యువకుడ్ని పంపి టిక్కెట్లు కొనిపిస్తుండేవారు. గుర్రాలు వాళ్ల గుండెలు మీదనుంచి పరుగెత్తుతున్నట్టుగానే బాధపడేవారు ప్రతిసారీ. వచ్చినా రాకపోయినా కొనే టిక్కెట్ల సంఖ్య పెరుగుతూనే వుండేది!


జనం వెర్రికేకలు, అరుపులు, ఈలలు చూసి నేనూ భాగం పంచుకోవా లనుకున్నాను. 'ఈ గుర్రం వస్తుంది' అని ఒక నంబరు గుర్రాన్ని అనుకున్నాను. చిత్రం, వచ్చేసింది! నాలో ఉత్సాహం పెరిగిపోయింది. ఆనందం కట్టలుతెంచుకు ప్రవహించింది. రెండోసారి మరోగుర్రాన్ని తలుచుకున్నాను అద్భుతం, అదీ వచ్చేసింది! మూడవసారి ధైర్యంచేసి కౌంటరు దగ్గరకి పరుగెత్తాను. అప్పటికి కౌంటరు మూసేశారు. నా గుర్రం రెండవదానిగా వచ్చింది! ఏం లాభం... ?

ఈసారి వస్తుంది...

'మళ్లీ రేసులకి రావాలి ... జాక్‌పాట్ టిక్కెట్లు కొనాలి. ఫోర్‌కాస్టు ఆడాలి..., విన్ను ప్లేసు ఆడాలి..., ట్రిపుల్...డబుల్ ఈవెంట్‌లు కొనెయ్యాలి ... వస్తుంది ... తప్పకుండా వస్తుంది...'

అనుకున్నాను కసిగా.

గుర్రప్పందాలంటే జనానికి వెర్రి వ్యామోహ మెందుకో ఇప్పు డర్థమయింది. అశ్వయోగంతో అదృష్టదేవత (?) వరించే ముందు జనంలో ఇలాంటి ఉత్సాహమే అంకురిస్తుందని వేరే చెప్పక్కరలే దనుకుంటా!



టిక్కెట్లు కొనుక్కోవడానికి ఇన్ని కౌంటర్లున్నా, టిక్కెట్లు దొరక్కుండా మిగిలిపోయేవాళ్లు ఇంకా వుంటూనే వుంటారు!



'అన్నదమ్ములు'లో కృష్ణ, చంద్రకళ, రామ్మోహన్.

సినిమా

ప్రతివారం స్టుడియో సంచారం సంగతులతో మిమ్మల్ని విసిగించడం యిష్టంలేక యీ సారికి ఈ వార్తల్లో కాస్త కొత్తదనాన్ని చూపించ దల్చుకున్నాను. మీ ఆదరాభిమానాల నందుకుంటున్న దర్శకులు యేయే చిత్రాలకు దర్శకత్వం నిర్వహిస్తున్నారో మీకు తెలుసుకోవాలని వుంటుందిగా. అందుకే ఆ వివరాల్ని యిక్కడ పొందుపరుస్తున్నాను.

జానపద చిత్రాలను డైరెక్టు చెయ్యడంలో సిద్ధహస్తుడు, మినిమమ్ గ్యారంటీ గల నిర్దేశకుడు అయిన విఠలాచార్య ప్రస్తుతం ఆరు చిత్రాలకు దర్శకత్వాన్ని నెరపుతున్నారు.

డి. వి. ఎస్. రాజు నిర్మించే జానపదం యిప్పుడు వాహినిలో షూటింగు జరుపుకుంటూవుంది, జయలలిత, రామారావు, రాజనాల, ప్రభాకరరెడ్డి, రాజబాబు, మిక్కిలినేని, త్యాగరాజు, మరియు దేవిక ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు.

లక్ష్మీనారాయణ పిక్చర్స్ 'కదలడు—వదలడు' వడివడిగా ముందుకు వస్తున్నాడు. జయలలిత, రామారావు, విజయలలిత, సత్యనారాయణ, రాజేశ్వరి, బాలకృష్ణ, మరియు రామకృష్ణ ముఖ్య భూమికలను ధరించే యీ చిత్రాన్ని రామస్వామి నిర్మిస్తున్నాడు.

గౌతమీ రామబ్రహ్మం నిర్మించనున్న




'బొమ్మలు చెప్పిన కథ'లో విజయలలిత.

'ఆలీబాబా నలభై దొంగలు'కు ఈయనే దర్శకుడు; ఈ చిత్రంలో జయలలిత మార్జియానాగాను, రామారావు ఆలీబాబాగాను నటిస్తున్నారు.

పింజల సుబ్బారావుకు యీయన డైరెక్టు చేస్తానని మాట యిచ్చాడు. ఇది కూడ జానపదమే. ఇందులోకూడ జయలలిత, రామారావులు ప్రేయసీప్రియులుగా నటిస్తున్నారు.

సంగీత దర్శకుడు తాతినేని చలపతిరావు కూడ ఒక జానపదాన్ని డైరెక్టు చెయ్యడానికి అంగీకరించాడట ఇందులో కూడ మీ అభిమానజంట ప్రధాన పాత్ర



'దునియా' (హిందీచిత్రం) లో దేవానంద్, వైజయంతిమాల,

లను పోషించవచ్చు.

కె. జి. ఆర్. పిక్చర్స్ నిర్మించబోయే జానపదానికి విఠలాచార్య అడ్వాన్సు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇందులోకూడ జయలలిత, రామారావులే వుండగలరని వూహించబడుతోంది. ఇవి గాక విశాల్ కంబైన్స్ నిర్మించనున్న జానపదచిత్రానికి దర్శకత్వ పర్యవేక్షణ చెయ్యాలి. ఈ చిత్రానికి బి. వి. శ్రీనివాస్ దర్శకుడు; ముఖ్యపాత్రలను ఎన్. టి. ఆర్. అండ్ జయలలిత పోషిస్తున్నారు.

పై ఏడు చిత్రాలు 1969 సంవత్స



'మూగనోము'లో జమున, నాగేశ్వరరావు.



పి. ఎ. పి. సుబ్బారావు కల్పించారు. ప్రస్తుతం ఆ చిత్రం తాలూకు షూటింగు హైదరాబాదు సారథి స్టుడియోలో జరుగుతూంది. జయలలిత, నాగేశ్వరరావు, అంజలి, గుమ్మడి, ఎస్వరలక్ష్మి, నాగభూషణం, గీతాంజలి, పద్మనాభం, సుకన్య, భీమరాజు, సూర్యకాంతం ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు.

* * *

'నిండుసంసారం' చిత్రాన్ని సర్వజన రంజకంగా చిత్రించిన సి. ఎస్. రావు మనం చెప్పుకోదగ్గ ప్రముఖ దర్శకుల్లో ఒకరు. అన్ని తరగతుల ప్రేక్షకుల మెదడును క్షుణ్ణంగా అవగాహన చేసుకున్న దర్శకుడవడం చేత యితడి చిత్రాలు తొంభైశాతం విజయలక్ష్మిని వరిస్తాయి. ప్రస్తుతం రావు డైరక్టుచేస్తున్న చిత్రా



సినివహా

శిన్నే తెల్సుకుంటారా?

డి. ఎల్. నారాయణ భారీ ఎత్తున నిర్మిస్తున్న ‘ఏకవీర’ ను కళాత్మకంగా డైరెక్టు చేస్తున్నారు. జమున, కె. ఆర్. విజయ, ఎన్. టి. రామారావు నాయకీ నాయకులుగ నటిస్తున్న యీ చిత్రం మన హృదయాల్లో మరపురాని మహోన్నత చిత్రంగా నిలచిపోయే విధంగా సి. ఎస్. రావ్ తన అపార అనుభవాన్ని, తనకున్న ప్రతిభా సంపత్తితో పెనవేసి డైరెక్టు చేస్తున్నారు.

బాలాజి ఫిలింస్ నిర్మిస్తున్న ‘కిల్లర్ నరసింహన్’ తెలుగు చిత్రాన్ని రాజసులోచన, శోభన్‌బాబు నాయకీ నాయకులుగ డైరెక్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో ఎస్. వి. రంగారావు అసాధారణ మయిన పాత్ర నొకదాన్ని నిర్వహిస్తున్నారు.

జ్యోతి, సినీసిండికేటు బ్యానర్‌లో విశ్వేశ్వరరావు పెద్ద యెత్తున నిర్మాణం సాగిస్తున్న ‘కంచుకాగడా’కు యీయనే దర్శకుడు, ఎన్. టి. రామారావు, కాంతారావు, జమున ముఖ్యతారాగణం.

మిత్రా ప్రొడక్షన్స్ నిర్మించనున్న ‘జీవనాంశం’ చిత్రానికి వీరే నిర్దేశకులు. ఈ చిత్రంలో జమున, కృష్ణ ముఖ్య పాత్రధారులు.

* * *

చక్కటి చిత్రాలను టేకప్ చేసి, క్వాలిటీని చూపించి, మీచే గట్టివాడు అని పించుకుని, నిర్మాతకు విశేష లాభాలను తెచ్చిపెట్టే దర్శకుడు వి. మధుసూదనరావు

నాగేశ్వరరావు, వాణిశ్రీ జంటగా నటి స్తున్న సారథీ స్టుడియోస్ చిత్రాన్ని 1969 లో విడుదలకానున్న మంచి చిత్రా లోం ఒకటి అని మీచే అనిపించే విధంగా డైరెక్టుచేసి నట్లు రషస్ చూసిన వాళ్ళు చెప్తున్నారు.

మలయాళంలో విజయఢంకా మ్రోగించిన ‘తులాభారం’ చిత్రాన్ని జెమిని స్టుడియో అధినేత ఎస్. ఎస్. వాసన్ కొని, ఆ చిత్రాన్ని వి. మధుసూదనరావు దర్శకత్వంలో తెలుగులో నిర్మిస్తున్నారు.

1969 జూన్‌లో వీనస్ పిక్చర్స్ నిర్మించనున్న సాంఘికాన్ని కూడ యీయనే డైరెక్టు చెయ్యవచ్చు. ఇందులో నాగేశ్వర రావు కథానాయకుడు.

జగపతి పిక్చర్స్ నిర్మించనున్న ‘దసరా బుల్లోడు’ చిత్రాన్ని వీరే డైరెక్టు చేస్తారు. నాగేశ్వరరావు కాల్‌షీట్లు దొర కడమే తరువాయి, యీ చిత్రంయొక్క షూటింగు సారథిస్టుడియోలో ప్రారంభించ బడుతుంది. ఈ చిత్రాన్ని వి. బి. రాజేంద్ర ప్రసాద్ నిర్మిస్తారు.

వి. మధుసూదనరావు దర్శకత్వం వహించిన ‘అదృష్టవంతులు’ ప్రస్తుతం విశాలాంధ్రలో విజయవంతంగా ప్రదర్శించ

మీకు తెలుసా?

పి. బి. శ్రీనివాస్ యిటీవల బొంబాయి ‘రంగభవన్’లో జరిగిన షబె గజల్‌లో పాల్గొన్నాడు. గజల్‌ను అద్భుతంగా పాడడాన్ని ప్రశంసిస్తూ అక్కడికి వచ్చిన పెద్ద మనుష్యుల్లో ఒకరు మీ పేరు, వూరు తెలుసుకో వచ్చా అని పి. బి. ఎస్‌ను అడగడం ‘శ్రీనివాస్, మద్రాస్’ అని చెప్పడం జరిగింది అతడు విస్తుపోయి, ‘తుమ్ శ్రీనివాస్ నై — మై బోల్తాహూం తుమ్ శ్రీనివాస్ ఖాన్‌హో’ అన్నాడట అందరూ విరగబడి నవ్వారట.

జయలక్ష్మి పిక్చర్స్ అధినేత నాగేశ్వరరావు యిటీవల కారును డ్రైవు చేస్తూ విధివశాత్తు క్రింద పడడం జరిగింది. పెద్దగాయాలే తగి లాయి, ప్రస్తుతం పూర్తి స్వస్థత నందుకున్నారు.

విజయ ప్రెస్ పబ్లిసిటీ నిర్వాహ కుడు శ్రీకృష్ణ మోటారు సైకిలు డ్రైవ్ చేస్తూ క్రిందపడి బలమయిన గాయాలు తగిలాయి ప్రస్తుతం కోలుకుంటున్నాడు.

వరంగల్‌లో ఫిలిం ఫ్యాన్స్ సంఘా నికి జనవరి 19న గుమ్మడి వెంకటే శ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.



‘సప్తస్వరాలు’లో కాంతారావు, రాజశ్రీ.

బడుతున్న విషయం నాకన్నా మీకే బాగా తెలుసు అనుకుంటా.

*　　*　　*

'లోగుట్టు పెరుమాళ్ళకెరుక' చిత్రాన్ని డైరెక్టుచేసే అవకాశాన్ని ఎస్ భావనారాయణ సుబ్బరామదాసుకు కల్పించాడు. తనకిచ్చిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహించడం వల్లనే నేడు యితగాడు బిజీ దర్శకుడు కాగలిగాడు.

మేకవీరరాజు నిర్మిస్తున్న 'రాజసింహ' చిత్రాన్ని ఒక ప్రక్క డైరెక్టుచేస్తూ, మరొక ప్రక్క రవిచిత్రవారి 'టక్కరి దొంగ—చక్కటి చుక్క'ను చేపట్టాడు. ఇవిగాక కేశమానిని ప్రొడక్షన్స్ నిర్మించబోయే సాంఘికాన్ని కూడ డైరెక్టు చేసేందుకు అంగీకరించాడు.

*　　*　　*

తాతినేని రామారావు ప్రత్యగాత్మకు సహాయకుడిగ వుండి, దర్శకత్వ శాఖ యొక్క లోతుపాతులను బాగా జీర్ణించుకుని, పి ఎ పి సుబ్బారావుచే 'నవరాత్రి' చిత్రానికి దర్శకుడిగ నియమింపబడ్డాడు. ఉత్సాహంతో ముందంజ వేసే యీ యువ దర్శకుడు 'బ్రహ్మచారి' 'చల్లనినీడ' 'నడమంత్రపుసిరి' 'మంచిముత్యాలు' చిత్రాలను విజయవంతంగా డైరెక్టు చేసి ప్రేక్షకుల మెప్పును బడిసాడు. ప్రస్తుతం వాగేశ్వరరావు, వాణిశ్రీ నటిస్తున్న విజయభట్ మూవీస్ చిత్రాన్ని హైదరాబాదు



ఫల్గుణా పిక్చర్స్‌వారి 'జగత్కిలాడీలు' ప్రారంభోత్సవం సందర్భంలో శ్రీయుతులు రాఘవ, గుమ్మడి, సుందరలాల్‌నహతా, ఏకామ్రేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, ఐ. ఎస్. మూర్తి (దర్శకుడు).

సారథిలో జనవరి 18 నుండి డైరెక్టు చేస్తున్నాడు.

*　　*　　*

విఠలాచార్య తర్వాత జానపద చిత్రాలను దర్శకత్వం నెరపడంలో 'యేసరయ్యా అంటే' విశ్వనాథం పేరు చెప్పాల్సివస్తుంది. ప్రస్తుతం యీయన సురేష్ కంబైన్స్ నిర్మిస్తున్న 'బొమ్మలు చెప్పినకథ'ను, ప్రొడ్యూసర్ఫిలింస్ తయారుచేస్తున్న 'సెభాష్ సత్యం'ను, నవభారత్ పిక్చర్స్ నిర్మించబోయే జానపదాన్ని డైరెక్టు చేస్తున్నాడు.

*　　*　　*

ప్రముఖ దర్శకులయిన బి ఎన్ రెడ్డి వాహిని బ్యానర్‌లో 'బంగారు పంజరం' చిత్రాన్ని బహు చక్కగా డైరెక్టుచేసి విడుదలకు రెడీచేసి వుంచారు. ఈ సమస్యాత్మక సాంఘికంలో వాణిశ్రీ, శోభన్‌బాబులనటన పరాకాష్ఠనందుకున్నట్లు పరిశ్రమలోని పల్వురు అభిప్రాయపడుతున్నారు.

*　　*　　*

వేదాంతం రాఘవయ్య డైరెక్టుచేస్తున్న 'సప్తస్వరాలు' ఒక వున్నత జానపద చిత్రరాజంగా వుండగలదని ఆశించబడుతోంది. కాంతారావు, రాజశ్రీ ముఖ్య భూమికలను నిర్వహిస్తున్న యీ చిత్రం రాఘవయ్యకు 'సువర్ణసుందరి' నాటి ఖ్యాతిని తెచ్చిపెడుతుందని వూహించబడుతోంది.

*　　*　　*



'ప్రతీకారం'లో హరనాథ్, సంధ్యారాణి

సినిమా

ఉత్తమ ఆశయాలు వుండడమేగాక, వాటిని ఆచరణలో పెట్టగల ధైర్యం, పట్టుదల కె. హేమాంబధరరావుకు గలవని చెప్పడానికి అతడు దర్శకత్వం వహించిన 'తండ్రులు — కొడుకులు' 'ఆడపడుచు' చిత్రాలే ఆధారాలు. ప్రస్తుతం గోపాలకృష్ణ పిక్చర్స్‌కు 'కథానాయకుడు' అనెడి సముజ్జ్వల సాంఘికాన్ని డైరెక్టు చేస్తున్నాడు. గోపాలకృష్ణ నిర్మించే యీ చిత్రంలో జయలలిత, రామారావు నాయకీ నాయకులు.

* * *

రచయితగా పేరెన్నికగన్న అనిసెట్టి సుబ్బారావు వికాస్ పిక్చర్స్ నిర్మించే సాంఘికాన్ని డైరెక్టు చేస్తున్నాడు. కె. ఆర్. విజయ శోభన్‌బాబు ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని బాగా చిత్రీకరించ గల్గితే, దర్శకుడిగ మీ మెప్పును పొందే అవకాశం వుంటుంది.

* * *

'రాజా—పేద, 'భీష్మ' 'చెంచులక్ష్మి' లాంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన బి. ఎ. సుబ్బారావు ప్రస్తుతం తారకరామా పిక్చర్స్ నిర్మిస్తున్న సాంఘికాన్ని; సీతా రామాంజనేయ పిక్చర్స్ నిర్మించనున్న సాంఘికాన్ని డైరెక్టు చేస్తున్నాడు. రెండింటిలోను ఎన్. టి. ఆర్. కథానాయకుడు.

* * *

'గొప్పవారి గోత్రాలు' చిత్రానికి దర్శకత్వం నిర్వహించిన అనిసెట్టి అప్పారావు యిప్పుడు సరస చిత్రవారి 'ఇంద్ర ధనుస్సు'ను డైరెక్టు చేస్తున్నాడు. రాజశ్రీ, హరనాథ్, విజయనిర్మల ముఖ్య భూమికలను ధరిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రేక్షక జనరంజకంగా చిత్రీకరించగలిగితే, మున్ముందు వృద్ధిలోకి రాగల అవకాశ ముంటుంది.

* * *

అభ్యుదయ భావాలుగల దర్శకుడు గుత్తా రామినీడు; ఆయనవద్ద శిష్యరికం చేసిన దాము అనెడి యువకుడు యిప్పుడు దర్శకుడు కాగల్గాడు. అనూరాధా ఫిలింస్ నిర్మిస్తున్న సాంఘికచిత్రాన్ని యీ నెల పదవతేది గోల్డెన్‌లో ప్రారంభించారు. వాణిశ్రీ, హరనాథ్ నాయకీ నాయకులుగ నటిస్తున్నారు. దర్శకుడయ్యాంగదా అనెడి తలంపు యే కోశాన రానీకుండా, శ్రద్ధతో, ఏకాగ్రతతో తన తొలి చిత్రాన్ని డైరెక్టు చెయ్యగలిగితే, విజయ లక్ష్మి తనంతట తానే వరించవచ్చు.

* * *

వచ్చిన అడ్డంకులను ఓపికతో తొల గించుకుని, ఆత్మవిశ్వాసంతో తను చేపట్టిన కార్యాన్ని పూర్తి చేసేందుకు పూనుకున్న కె. నాగేశ్వరరావును అభినం దించి తీరాలి. 'ప్రతీకారం' చిత్రం వీరి ఆశీర్వాదాన్ని తప్పక పొందితేనేగాని ఆయన పడ్డ శ్రమకు ఫలితం దక్కదు. హరనాథ్, సంధ్యారాణి, చంద్రకళ, శోభన్‌బాబు ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు.

* * *

'సుఖదుఃఖాలు' చిత్రాన్ని డైరెక్టు చేసి వీరి యొక్క ఆదరాభిమానాలను చూరగొన్న అయ్యన్‌మూర్తి యిప్పుడు ఫల్గుణా పిక్చర్స్ 'జగత్కిలాడీలు' అనెడి అపరాధ పరిశోధక చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నాడు. రంగారావు, గుమ్మడి ముఖ్యపాత్రలను ధరిస్తున్నారు.

* * *



'వాహిని ఫిలిమ్స్'లో శోభన్‌బాబు, రాజసులోచన.

'మరపురాని కథ', 'నేనంటే నేనే' చిత్రాలను విజయవంతంగా డైరెక్టు చేసిన వి రామచంద్రరావు డి. బి ఎస్ అండ్ డేగావారి 'అన్నదమ్ములు' చిత్రాన్ని, శ్రీ ఫిలింస్‌వారి 'పణగ్రా—పాశమా' తెలుగు చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నాడు.

* * *

తన తండ్రి అడుగుజాడల్లో దర్శకత్వ శాఖయొక్క లక్షణ లక్ష్యాలను క్షుణ్ణంగా తెల్సుకున్న బి వి శ్రీనివాస్ విరల్ కంబైన్స్ నిర్మిస్తున్న జానపద చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నాడు జయలలిత, రామారావు నాయకీ నాయకులుగ నటిస్తున్నారు

* * *

'గూఢచారి 116' క్రియం చిత్రాన్ని



'శభాష్ సత్యం'లో కృష్ణ, రాజశ్రీ

డైరెక్టుచేసి దర్శకుడిగ తన కొక ప్రత్యేక స్థానాన్ని యేర్పరచుకున్న యం. మల్లికార్జునరావు ప్రస్తుతం భాస్కర మూవీస్ నిర్మిస్తున్న 'చక్రం' చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నాడు ఇది కాక ఎస్ ఆర్ మూవీస్ కొక సాంఘికాన్ని డైరెక్టు చేస్తాడట.

* * *

'మహాకవి కాళిదాసు', 'గుండమ్మకథ' లాంటి విజయవంతమయిన చిత్రాలకు దర్శకత్వం నిర్వహించిన కమలాకర కామేశ్వరరావు ప్రస్తుతం 'గంగాగౌరి కళ్యాణం' అనెడి పౌరాణికాన్ని, అన్నపూర్ణా భవాని పిక్చర్స్ నిర్మించనున్న సాంఘికాన్ని డైరెక్టు చేస్తున్నారు మొదటిదాంట్లో జమున, జగ్గయ్య ప్రధాన పాత్రధారు లయితే,

శ్రీ వాణీ సాహిత్య క్రాస్‌వర్డ్ పజిల్ నెం. 20


Licensed by the District Collector Warangal L No 1 Dt 8—10—67
(ఈ పజిల్ తాలూకు కీ సొల్యూషన్ జిల్లా కలెక్టర్‌గారి కార్యాలయములో సీలు చేయబడినది)

రూ. 1000 లు

గెలుపొందండి!

మొదటి బహుమతి రు 500 రైట్ అన్సర్
రెండవ బహుమతి రు 300 ఒక తప్పు అన్సర్
3 వ బహుమతి రు 200 రెండు తప్పుల అన్సర్

నిఘంటువు శబ్దార్థ చంద్రిక



ముగింపు తేది: 22—2—1969

నెం 20 ఆధారములు

అడ్డము – 1 త్రిమూర్తులలో నితడు స్థితి కారకుడు 3 ఆజ్ఞ (ఆదేశము, విదేశము) 6 కార్యసాధనకు బలము కంటె యిది ముఖ్యమంటారు 7. కొందరు భక్తులు సంసార బంధమునుండి దీనిని ప్రసాదించమని దైవమును ప్రార్థింతురు. 8. పోక వృక్షము. 10. దివి భారము తగ్గించుటకై విష్ణువు అవతారము లెత్తెనని పురాణ విదితము. (ఇర,ధర,స్థిర) 11. పంచభూతములలో మొదట పుట్టినది 12. చేయువాడు 13. ఇది సరిగా చేయని రోగనిర్ణయము అనర్థమే 14. పెండ్లి చేసి చూడు దీన్ని కట్టి చూడు అంటారు పెద్దలు (గీము, దీము) 15. పిడికిలి 16. సాధారణంగా సకల జగత్తు నిద్రించే సమయము (నిశ, నిసి) 17. రాజులు అధిష్ఠించే పీఠము 18. ఇది లోతుగా నిర్మించిన కట్టడము దీర్ఘకాలము నిలుచును 20. ఆశీర్వాదము (దీవన, దీవెన) 21. మరగురువు (గీర్పతి, గీష్పతి).

నిలువు:– 1. మిక్కిలి ధన సంపదలతో తులతూగు వానిని యిలా అనవచ్చును. (శ్రీదుడు, శ్రీలుడు) 2. పూర్వము యిది ప్రవహించేలాగు యుద్ధాలు చేసేవారట. 3. ప్రసిద్ధి (ఆరూఢి, నిరూఢి) 4. ఈ కీటకమును మనము చూస్తూనే యుంటాము (శలకము, శలభము) 5. ఇది లేనివాడు పశువుతో సమానమంటారు 7. ప్రాణ సమానమైన వారి మధ్య యిది సంభవిస్తే మనో వ్యధ తప్పదు (విరసము, విరహము) 9. కడకంటి చూపు 11. ప్రభువు 12. మేలిమి బంగారము 13. ఇది చెప్పడుతున్న సంగతి పసిగట్టకపోతే ప్రాణహాని కలుగుతుంది. (పన్నగము, పన్నాగము) 18. ఒకానొక నక్షత్రము పేరు 19. ఇది కలిగియున్నవారికి వేరే కవచమెందుల కన్నారు పెద్దలు (క్షాంతి, శాంతి).

కూపను ఒక్కంటికి ఒక్క రూపాయి మాత్రమే

ముఖ్య నిబంధనలు:– 1 కూపనులు తుదువులు, కొట్టివేతలు లేకుండా చదరము గళ్ళరూపములో గీసి సిరాతో వ్రాసి పంపవచ్చును కాని లిస్టురూపములో వ్రాయబడిన కూపనులు చెల్లనేరవు 2 ప్రవేశ రుసుము ప్రతికూపనుకు ఒక్కరూపాయి చొప్పున నగదు లేక మనియార్డర్ క్రాస్‌చేయని పోస్టల్ ఆర్డర్‌ద్వారా పంపాలి M O రసీదు జతచేయబడని మరియు ముగింపు తేదీలోపుగా మాకు చేరని కూపనులు పోటీలో చేర్చబడవు కూపనులు, మనియార్డర్లు ఈ దిగువ అడ్రసుకు మాత్రమే పంపాలి 3 కొన్ని ముఖ్యమైన ఆధారముల క్లూలుగా నిఘంటువునందు యిూహింపదగిన పదము తీయబడినవి పోటీదారులు వాటినుండి సులభముగా జవాబులు నెన్నుకొనవచ్చును అచ్చొత్తుకొనబడిన ప్రతి మాటయు కీ సొల్యూషనులోని మాటకు సరిపోనియెడల తప్పుగా ఎంచబడును 4 విజేతల లిస్టు, అచ్చుకూపను వలయువారు 30 పైసల పోస్టేజి పంపి తెప్పించుకోవచ్చును మరియు ఇండియా తప్ప యితర దేశములోనివారు ఈ పోటీలో పాల్గొనరాదు తక్కిన నిబంధనలు యథాతథములు.

Address —The Manager, **Sri Vani Sahitya Puzzles**, Warangal 2. (A P)

శ్రీ వాణీ సాహిత్య పజిల్ నెం *18* కీ సొల్యూషన్

అడ్డము – 1 బాదరాయణుడు 5 సంతోషము 6 కేక 7 వనంద 9 రక్షము. 12 మోము 13 చెంత 14 లఘువు. 16 దుర్గాతి 19 జగన్నాథ. 22 ట్రకు 23 రిక్క 24 ముమ్ముక్షువు.

నిలువు – 2 దర్వీకరము 3 యజనము 4 విషము 8 దయిత 10. ఆలసు. 11 బావుటా 12 మోతాదు 15 అతిథి 17 రజకుడు. 18 తాత్పారము 20 అంధువు 21 సిరి



'శ్రీరాజ్ ఆర్ట్సు ఫిలింస్'లో షీలా, శోభన్ బాబు.

సాంఘిక, చిత్రంలో ఎన్. టి. ఆర్. కథా నాయకుడు.

* * *

'సంగీతలక్ష్మి', 'రణభేరి', 'పేదరాశి పెద్దమ్మకథ' చిత్రాలకు దర్శకత్వం నెరపిన విడుతూరి సూర్యం 1969 లో నిర్మాత అయ్యాడు. శ్రీ సరస్వతి చిత్ర సంస్థను స్థాపించి 'పంచకళ్యాణి—దొంగల రాణి' అనేడి జానపద చిత్రాన్ని ప్రారంభించ నున్నాడు. విజయలలిత, కాంతరావు నాయకీనాయకులుగ నటిస్తారట. ఇదిగాక పి. ఎస్. ఆర్. పిక్చర్స్‌కు కూడ మరొక

సినిమా

జానపదాన్ని డైరెక్టు చేస్తున్నాడు.

రామినీడు దర్శకత్వంలో లలితా ఆర్ట్స్ చిత్రం

లలితా ఆర్ట్స్ అనే కొత్త సంస్థ నిర్మించనున్న సాంఘిక చిత్రానికి శ్రీ జి. రామినీడు దర్శకత్వం వహించేందుకు యిటీవల ఒప్పందం జరిగింది. వచ్చేనెల చివరి వారంలో సెట్స్‌కు వెళ్ళబోతున్న యీ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచన చేస్తున్నారు. చక్రవర్తి అనే కొత్త యువకుణ్ణి యీ చిత్రంద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు రామినీడు. ఆయన యింతకుముందు 'బంగారు సంకెళ్లు' చిత్రం ద్వారా పూర్ణచంద్రరావును సంగీత దర్శకుడిగా పరిచయం చేసిన సంగతి తెలిసినదే. నిర్మాతలు: మధు, శేషు, నిర్వహణ: కె. ఛటర్జీ, కెమెరా: వి. యస్. ఆర్. స్వామి.



'పత్తికాలవ సత్తెయ్య'లో విజయలలిత, చలం.

అన్నదమ్ములు

విశిష్టమైన కథా సంవిధానంతో రూపొందింపబడుతున్న డి. బి. యస్.—దేగా ఫిలిమ్స్‌వారి 'అన్నదమ్ములు' చిత్ర నిర్మాణం పూర్తి కావచ్చింది. ఫిబ్రవరిలో యీ చిత్రం విశాలాంధ్ర అంతటా విడుదలకు ముస్తాబులు సంతరించుకొంటు న్నది.

కృష్ణ, రామ్మోహన్, చంద్రమోహన్, గుమ్మడి, నాగభూషణం, రాజబాబు,



'శ్రీనివాస్ ఫిలింస్' చిత్రంలో శివాజీ, కె. ఆర్. విజయ.

కె. వి. చలం, సాక్షి రంగారావు; విజయ నిర్మల, చంద్రకళ, సంధ్యారాణి, జ్యోతి లక్ష్మి, కొత్తనటి సుమ, ఛాయాదేవి, మీనా కుమారి, పుష్పకుమారి, బేబీరాణి ముఖ్య భూమికలు పోషిస్తున్న యీ చిత్రానికి భమిడిపాటి రాధాకృష్ణ సంభాషణలు రాశారు.

అభ్యుదయ భావాలుగల యువదర్శకుడు శ్రీ వి. రామచంద్రరావు, చక్కని ఈ కుటుంబ గాథా చిత్రానికి దర్శకుడు. పాటలు: ఆత్రేయ, ఆరుద్ర, దాశరథి, సి. నారాయణరెడ్డి, కొసరాజు, సంగీతం: కె. వి. మహదేవన్, కథ: కళాధర్, కూర్పు: బి. గోపాలరావు, నిర్వహణ: యస్. పి. వెంకన్నబాబు, కెమెరా: వి. యస్. ఆర్. స్వామి, నిర్మాతలు: డి. బి. నారాయణ, డి. రామగోపాలరెడ్డి.

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్ కథా నాయకుడు

జయ చలాకీపిల్ల. అందచందాల్లోనే కాదు; గుణగణాల్లో కూడా గొప్పది. సారధికి మన సిచ్చింది. నిఖార్సయిన మడుచు. దొంగయినా, దొరయినా-ఎవరైనా సరే మాట తేడావస్తే మూతి పళ్లు రాలగొట్టేరకం! లేమిలో పుట్టినా లేకి బుద్ధులు అలవడని జయకి సారధి అంటే చెప్పలేనంత యిష్టం. ఆడుతూ పాడుతూ గడపవలసిన లేత వయసులోనే బరువు బాధ్యతలు చేపట్టింది. ఆమె పడుచు గుండె కోర్కెలకు సారధి ఆకృతి కల్పించాడు; ఆమె బ్రతుకులో ముత్యాలజల్లు కురిపించాడు. — యువహృదయాలను గిలిగింతలుపెట్టే రమ్యమయిన దృశ్యాలతో రూపొందిస్తున్న గోపాలకృష్ణ ప్రొడక్షన్స్



"అన్నదమ్ములు"లో విజయనిర్మల, చంద్రమోహన్.

వారి సముజ్వల సాంఘికం 'కథా నాయకుడు' నిర్మాణం పూర్తి అయింది.

త్వరలో పూర్ణాపిక్చర్స్‌వారి ద్వారా విశాలాంధ్రలో విడుదల కాబోతున్న యీ చిత్రంలో యన్. టి. రామారావు, జయలలిత నాయకీ నాయకులు. నాగభూషణం, పద్మనాభం. అల్లు రామలింగయ్య, రాజ్‌బాబు, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, రావికొండలరావు, రాధాకుమారి, పద్మలక్ష్మి మిగిలిన ముఖ్యపాత్రధారులు, నాగయ్య, ముక్కామల అతిథినటులు.

కథ: ముళ్లపూడి వెంకటరమణ, మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ, పాటలు: కొసరాజు, దాశరధి, సంగీతం: టి. వి రాజు, కెమెరా: వి. యస్. ఆర్. స్వామి కళ: బి. యస్. కృష్ణ. దర్శకత్వం: కె. హేమాంబరధరరావు. నిర్మాత: కె. గోపాలకృష్ణ. —శ్రీనివాస్

సినిమా డైరీ

● మురుగన్ పిక్చర్స్ "మూగనోము" షూటింగు జనవరి 17 తో పూర్తయింది. జమున నాగేశ్వరరావు నాయకీ నాయకులుగ నటించిన యీచిత్రం జనవరి 31 న విడుదలకాగలదని వూహించబడ్తూంది యోగానంద్ డైరెక్టుచేసిన యీ చిత్రం నవయుగ ద్వారా విడుదలౌతుంది.

● ముళ్ళపూడి వెంకటరమణ, బాపూలు నిర్మించనున్న సాంఘిక చిత్రంలో నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. బాపు దర్శకత్వంవహించే యీ చిత్రంయొక్క షూటింగు ఫిబ్రవరి మొదటివారంతో ప్రారంభమౌతుంది. ఈ చిత్రాన్ని చిత్రకళ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు

● ప్రసాద్ ఆర్ట్సుపిక్చర్స్‌వారి 11 వ చిత్రంయొక్క రెండవ షెడ్యూలు జనవరి 20 నుండి సారధిలో ప్రారంభమైంది, ముఖ్యనటీ నటులందరూ పాల్గొంటున్న యీ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు

● తారకరామాపిక్చర్స్ నిర్మిస్తున్న సాంఘికంలో ఎన్. టి. రామారావు ద్విపాత్రాభినయం చేస్తున్న రెండుపాత్రలకు సంబంధించిన ముఖ్య సన్నివేశాలను దర్శకుడు బి ఎ సుబ్బారావు జనవరి 12 నుండి 23 వరకు చిత్రీకరించారు పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న యీచిత్రం రాయలద్వారా విడుదలౌతుంది

● లక్ష్మీనారాయణ పిక్చర్స్ నిర్మిస్తున్న "కదలడు—వదలడు" రెండవ షెడ్యూలు జనవరి 19 నుండి వారంరోజులపాటు వాహినిలో జరిగింది. బి విఠలాచార్య దర్శకత్వంలో ప్రధాన పాత్రధారులంతా పాల్గొన్నారు

● శ్రైం ఫిలింస్ హిందీచిత్రం 'దునియా' ఫిబ్రవరి 7 న ఆంధ్ర ప్రదేశ్‌లోని కొన్ని ముఖ్యకేంద్రాల్లో విడుదలవుతుంది. దేవానంద్, బలరాజ్ సహానీ, జానీవాకర్, ప్రేమ్‌చోప్రా, వైజయంతిమాల సులోచన, లక్ష్మీబాయి మొదలగువారు నటించారు వెస్టైట్ విడుదల చేస్తున్న ఈచిత్రానికి టి. ప్రకాశరావు దర్శకుడు సంగీతం శంకర్, జైకిషన్‌లు వినిపించారు.

● ప్రముఖ హాలీవుడ్‌నటి సోఫియాలారెన్ ప్రప్రథమంగా మాతృమూర్తి అయింది. కుమారుడు కలిగాడు కానును కొంచెం కష్టం అవటంవల్ల డాక్టర్లు చిన్నఆపరేషన్ చేశారు.

● శ్రీ విజయశ్రీ కంబైన్స్ నిర్మిస్తున్న "పాండవుల బాల్యకథ" (గజగౌరీవ్రతం) యిప్పటికి 5 రీళ్లకి పైగా పూర్తయింది కె హనుమంతరావు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాంతారావు, ధూళిపాళ, నాగయ్య, ముక్కామల, అంజలీదేవి, కాంచన, జి. వరలక్ష్మి నటిస్తున్నారు, రచన సముద్రాల. కెమెరా రహమాన్ ఆర్ట్‌వాలి—గి డ్గాంకర్, సంగీతం టి. వి. రాజు, నృత్యం హీరాలాల్, దర్శకత్వం పి. సుబ్రహ్మణ్యం నిర్వహణ ఎల్ ఆర్ కె. శాస్త్రి. ఆంధ్రప్రదేశ్‌లో పూర్ణా వారు విడుదలచేస్తారు

● గిడుతూరి సూర్యం, నల్లా వెంకట్రావు కలిసి సరస్వతిచిత్ర బానర్‌మీద 'పంచకల్యాణి దొంగలరాణి' అనే జానపద చిత్రాన్ని నిర్మిస్తున్నారు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వము గిడుతూరి నిర్వహించే ఈ చిత్రానికి రెంటాల గోపాలకృష్ణ సంభాషణలు రాస్తున్నారు. జంధ్యాల పాపయ్యశాస్త్రి, ఏల్చూరి సుబ్రహ్మణ్యం, సి. కనకాంబరరాజు, అనిసెట్టి సుబ్బారావు పాటలు రాస్తున్నారు. కాంతారావు అర్జాజనార్ధనరావు, త్యాగరాజు, కృష్ణంరాజు, ముఖ్యపాత్రలని పోషిస్తున్నారు, కథానాయకి విజయలలిత సంగీతం ఎ. ఎ. రాజ్, కెమెరా సుఖదేవ్, ఎడిటింగ్ అంకిరెడ్డి, ఆర్ట్ చలం, నృత్యం కె. యస్. రెడ్డి, స్టంట్స్ మాధవన్. ఫిబ్రవరిలో సెట్స్‌మీదకు వెళ్తున్నది

● కేశినేనిమూవీస్‌వారి 'బంగారు కుటుంబం' ఫిబ్రవరి మొదటివారంలో సెట్స్‌మీదకు వెళ్తున్నది కె దశరథరామనాయుడు, కె. ప్రభాకరనాయుడు నిర్మించే ఈసాంఘిక చిత్రంలో కృష్ణ, రామకృష్ణ, గుమ్మడి, రాజ్‌బాబు, ఏడిద నాగేశ్వరరావు, అల్లు రామలింగయ్య, అంజలీదేవి, రాజశ్రీ, విజయనిర్మల, రమాప్రభ, ఛాయాదేవి నటిస్తున్నారు బి నారాయణ రెడ్డి సంభాషణలు రాస్తున్న ఈచిత్రానికి కథ విశ్వప్రసాద్, సంగీతం సత్యం, దర్శకత్వం కె. యస్. ఆర్. దాస్, కెమెరా కన్నప్ప, ఆర్ట్ చలం.

పుస్తకాలు

సామాన్యుడి కామన

నవల, రచన శ్రీ హిరణ్మయి ఎమెస్కో పాకెట్ బుక్ ప్రతులకు ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ వెల రూ 2—00 పేజీలు 184

ఈ నవలలో పాఠకులను ఆకర్షించే లక్షణాలు ఎక్కువ కథ బలమైంది సన్నివేశం పైన సన్ని వేశం, సంఘటనపై సంఘటన చకచకా సాగిపోతాయి కథలో వేగం వుంది. అనూహ్యమైన పరిణామాలవల్ల కథా గమనంలో ఉత్కంఠ రేకెత్తించే లక్షణం వుంది.

పాత్రలు సహజమైన వాతావరణంలో వాస్తవి కంగా పుట్టి పెరిగినట్లున్నాయి కృతజ్ఞత్వం, కృత కత్యం పాత్ర చిత్రణలో లేదు అన్ని పాత్రలు కన్నుల ఎదుట నిలబడి కనబడతాయి

సమస్యలు, అన్యాయాలు, సమకాలీన సమస్యలు వాటి కొక రూపం కల్పించిన ఈ నవల, కదనంతటిని మర్చి పోనీకుండా పాఠకులను వెంటాడుతుంది.

ఆనందరావు సామాన్యుడు నవలలో చాలాపాత్రలు ఆపాత్రను అలా పిలుస్తాయి. అతను సామాన్యుడే అయినా అసామాన్యుడిగా, సూర్యుడులాగా గోచరిస్తాడు సామాన్యుడయిన ఆనందరావు కోర్కెను చెప్పటానికి నవలకు పేరు పెట్టినట్లు కనిపించినా లోకంలోని సామాన్యులైన ప్రజల కోర్కెకు ప్రతీకగా నవల నామధేయం భాసిస్తుంది.

ఎంతో ధైర్యం వున్నట్లు కనిపించే ఆనందరావులో అధైర్యం ఎంతో కనిపిస్తుంది ఆ కోణంలో చూస్తే ఆ విషయం బలం పుంజుకొంటున్నట్లు తోస్తుంది ఆనందరావు ఆవేశం పోలీసు మీద తిరగబడేటట్లు చేసిందో, అధైర్యం ప్రేరేపించిందో చెప్పటం కష్టం! అంత అకస్మాత్తుగా జరిగింది నీతి, నిజాయితీ, అధర్మం, అక్రమం, ఎక్కడున్నా అతను సహించ లేడు. అందుకే ఎవరికీ కాకుండా పోతున్నట్లు కనిపి స్తాడు.

రామ్మూర్తి, దేవేంద్రరావు, గోపాలరావు వగైరా కొన్నవాళ్లే అయినా, సహాయకులైనా, స్వార్థపరులు శ్రీనివాసరావు స్వార్థపరుడు కాడు స్వార్థపరుడు లాగా, ఇతర స్వార్థపరుల చేత చిత్రింపబడ్డాడు. మంచివాడే అయినా శ్రీనివాసరావులో మంచితనం వంచన చేసి, అతన్ని స్వార్థపరుణ్ని చేసింది స్వార్థపరులు 'కీ' తిప్పితే నడిచిన సమ్మె. మంచిమనిషిని ఎంత తొందరగా—తాత్కాలికంగా నయినా— చెడ్డవాణ్ని చేయవచ్చో ప్రత్యక్షంగా నలుగున్నకరలో పాఠకులు చూస్తారు.

శేఖ లమాయిక చదువుపూర్తయిందీ తండ్రి మాట కాదనలేదు తనకు తెలియకుండ ఆనందరావు మీద పెరుగుతున్న ప్రేమను స్పష్టంగా గ్రహించ లేదు

గీత ప్రేమించిన వ్యక్తికి హృదయం అర్పించగల మానిని. అతనికి వ్యక్తిగా ఎంత కష్టం కలుగుతుందో వూహించకుండా, తనకోసం, అతన్ని ప్రార్థించి, ఆ ప్రార్థన అంగీకరించిన అతను, చంద్రయ్య కోసం తనకోసం, చంద్రయ్య వల్ల, జైలు కెళుతూ నోరు విప్పలేదు కాగితం చూపలేదు

పద్మ అమ్మానాన్నలవంటి అన్నకూ, అనురాగం కుమ్మరించే కలవారిబిడ్డ గోపాలరావుకూ మధ్య ధర్మతాడిత అయి, ఎవరినీ కాదనుకోలేక, ఎవ్వరికీ కష్టం కలిగించలేక ఉన్న వాక్కును అన్ని విధాలా పరిపా లించి, ఆత్మీయుడి అనురాగం పొందిన అమాయిక

నవలలోని అన్నిపాత్రలు పాఠకుల మనోఫలకంలో చక్కగా ముద్రితమయిపోతాయి.

రామ్మూర్తి మేధావి అని రచయిత అభిప్రాయం కొందరు మేధావులు క్రూరులే అయినా అంతలేకిగా క్రూరత చూపించుకోరేమో!

కారును తగలబెట్టింది, ఆనందరావు అని అంత తొందరగా, తేలికగా, ఎలా నమ్మకలిగాడో శ్రీనివాస రావు అర్థంకాదు

దేవేంద్రరావు, అవసరానికి ఉపయోగపడే పాత్ర అయ్యేదే కానీ, గమ్యం ఏమిటో స్పష్టం కాలేదు

ఆనందరావుకు వ్యతిరేకించటం, అంతలోనే సమర్థించటం, 'కారిడార్, లోగానే, ఆ సమ్మె చేసే వాళ్ళు 'లై' అనటం వింతగా వుంటుంది.

శేఖకోసం, ఆనందరావు సమ్మెను సమ్మె చేస్తున్నా డన్న సత్యం ఏదో స్థాపించ బోయి, దాని పూర్ణ రూపం వూహించకుండా ఉత్త మాటలతోనే ఎందుకు ఆపవలసివచ్చిందో అనూహ్యం.

కార్మికులు, నిజంలో అన్యాయం జరిగితేతప్ప సమ్మె లకు పూనుకోరు అయితే ఈ నవలలో మంచివాళ్ళకి వ్యతిరేకంగా. చెడ్డవాళ్ళ ప్రోద్బలంతో కార్మికులు సమ్మె చేశారు అది సాధారణంగా జరుగుతుందా? అవశ్యం ఆలోచనీయం

భాషపట్ల రచయిత చూపవలసినంత జాగరూకత చూపలేదు. వాక్యనిర్మాణంలో కృత్రిమత తక్కువ వాక్యరచనలో కుదింపు సరిగా సంతవరకు పాటించటం అవసరం

అల్పమయిన వ్యతిక్రమణల మాటకేంగానీ, బల మైన కదతో, చక్కని పాత్ర సృష్టితో, సంఘుస్థ సమస్యతో సాగిన ఈ నవల 'సామాన్యుడి కామన' ఎమెస్కో పాకెట్‌బుక్స్‌లో కొద్ది మంచి నవలలో ఒకటి అందరూ చదవదగిన నవల.

—మనోరాణి

* * *

ఆంధ్ర సచిత్రవారపత్రిక 'పుస్తకాలు'లో ప్రచురించబడిన "పెళ్ళి సంబంధాలు" (స్త్రీపాత్ర లేని రెండు ఏకాంకిక నాటికల సంపుటి) రచయిత శ్రీ అయ్యమంచ్ర కైలాసరావు కాదని శ్రీ యన మంద్ర కైలాసరావు అని గమనించ కోరుచున్నాము.

—సం.

మితసంతానము - కుటుంబసౌఖ్యము

రచన. డా ములుగు విశ్వేశ్వరశాస్త్రి (ఆయు ర్వేదాచార్య). ప్రచురణ కవిరాజ పత్రిక, గాంధి నగరం, విజయవాడ—3 డెమీ 1/2 సైజు, 70 పేజీలు వెల తెలియదు

మంది ఎక్కువైతే మజ్జిగ పలచన అని నానుడి. అంటే, దేశంలో జనం ఎంత తక్కువయితే అంత ఎక్కువగా సౌఖ్యం ఉంటుందని భావం. ఈనాడు ప్రపంచమంతటా జనాభా హద్దు మీరిపోతున్న సత్యాన్ని నిపుణులు లెక్కల్లో చూపు తున్నారు. సంతతిని మితం చేయాల్సిన అవసరాన్ని బల్లగుద్ది చెబుతున్నారు. ఈ ఉద్యమాన్ని విజయ వంతం చేసి, ఉపద్రవం నుంచి కాపాడటానికి తగిన హంగులనూ సాధనాలనూ శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. ఇంకా లెక్కలేని పరిశోధనలు జరుగుతున్నాయి ఇటువంటి సమయంలో ఈ సమస్యకు చెందిన విజ్ఞానం బహుముఖంగా రావా ల్సిందే

ఏడు అధ్యాయాల ఈ చిన్ని పుస్తకంలో— బ్రహ్మచర్యం, స్త్రీ ఆరోగ్యం— రహస్యాలా నియ మాలు, స్త్రీ—పురుష జననావయవములు (పటి త్రంగా), బీజవాహినులు, గర్భోత్పాదన క్రమం, గర్భ నివారక విధానాలు, యోగాలు, కొన్ని గృహ చికిత్సలు, సంతానం వద్దనుకునేవారు అవలంబించ వలసిన పద్ధతులు, కాలనియమ పట్టికలు, మొద లైన అమూల్య విషయాలు శాస్త్ర ప్రమాణా లతో ఇందు లభిస్తాయి

'కుటుంబ నియంత్రణము దంపతులకూ, కుటుంబముల వరకే అన్వయించునది కాదు— ఇది బలమైన జాతిని అభివృద్ధి చేయగల విధాన' మనే మాట మనం మనస్సులో పెట్టుకున్ననాడు ఇటువంటి పుస్తకాలు ఎంతయినా ఉపకరిస్తాయి.

ముత్యాలహారం కథలు

శ్రీ జొన్నలగడ్డ రాధాకృష్ణయ్య రచన క్రౌన్ 1/8 సైజు 1?8 పేజీలు వెల రు 2-50 ప్రచు రణ అన్నపూర్ణా పబ్లిషర్స్, ఏలూరు రోడ్డు, విజయవాడ—2

ఇది 27 కథల 'ముత్యాలహారం!!'— కనబడ్డ కథనల్లా సొగసుచేసి కూర్చిన బహుసంపుటి కథలు, సోమరుల కథలు, జాతక, శిల్పుల కథలు, ఈసప్ జేసన్‌ల అనువాద కథలు, కొన్ని ఇటీవలి ఏది సమితి రాయబార కథలు— ఇలా ఒకటేమిటి నానా రకాలూ— ఒక పేజి లగాయతు మూడు నాలుగేసి పేజీల వరకూ విస్తరించినట్లు నడిచాయి. ఇవి ఎవరికోసమో తెలియదు కాని, ఒకచోట 'బాలలూ! అనే సంబోధనను బట్టి ఇది బాల సాహిత్యం అనుకోవాలి ఎవరికైతేనేం, అచ్చు తప్పులైనా చూడనోచుకోని ఈ ముత్యాల హారం— రచయితకూ, పబ్లిషరుకూ తలవంపు ఓ ఒక సాహిత్యమే అని చెప్పుకోవడం దుస్సాహసం, సిగ్గుచేటు!—ఈ కథలకు తోడు, అక్కడక్కడ అనాకారి బొమ్మలు కూడా జతచేరాయి.

—శివకుమారి

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


పదిమందిలో ఉన్నా అతన్ని
యిట్టే చెప్పేయవచ్చు.
ఇతరులనుండి వేరుగ
ఉంటాడు. ఎల్లప్పుడు ప్రతి
విషయంలో ఒక విశిష్టత
కనబరుస్తుంటాడు.
ఆర్భాటమేమీ లేదు. గాని
పట్టింపు. సాపిడి పొంకంగ
ఉండాలి. బట్టలు
మఫత్‌లాల్‌వి అయి ఉండాలి.
కేవలం మఫత్‌లాల్‌వే.
మఫత్‌లాల్ గ్రూప్
సూటింగులు
'టెరీన్' / కాటన్,
'టెరీకాటన్' / అక్రిలిక్,
టెబిలైజ్డ్, యింకా
మాఫినైజ్డ్ రకాలు
MAFATLAL GROUP
సౌమ్యమైన సొగసు

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



ఆంధ్రసచిత్రవారపత్రిక

ఫిబ్రవరి 1969

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని
						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	